


www.aksharamtelugudaily.com

సుఫల

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

బుధవారం 30 ఏప్రిల్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 43 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

సమ్మెపై ఆర్టీసీ జేఏసీ **కీలక ప్రకటన**



# ఏం చేస్తారో మీ ఇష్టం..

## భారత సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇచ్చిన ప్రధాని మోదీ..!



## ఎన్డీఎస్ఏ.. ఎన్డీఏ జేబుసంస్థ



- ఎన్డీఎస్ఏ నివేదిక రాజకీయ ప్రేరేపితం
- పోలవరం కూలి ఐదేండ్లయినా అటువైపు కన్నెత్తి చూడని ఎన్డీఎస్ఏ అధికారులు
- బ్లాక్ 7 తిరిగి కట్టడం ద్వారా మేడిగడ్డ బరాజ్‌ను ఉపయోగంలోకి తీసుకురావచ్చు
- మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపాటు
- యుద్ధప్రాతిపదికన కాళేశ్వరం ప్రాజెక్ట్ మరమ్మతులు చేపట్టాలి

2



# అసౌకర్యం కలగొద్దు

- మిస్ వరల్డ్‌కు వచ్చే పోటీదారులు, అతిథులకు
- ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసుకోవాలి
- కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చెయ్యండి
- ఏర్పాట్లపై ఉన్నతాధికారులకు సీఎం రేవంత్ ఆదేశం
- మే 2న 224 మంది ఏఈఈలకు నియామక పత్రాలు

**హైదరాబాద్, ఏప్రిల్ 29,**
మిస్ వరల్డ్ 2025 పోటీల కోసం హైదరాబాద్‌కు వచ్చే పోటీదారులు, అతిథులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. పోటీదారులు, అతిథులు, ప్రతినిధులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా కట్టుదిటమైన భద్రత కల్పించాలని పోలీసు ఉన్నతాధికారులను ఆదేశించారు. ముఖ్యంగా విమానాశ్రయం, హోటళ్లు, పోటీలు జరిగే ప్రాంతాల వద్ద అవసరమైన బందోబస్తు ఏర్పాట్లు చేయాలని సూచించారు. మే నెలలో హైదరాబాద్ వేదికగా మిస్ వరల్డ్-2025 పోటీలు ప్రారంభం కానున్న నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి.. పోలీసు కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మంగళవారం ఉన్నస్థాయి సమీక్ష సమావేశం

మిగతా 2లో



## రాజ్యసభ అభ్యర్థిగా పాకా నామినేషన్

**అమరావతి, ఏప్రిల్ 29**
కూటమి తరఫున బీజేపీ రాజ్యసభ అభ్యర్థిగా పాకా వెంకట సత్యనారాయణ మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. శాసనసభ ప్రాంగణంలో రిటర్నింగ్ అధికారి వనితారాణికి ఆయన తన నామినేషన్ పత్రాన్ని అందజేశారు. కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, రాష్ట్ర మంత్రి సత్యకుమార్, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఎమ్మెల్యే ధర్మరాజు తదితరులు పాల్గొన్నారు.

- పహల్గాం దాడులతో పరిస్థితి ఎలా ఉందో ఊహించుకోవచ్చు
- పెగాసస్‌పై విచారణ సందర్భంగా ధర్మాసనం వెల్లడి

**న్యూఢిల్లీ,ఏప్రిల్29**
దాదాపు నాలుగేళ్ల క్రితం దేశ రాజకీయాలను కుదిపేసిన పెగాసస్ వ్యవహారం పై సుప్రీం సంచలన వ్యాఖ్యలు చేసింది. దేశ వ్యతిరేక శక్తుల కోసం ఉపయోగిస్తే తప్పు లేదని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఈ స్పైవేర్‌ను వినియోగించి దేశంలోని పాత్రికేయులు, పౌరసమాజ ప్రముఖులపై నిఘా పెట్టారన్న ఆరోపణలపై సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. దీనిపై మంగళవారం

మిగతా 2లో



## పెగాసస్ వ్యవహారంపై
# సుప్రీం సంచలన వ్యాఖ్యలు

దేశ వ్యతిరేక శక్తుల కోసం ఉపయోగిస్తే తప్పేంటని ప్రశ్న

## కాశ్మీర్‌లో మరిన్ని ఉగ్రదాడులు

ఇంటిలిజెన్స్ హెచ్చరికలు

వివరాలు 2 లో..



## నేడు కేబినేట్ భద్రతా వ్యవహారాల భేటీ

- పహల్గామ్ ఘటన..పరిణామాలపై చర్చ
- భారత్ గగనతలంపై పాక్‌కు నిషేధం విధించే ఛాన్స్

2

# అసౌకర్యం కలగొద్దు

మొదటిపేజీ తరువాయి

నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రస్తుతం జరుగుతున్న ఏర్పాట్లను వివిధ శాఖల ఉన్నతాధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.అనంతరం సీఎం మాట్లాడుతూ.. ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ఈ అంతర్జాతీయ స్థాయి కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చే అతిథులకు, ప్రతినిధులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.

రాష్ట్రంలోని చారిత్రక కట్టడాలు, పర్యాటక ప్రాంతాలను అతిథులు సందర్శించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. విభాగాల వారీగా ఏర్పాట్ల పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలని సూచించారు. మిస్‌వరల్డ్ పోటీల నేపథ్యంలో చేపట్టిన సుందరీకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. పోటీలు ప్రారంభమయ్యే నాటి నుంచి పూర్తయ్యే వరకు చేపట్టే కార్యక్రమాలు, ఏర్పాట్లకు సంబంధించి పూర్తి స్థాయి ప్రణాళికను సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. కాగా, మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, జయేశ్ రంజన్, పర్యాటక శాఖ డైరెక్టర్ హన్మంతు, సాంస్కృతిక శాఖ డైరెక్టర్ హరికృష్ణ, డీజీపీ జితేందర్, ఏడీజీపీ మహేషభగవత్, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# కాశ్మీర్‌లో మరిన్ని ఉగ్రదాడులు

న్యూఢిల్లీ,ఏప్రిల్29

జమ్ముకశ్మీర్‌లోని పహల్‌గామ్‌లో ఉగ్రవాదులు సృష్టించిన మారణకాండలో 26 మంది ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఈ ఘటన తర్వాత భారత్ పాకిస్థాన్ మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. భారత భద్రతా బలగాలు ఉగ్రవాదులను అంతం చేసే పనిలో నిమగ్నమై ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఇంటెలిజన్స్ చేసిన ఓ హెచ్చరిక మరింత భయాందోళనకు గురి చేస్తోంది.

పహల్‌గామ్ ఘటనను మరవక ముందే కశ్మీర్‌లో మరిన్ని ఉగ్రదాడులు జరిగే ప్రమాదం ఉందని ఇంటెలిజన్స్ హెచ్చరికలు జారీ చేసింది. ఈ క్రమంలో 50 పర్యాటక ప్రదేశాలను జమ్ముకశ్మీర్ ప్రభుత్వం మూసివేసింది. దీంతో పబ్లిక్ మార్కులు, గార్డెన్లు ఇతర పర్యటక ప్రదేశాలు మూతబడ్డాయి. అయితే ఇవి మళ్లీ ఎప్పుడు తిరిగి తెరుచుకుంటాయనే విషయంలో స్పష్టత లేదు. ఇంటెలిజన్స్ నుంచి హెచ్చరికలు వచ్చిన నేపథ్యంలో భద్రతను మరింత కట్టు-దిట్టం చేశారు.

## నేడు కేబినేట్ భద్రతా వ్యవహారల భేటీ

### పహల్గామ్ ఘటన..పరిణామాలపై చర్చ

### భారత్ గగనతలంపై పాక్‌కు నిషేధం విధించే ఛాన్స్

న్యూఢిల్లీ,ఏప్రిల్29

పహల్గాం ఉగ్రదాడి ఘటన తర్వాత మరోమారు కేబినెట్ ఆన్ సెక్యూరిటీ బుధవారం సమావేశం కానుంది. బుధవారం ఉదయం 11.00 గంటలకు ప్రధాని మోడీ అధ్యక్షతన సమావేశం జరగనుంది. ఏప్రిల్ 23న సమావేశమైన భద్రతా వ్యవహారాల కేబినెట్ పుల్వామా దాడిని ఖండించింది. సిసిఎస్ సమావేశం అనంతరం భారత్ పాకిస్థాన్‌తో దౌత్య సంబంధాల తగ్గింపుతో పాటు పలు చర్యలను చేపట్టిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో దాడికి అనంతర పరిణామాలను కేబినేట్ చర్చించనుంది.

అలాగే ఏదైనా ముఖ్య నిర్ణయాలపైనా చర్చించే అవకాశం ఉంది. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలోకేంద్ర ప్రభుత్వం వరుసగా కీలక భేటీలు నిర్వహిస్తోంది. దేశ భద్రతపై అత్యున్నత నిర్ణయాలు తీసుకునే క్యాబినెట్ కమిటీ ఆన్ సెక్యూరిటీ బుధవారం సమావేశం కానుంది. దీనికి ప్రధాని నరేంద్రమోదీ అధ్యక్షత వహించనున్నారు. ఘటన జరిగిన వెంటనే ఈ కమిటీ- ఒకసారి భేటీ- అయిన సంగతి తెలిసిందే. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన తొలిసారి గత బుధవారం దిల్లీలో జరిగిన భద్రతా వ్యవహారాల క్యాబినెట్ కమిటీ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ నరమేధానికి పాల్పడిన ముష్కరులను శిక్షించడంతో పాటు వారిని ఎగదోస్తున్న శక్తులనూ బాధ్యులుగా నిలబెడతామంటూ పాకిస్థాన్‌ను గట్టిగా హెచ్చరించింది. సీమాంతర ఉగ్రవాదాన్ని వీడే వరకూ పాక్ పట్ల కఠినంగా వ్యవహరించాలని నిర్ణయించింది. దౌత్య సంబంధాల స్థాయినీ తగ్గించింది. సింధూ జలాల ఒప్పందం అమలును తక్షణమే నిలిపివేసింది. మరోవైపు సోమవారం ప్రధానమంత్రి నరేంద్రమోదీతో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ భేటీ అయిన సంగతి తెలిసిందే. పహల్గాంలో పరిస్థితులతో పాటు- భద్రతా సన్నద్ధతపై సైన్యం తీసుకున్న నిర్ణయాలను ఆయనకు వివరించారు. దాదాపు 40 నిమిషాల పాటు ఈ సమావేశం జరిగింది. ఇదిలావుంటే పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారత్-పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. తమపై ఆంక్షలు విధించిందనే అక్కసుతో భారత్‌పై పాకిస్థాన్ విషం చిమ్మింది. తమ గగనతలంపై మన దేశ విమానాల రాకపోకలపై నిషేధం విధించింది. ఈ నేపథ్యంలో న్యూదిల్లీ కూడా దీనిపై ప్రతీకార చర్యలకు సిద్ధమైనట్లు- తెలుస్తోంది. పాక్ విమానయాన సంస్థలకు మన గగనతలాన్ని మూసివేసే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఇక, పాకిస్థానీ నౌకలు కూడా భారత పోర్టుల్లోకి రాకుండా నిషేధం విధించనున్నట్లు- తెలుస్తోంది. ఈమేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ పలు ఆంగ్ల మీడియా కథనాలు పేర్కొంటున్నాయి. ప్రస్తుతం ఈ ప్రతిపాదన పరిశీలన దశలో ఉంది. ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదని కేంద్ర ప్రభుత్వానికి చెందిన ఓ అధికారి వెల్లడించినట్లు సమాచారం. ఒకవేళ దీనిపై భారత్ నిర్ణయం తీసుకుంటే.. అది పాక్ ఎయిర్‌లైన్లపై పెను ప్రభావం చూపించే అవకాశం ఉంది. పాక్ విమానాలు కౌలాలంపూర్ సహా మలేసియాలోని ఇతర నగరాలు, సింగపూర్, థాయ్‌లాండ్ వంటి ప్రాంతాలకు వెళ్లాలంటే మన గగనతలాన్ని దాటాల్సిందే. ఇప్పుడు భారత్ నిషేధం విధిస్తే.. దక్షిణాసియా ప్రాంతాలకు వెళ్లేందుకు చైనా లేదా శ్రీలంక మీదుగా విమానాలను మళ్లించాల్సి ఉంటుంది. అప్పుడు ప్రయాణసమయం పెరగడంతో పాటు నిర్వహణ పైనా అదనపు భారం పడుతుంది. ఇప్పటికే ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకు పోయిన పాక్ ఎయిర్‌లైన్లకు ఇది మరింత శరాఘాతంగా మారనుంది.

ఉద్రిక్తతల నేపథ్యంలో ఇటీ-వల మన విమానాలకు పాక్ తమ గగనతలాన్ని మూసివేసిన సంగతి తెలిసిందే. దీంతో భారత ఎయిర్‌లైన్లు కూడా ప్రత్యామ్నాయ మార్గాల్లో విమానాలు నడుపుతున్నాయి. అయితే, ఈ నిర్ణయంతో ఆర్థికంగా మనకంటే పాక్‌కే ఎక్కువ నష్టం అని నిపుణులు చెబుతున్నారు. ఇప్పటివరకు భారత్ నుంచి పాక్ గగనతలం మీదుగా వారానికి 800లకు పైగా అంతర్జాతీయ విమానాలు రాకపోకలు సాగించేవి. 2019లో పుల్వామా ఉగ్రదాడి అనంతర పరిణామాల నేపథ్యంలో దాదాపు 5 నెలల పాటు- పాక్ తమ గగనతలంలో భారత విమానాలపై ఆంక్షలు విధించింది. దీంతో అప్పట్లో ఆ దేశం 100 మిలియన్ డాలర్ల పైగా నష్టపోయినట్లు సమాచారం.

# ఎన్డీఎస్ఏ.. ఎన్డీఏ జేబుసంస్థ

హైదరాబాద్, ఏప్రిల్ 29

ఎన్డీఏ ప్రభుత్వ జేబు సంస్థగా ఎన్డీఎస్ఏ (నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ) మారిందని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రాథమిక, పార్లమెంట్ ఎన్నికల సమయంలో మధ్యంతర రిపోర్టు, బీఆర్ఎస్ రజతోత్సవం వేళ తుది రిపోర్టు ఎన్డీఎస్ఏ విడుదల చేయడం వెనుక బీజేపీ, కాంగ్రెస్ కుట్ర ఉన్నదని మండిపడ్డారు. భారత్ సమ్మిట్, రైతు మహోత్సవాల నిర్వహణతోపాటు ఆర్టీఏ అధికారులతో వాహనదారులను వేధింపులకు గురిచేసినా, ఎన్ని అడ్డంకులు సృష్టించినా బీఆర్ఎస్ రజతోత్సవ సభ విజయవంతమైందని చెప్పారు. ఊరువాడా, పల్లె పట్టణం అంతటా కేసీఆర్ ప్రసంగంపైనే చర్చ జరుగుతున్నదని పేర్కొన్నారు. ఈ క్రమంలో ఎన్డీఎస్ఏ రిపోర్టును అడ్డంపెట్టుకొని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పచ్చి అబద్ధాలు, అసత్యాలు దుష్ప్రచారం చేశారని మండిపడ్డారు. ఎన్డీఎస్ఏ ఏర్పాటు బిల్లును కాంగ్రెస్ పక్షాన లోక్‌సభలో వ్యతిరేకించిన ఇదే ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి బీఆర్ఎస్ మీద విమర్శలు చేయడానికి ఇవాళ ఎన్డీఎస్ఏ రిపోర్టు భగవద్గీత, ఖురాన్, బైబిల్‌లాగా కనపడుతున్నదని విమర్శించారు. మేడిగడ్డ నిర్మాణంలో అవినీతి జరిగిందని ఎన్డీఎస్ఏ ఎకడా చెప్పలేదని, కానీ, అవినీతి జరిగిందని చెప్పడానికి ఉత్తమ్ ప్రయాసలు చూస్తే జాలేసుందన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తప్పుబట్టిన ఎన్డీఎస్ఏ

ఎన్డీఎస్ఏ నివేదిక కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తప్పుపట్టిందని, బ్లాక్ 7 తిరిగి కట్టడం ద్వారా మేడిగడ్డ ప్రాజెక్టును ఉపయోగంలోకి తీసుకురావచ్చని చెప్పిందని హరీశ్‌రావు తెలిపారు. రాజకీయాల పేరిట రైతుల గొంతు కోయవద్దని, తాగు, సాగు, పారిశ్రామిక అవసరాలు ఎంతో ఉన్నాయని, వర్షాలు లేకుంటే మంచి నీళు కూడా దొరకవని, వేగవంతంగా ప్రాజెక్టును పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ భవన్‌లో మంగళవారం సాయంత్రం ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, ఎమ్మెల్యేలు ముఠా గోపాల్, సునీతాలక్ష్మారెడ్డి, చింతా ప్రభాకర్, కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్‌తో కలిసి హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. గత బీఆర్ఎస్ సర్కారుపై మంత్రి ఉత్తమ్ చేసిన ఆరోపణలు ఒక్కోదానికి ఎన్డీఎస్ఏ రిపోర్టులోని అంశాలు, పేరాలు, పేజీలు, ఆధారాలతో సహా సమాధానం ఇచ్చారు. కాంగ్రెస్ వైఫల్యాన్ని, అబద్ధాలను పూసగుచ్చినట్టు వివరించారు. ఎన్డీఎస్ఏ నిర్మిస్తున్న పోలవరం ప్రాజెక్టు డయాఫ్రం వాల్, గైడ్‌వాల్ కుప్ప కూలిందని, నాలుగైదేండ్లు అయినా పోలవరానికి ఎన్డీఎస్ఏ ఎందుకు పోలేదని ప్రశ్నించారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన సంస్థగా ఎన్డీఎస్ఏను ఉత్తమ్ అభివర్ణిస్తున్నారని మండిపడ్డారు.

## ఎస్ఎల్‌బీసీ కంటే పెద్ద డిజాస్టర్ ఏముంది?

మంత్రి ఉత్తమ్ మేడిగడ్డ ప్రాజెక్టును డిజాస్టర్ అనడంపై హరీశ్‌రావు ఘాటుగా స్పందించారు. ఎస్ఎల్‌బీసీ కంటే పెద్ద డిజాస్టర్ ఏముందని, 60 రోజులైనా ఎనిమిది మృతదేహాలను ఎందుకు బయటకు తీసుకురాలేకపోతున్నారని ప్రశ్నించారు. 'మహారాష్ట్ర, ఏపీ, ఢిల్లీలో కాంగ్రెస్ ప్రభుత్వమే ఉండి కూడా తమ్మిడిహెట్టి ప్రాజెక్టుకు ఎనిమిదేండ్లలో అనుమతులు ఎందుకు తీసుకురాలేకపోయారు? అంతర్ రాష్ట్ర ఒప్పందం ఎందుకు చేయలేకపోయారు? ఇది కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం కాదా? మీరు పెట్టిన ఖర్చు వృథా అవుతుందని మహారాష్ట్ర ముఖ్యమంత్రి అప్పటి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అయినా, కమీషన్ల కోసం, పర్సెంటీజీల కోసం టెండర్లు పిలిచి, ఎకడో చేవెళ్ల కాడ తవ్వారు. నాలుగేండ్లలో పూర్తవుతుందని చెప్పి ఏండ్లయినా చేయలేకపోయారు. సిగ్గులేదా? తలకాయ ఎకడ పెట్టుకుంటారు ఉత్తమ్' అని ప్రశ్నించారు. సర్వే మొబిలేజేషన్ అడ్వాన్స్ పేరిట 1,426 కోట్లు కాంట్రాక్టర్లకు ఇచ్చారని, ఇది కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతికి పరాకాష్ట అని, ఈ తప్పును బీఆర్ఎస్ ప్రభుత్వం సరిచేసిందని గుర్తు చేశారు.

# ప్రధాని మోడీ పర్యటనకు భారీ ఏర్పాట్లు

అమరావతి,ఏప్రిల్29

ప్రధాని నరేంద్ర మోడీ మరోసారి ఆంధ్రప్రదేశ్ పర్యటనకు రాబోతున్న వేళ ఏర్పాట్లు ముమ్మరం చేశారు. పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకుంటున్నారు. మే 2వ తేదీన ఏపీ రాజధాని అమరావతి పనులకు భారత ప్రధాని శంకుస్థాపన చేయబోతున్నారు .. మోడీ పర్యటనను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఏపీ ప్రభుత్వం.. ఇప్పటికే అన్ని రకాల ఏర్పాట్లను పూర్తి చేసింది.. మంత్రులు, అధికారులతో కమిటీలు వేసి.. ఎప్పటికప్పుడు పనులను పర్యవేక్షిస్తున్నారు.. ఇక, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. ప్రతీరోజూ.. ప్రధాని మోడీ పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లపై సమీక్షలు నిర్వహిస్తూ ఆరా తీస్తున్నారు.. ఇక, ప్రధాని పర్యటనకు మూడు రోజుల ముందే ఎస్పీజీ రంగంలోకి దిగింది.. అమరావతి చేరుకున్న ప్రధాని మోడీ భద్రతా దళం.. ప్రధాని నరేంద్ర మోడీ పర్యటించే ప్రాంతాలను పరిశీలించి.. మోడీ టూర్ సాగే రూట్లలో ప్రయాణిస్తూ.. ప్రత్యేకంగా పరిశీలించింది.. హెలిప్యాడ్, సభా వేదిక మార్గం, సభా వేదిక వద్ద భద్రతా ఏర్పాట్లను పరిశీలించింది.. భద్రతా ఏర్పాట్లను ఎస్పీజికి స్థానిక అధికారులు వివరించారు. ప్రధాని మోడీ అమరావతి పర్యటనకు సంబంధించిన షెడ్యూల్ ఇప్పటికే ఖరారు అయ్యింది.. ప్రధాని మోడీ టూర్‌కు సంబంధించిన షెడ్యూల్ అధికారికంగా ఏపీ ప్రభుత్వానికి అందింది.. రాజధాని నిర్మాణ పనుల పునఃప్రారంభంతో పాటు- పలు ప్రాజెక్టులకు ఆయన శంకుస్థాపన చేయనున్న విషయం విదితమే కాగా.. మే 2వ తేదీన తిరువనంతపురం ఎయిర్‌పోర్ట్ నుంచి ప్రత్యేక విమానంలో మధ్యాహ్నం 12.40 గంటలకు బయల్దేరి.. మధ్యాహ్నం 2.50 గంటలకు మోడీ గన్నవరం ఎయిర్‌పోర్ట్‌కు చేరుకోనున్నారు .. అక్కడి నుంచి హెలికాప్టర్‌లో అమరావతికి చేరుకోనున్నారు. ఏపీ సచివాలయం ఎదురుగా ఉన్న హెలిప్యాడ్ నుంచి 3.30 గంటలకు వేదిక వద్దకు చేరుకుంటారు.. ఇక, అప్పటి నుంచి సాయంత్రం 4.45 గంటల వరకు వివిధ కార్యక్రమాల్లో భాగస్వామ్యం కాబోతున్నారు.. మొత్తంగా ప్రధాని మోడీ అమరావతి పర్యటన గంట 15 నిమిషాల పాటు- సాగనుంది.. ఆ తర్వాత హెలికాప్టర్‌లో గన్నవరం ఎయిర్‌పోర్ట్ చేరుకుని.. అక్కడి నుంచి సాయంత్రం 5.20 గంటలకు ఢిల్లీకి బయల్దేరి వెళ్లనున్నారు.

# నేడు తెలంగాణ టెన్త్ ఫలితాలు విడుదల

హైదరాబాద్,ఏప్రిల్29

తెలంగాణ పదో తరగతి ఫలితాలు బుధవారం విడుదల కానున్నాయి. ఈ మేరకు విద్యాశాఖ అధికారికంగా ప్రకటించింది. ఈ సారి కొత్తగా మార్కులతో పాటు- సబ్జెక్టుల వారీగా గ్రేడ్స్ ప్రకటించనున్నారు. ఆ విధంగానే మార్క్స్ మెమోలు జారీ కానున్నాయి. మార్చి 21 నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు జరిగిన పది పరీక్షలకు 5 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు. విడుదలయిన పదో తరగతి ఫలితాలను వెబ్‌సైట్‌లో చూసుకోవచ్చు. ఇక నుంచి పదో తరగతి మెమోల్లో సబ్జెక్టులవారీగా మార్కులు, గ్రేడ్లు ఇవ్వనున్నారు. జీపీఏ అనేది తీసివేయనున్నారు. మార్కుల మెమోలపై సబ్జెక్టులవారీగా రాత పరీక్షలు, ఇంటర్నల్ పరీక్షల మార్కులు, మొత్తం మార్కులు, గ్రేడు పొందుపరచనున్నారు. చివరగా విద్యార్థి పాసయ్యారా? ఫెయిల్ అయ్యారా? అనేది వివరంగా ఇస్తారు. ఇంకా బోధనేతర కార్యక్రమంలో స్టూడెంట్స్‌కు గ్రేడ్లు ఇస్తారు. వాల్యూ ఎడ్యుకేషన్ అండ్ లైఫ్ ఎడ్యుకేషన్, వర్క్ అండ్ కంప్యూటర్ ఎడ్యుకేషన్, ఆర్ట్ అండ్ కల్చరల్ ఎడ్యుకేషన్, ఫిజికల్ అండ్ హెల్త్ ఎడ్యుకేషన్ అనే నాలుగు కో కరిక్యులర్ యాక్టివిటీ-స్‌కు సంబంధించిన గ్రేడ్లు కూడా ముద్రిస్తారు.

# పెగాసస్ వ్యవహారంపై సుప్రీం సంచలన వ్యాఖ్యలు

మొదటిపేజీ తరువాయి

విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. జాతీయ భద్రతా ప్రయోజనాల కోసం ఓ దేశం స్పైవేర్‌ను కలిగి ఉండటం తప్పులేదని కోర్టు స్పష్టంచేసింది. అయితే,అది ఎలా,ఎవరిపై ఉపయోగిం చారన్న దాని గురించి ఆలోచించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడింది. పెగాసస్ ఆరోపణలపై స్వతంత్ర దర్యాప్తు జరిపించాలని కోరుతూ దాఖలైన పిటిషన్లపై జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎన్.కోటీశ్వర్ సింగ్‌తో కూడిన ధర్మాసనం మంగళవారం విచారణ జరిపింది.ఈ సందర్భంగా పహల్గాం ఉగ్రదాడి ఘటనను పరోక్షంగా ప్రస్తావిస్తూ.. ప్రస్తుతం మన దేశం ఎలాంటి పరిస్థితిలో ఉందో అందరికీ తెలుసు. మనం అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని పేర్కొంది. ఇక, సాంకేతిక బృందం నివేదిక గురించి మాట్లాడుతూ.. దేశ భద్రత, సార్వభౌమత్వానికి సంబంధించిన నివేదికను బహిర్గతం చేయడం సరికాదు. ఒకవేళ ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న వ్యక్తులు దాని గురించి తెలుసుకోవాలనుకుంటే..

వారికి సమాచారం అందిస్తాం. అంతేగానీ.. వీధుల్లో చర్చించుకునే ఓ డాక్యుమెంట్‌గా ఈ నివేదిక మారకూడదని ధర్మాసనం స్పష్టం చేసింది. ఈసందర్భంగా పిటిషన్ తరఫున న్యాయవాది మాట్లాడుతూ.. పెగాసస్ స్పైవేర్‌ను ఉపయోగిస్తోందా? లేదా అన్న విషయాన్ని కేంద్రం స్పష్టంగా చెప్పాలని డిమాండ్ చేశారు. అంతేగాక, ఈ ఆరోపణలపై దర్యాప్తు జరిపి సాంకేతిక నిపుణుల బృందం నివేదిక కోసం సర్వోన్నత న్యాయస్థానం గతంలో ఆదేశించిందని, ఇప్పటివరకూ ఆ నివేదిక అందలేదని ధర్మాసనం దృష్టికి తెచ్చారు. దాన్ని వెంటనే బహిర్గతం చేయాలని కోరారు. దీనికి ధర్మాసనం బదులిస్తూ.. దేశం స్పైవేర్‌ను వినియోగిస్తే గనుక అందులో తప్పేముంది. అయితే, దాన్ని ఎవరిపైన ఉపయోగిస్తున్నారన్నదే ఇక్కడ ప్రశ్న. పౌర సమాజంపై కాకుండా.. దేశ వ్యతిరేక శక్తులపై దీన్ని వినియోగిస్తే గనుక అందులో ఏ తప్పు లేదు. దేశ భద్రత విషయంలో రాజీపడకూడదు. ఒకవేళ సామాన్య పౌరులపై ఉపయోగిస్తే గనుక దాని గురించి మేం దర్యాప్తు జరిపిస్తాం. ఉగ్రవాదులు గోప్యత హక్కును కోరకూడదు. అయితే, సామాన్య పౌరుల గోప్యతకు మేం తప్పకుండా రక్షణ కల్పిస్తామని స్పష్టంచేసింది. ఇజ్రాయెల్‌కు చెందిన ఎన్ఎస్‌వో గ్రూప్ అనే సంస్థ 'పెగాసస్' స్పైవేర్‌ని అభివృద్ధి చేసింది. నిఘా కార్యకలాపాల కోసం ఈ స్పైవేర్‌ను ఎన్ఎస్‌వో పలు ప్రభుత్వాలు, ప్రభుత్వ అధీనంలో పనిచేసే సంస్థలకు విక్రయిస్తుంటు-ంది. అయితే, ఈ పెగాసస్‌ను ఉపయోగించి పాత్రికేయులు, పౌరసమాజ ప్రముఖుల ఫోన్లను హ్యాక్ చేశారంటూ 2021లో ఓ అంతర్జాతీయ పత్రిక సంచలన కథనం ప్రచురించింది. భారత్ నుంచి 300 మంది ఫోన్లు హ్యాక్ అయినట్లు- పేర్కొంది. వీరిలో రాజకీయ ప్రముఖులు కూడా ఉన్నట్లు- తెలిపింది. దీంతో ఈ వివాదం దేశ రాజకీయాలను కుదిపేసింది. అనంతరం దీనిపై సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి.

# భూ భారతితో రైతులకు మేలు

మంత్రి పొన్నం ప్రభాకర్
పారదర్శకంగా భూ భారతి చట్టం...
భూ భారతితో అధికారులకు బాధ్యత,జవాబుదారితనం పెరిగింది:జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి.





**కరీంనగర్/చిగురుమామిడి/ ఏప్రిల్ 29 ( అక్షరం న్యూస్)**

రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి చట్టం తో రైతులకు మేలు జరుగుతుందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.మంగళవారం చిగురుమామిడి మండల కేంద్రంలోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన భూభారతి అవగాహన సదస్సుకు మంత్రి పొన్నం హాజరయ్యారు.మొదట జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ భూ భారతి చట్టం ద్వారా అధికారాల వికేంద్రీకరణ జరిగిందని,అధికారులకు బాధ్యత జవాబుదారితనం పెరిగిందన్నారు.సాదా బైనామాతో సాగు చేసుకుంటున్న వారికి భూభారతిలో న్యాయం జరగనుందని తెలిపారు.ధరణిలో నియమనిబంధనలు లేకపోవడంతో గతంలో అధికారులకు,ప్రజలకు మధ్య వాగ్వాదాలు చోటు చేసుకున్నాయన్నారు.భూ భారతి ద్వారా స్పష్టమైన నియమాలను ప్రభుత్వం రూపొందించిందని,భూ వివాదాల పరిష్కారానికి ఈ చట్టంలో అన్ని వివరాలు పొందుపరిచారని తెలిపారు.వంశపారంపర్యంగా వచ్చే భూములను క్షేత్రస్థాయిలో పరిశీలించి,విచారించి వివాదాలకు తావు లేకుండా వారసత్వ హక్కు కల్పిస్తారని తెలిపారు.రెండంచెల అప్పీలు వ్యవస్థ ఉండడం వల్ల రైతుకు న్యాయం జరగకపోతే ఉన్నతాధికారులను ఆశ్రయించవచ్చన్నారు.రైతులు కోర్టులకు వెళ్ళవలసిన అవసరం ఉండదని అన్నారు.జిల్లాలో 9 వేలకు పైగా భూ సమస్యల దరఖాస్తులు పరిష్కరించామన్నారు.అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ భూమి ఒక గౌరవంగా భావించే రైతుకు ధరణి వచ్చిన తర్వాత మనశ్శాంతి లేకుండా పోయిందన్నారు.ధరణి తెచ్చిన భూ వివాదాల కారణంగా రైతుల ఆవేదన,ఆక్రోశం తహసిల్దార్ లపై దాడి చేసే వరకు వెళ్లిందన్నారు.ధరణి వ్యవస్థ వల్ల రైతు తన భూమిని తాను అమ్ముకునే పరిస్థితి లేదని,అధికారులను గత ప్రభుత్వం దొంగలుగా చిత్రీకరించి రాత్రికి రాత్రి వందల ఎకరాల భూములను వారి పేరు పైకి బదలాయించుకున్నారు.30 సంవత్సరాల కింద ఉన్న భూములు విక్రయించి వెళ్లిపోయిన వారి పేర్లు ధరణిలో వచ్చాయని,దీనివల్ల అసలైన రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.ఈ సమస్యలన్ని పరిష్కరించాలనే సంకల్పంతో భవిష్యత్తులో ఎలాంటి భూ సమస్యలు ఉండకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం నేడు భూ భారతి నూతన రెవిన్యూ చట్టాన్ని అమల్లోకి తెచ్చిందన్నారు.జూన్ 2 నుండి ఈ చట్టం ద్వారా సమస్యలు పరిష్కరిస్తామన్నారు.ప్రతి ఒక రైతు భూమికి భూధార్ సంఖ్య కేటాయిస్తామని తెలిపారు.భూమికు సంబంధించిన రికార్డులన్ని ప్రతి సంవత్సరం డిసెంబర్ 31న రికార్డు చేయడం జరుగుతుందని వెల్లడించారు.చెప్పిన పని చేయలేదని సాకుతో గత ప్రభుత్వం విఆర్ఓ వ్యవస్థను రద్దు చేశారని,భూముల హక్కులను కాపాడేందుకు గ్రామీణ రెవిన్యూ వ్యవస్థను బలోపేతం చేస్తామని తెలిపారు.భూభారతి చట్టాన్ని పారదర్శకంగా,పకడ్బందీగా అమలు చేస్తామన్నారు.తెలంగాణలో రైతులకు చెందిన ప్రతి భూ సమస్య పరిష్కారం అవుతుందని తెలిపారు.ఎవరైనా భూ కబ్జాలకు పాల్పడితే తమ దృష్టికి తీసుకురావాలన్నారు.రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్లు సజావుగా సాగుతున్నాయని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో అత్యంత నిరుపేదలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు,దఫ దఫాలుగా పేదలందరికి ఈ పథకం వర్తింపజేయాలని అధికారులకు సూచించారు.అనంతరం వివిధ గ్రామాల రైతులకు సంభందించిన భూ సమస్యలు రైతులు విన్నవించగా అధికారులతో మాట్లాడి దరఖాస్తులు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి,సింగల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణా రెడ్డి,అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయి,ఆర్టీవో మహేశ్వర్,తహశీల్దార్ ఎం రమేష్, ఎంపీడీఓ మధుసూదన్,ఏఓ రాజుల నాయుడు,ఏపీఎం మట్టెల సంపత్,మాజీ జడ్పీటీసీ గీకుర్ రవీందర్,వివిధ రాజకీయ పార్టీల నాయకులు,కాంగ్రెస్ పార్టీ ఆయా గ్రామ శాఖల అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,రైతులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ ఉపాధ్యాయుడు శేషభూషణం ..



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 29 /తల్లాడ (అక్షరంన్యూస్)**

రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం తల్లాడ వ్యవస్థాపకుడు,తల్లాడ ఉన్నత పాఠశాల ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్ వ్యవస్థాపకులు బి. శేష భూషణం గత రాత్రి అనారోగ్యం తో చనిపోయారు.రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కార్యాలయం తల్లాడ లో ది 29-4-2025 న సంతాప సభ జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర ప్రభుత్వం రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి పైడిపల్లి శరత్ బాబు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో శేషభూషణం ఉపాధ్యాయునిగా పనిచేసి అనేక మంది విద్యార్థులకు ఉత్తమ విద్య నదించుటయే
గాక రిటైర్ అయిన తర్వాత రిటైర్డ్ ఉద్యోగుల సంఘం స్థాపించి రిటైర్డ్ ఉద్యోగుల కు ఎనలేని సేవలు అందించారని అన్నారు. జిల్లా అధ్యక్షులు కళ్యాణం కృష్ణయ్య మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగులకు శేష భూషణం చేసిన సేవలున్మరువలేనైవి అని నివాళులు అర్పించారు. జిల్లా కార్యదర్శి సుబ్బయ్య మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగులకు శేష భూషణం లేని లోటు పూడ్చలేనిదని వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి టీ.వేణు , జిల్లా జాయింట్ సెక్రటరీ రఘుపతి రెడ్డి ,ఏనుకూర్ యూనిట్ అధ్యక్షులు ఆవుల నరసయ్య ,వైరా యూనిట్ అధ్యక్షులు పి.సత్యనారాయణ



,కార్యదర్శి సూరి ,జిల్లా కౌన్సిలర్ చల్లా కృష్ణా రావు ,తల్లాడ మండల బాధ్యులు లక్ష్మయ్య , రామకృష్ణ ,తిరుపతి రెడ్డి ,నరేందర్ రాజు ,రిటైర్డ్ గెజిటెడ్ హెడ్ మాస్టర్ పూనాటి శేషగిరి ,రిటైర్డ్ జిల్లా అకౌంట్స్ ఆఫీసర్ లూర్దు రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయునిగా , విశ్రాంత ఉద్యోగుల మండల నాయకునిగా ఈ ప్రాంత వారికి శేష భూషణం సేవలను గుర్తుచేసుకుంటూ ప్రసంగించారు.
ఈ సంతాప సభలో రిటైర్డ్ ఉద్యోగులు శేష భూషణం శిష్యులు కూడా పాల్గొని సంతాపం తెలిపారు.

# కడుపు ఎందుకు మండుతోంది కేసీఆర్...!

**ఇందిరమ్మ రాజ్యంలో పేదోడు సన్న బియ్యం తింటున్నందుకా**
**లేక ఇందిరమ్మ ఇళ్లు పేదోళ్లకు ఇస్తున్నందుకా...?**
**పింక్ కలర్ షర్ట్ వేసుకుంటే చాలు....**
**మీరు వారికి ధరణి చట్టాన్ని చట్టం చేశారు.**
**అనాలోచితంగా .... ఆర్భాటంగా ధరణిని తీసుకోచ్చారు..**
**మేము తీసుకొచ్చిన భూ భారతి చట్టం పార్టీలతో సంబంధం లేకుండా అందరికీ న్యాయం చేస్తుంది.**
**-ధరణితో వచ్చిన నష్టాన్ని... కష్టాన్ని పూడ్చేందుకే కొత్త చట్టం తెచ్చాం..**
**తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నేలకొండపల్లి మండలం సుర్దేపల్లిలో భూ భారతి చట్టం పై నిర్వహించిన అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరు.**

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 29 (అక్షరంన్యూస్)

నేలకొండపల్లి : మొన్న వరంగల్ లో జరిగిన సభలో ఈ రాష్ట్రాన్ని చూస్తుంటే కడుపు మండుతోంది అని మాట్లాడారు కేసీఆర్ ... ఇందిరమ్మ రాజ్యంలో పేదోడు సన్న బియ్యం తింటున్నందుకా...! ఇందిరమ్మ ఇళ్లు పేదోళ్లకు ఇస్తున్నందుకా...? లేక రైతు సోదరులకు రుణమాఫీ సక్రమంగా చేసినందుకా...? ఎందుకు అని అడుగుతున్నాను అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. భూ భారతి - 2025 చట్టంపై నిర్వహిస్తున్న అవగాహన సదస్సుల్లో భాగంగా ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం సుర్దేపల్లిలో మంగళవారం నిర్వహించిన అవగాహన సదస్సులో మంత్రి పొంగులేటి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... గత ప్రభుత్వం అనాలోచితంగా ... ఆర్భాటంగా ధరణి చట్టాన్ని రూపొందించిందన్నారు. పింక్ కలర్ షర్ట్ వేసుకున్న వారందరికీ చట్టాన్ని చుట్టం చేశారని ఆరోపించారు. వారి హయంలో మూడున్నరేళ్ల పాటు ధరణి ఉన్నా కనీసం విధివిధానాలు రూపొందించలేదని విమర్శించారు. ధరణి చట్టం వల్ల ఎంతో మందికి నష్టం జరిగింది తప్ప లాభం జరగలేదని తెలిపారు. ఆ నష్టాన్ని , కష్టాన్ని పూడ్చేందుకే భూ భారతి చట్టాన్ని ఇందిరమ్మ రాజ్యంలో.... సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తీసుకు రావడం జరిగిందన్నారు. 18 రాష్ట్రాల్లో ఉన్న రెవెన్యూ చట్టాలను క్షుణ్ణంగా పరిశీలించాక... ఆ చట్టాల్లో ఉన్న మంచి చెడులను అన్నింటినీ మేధావులు, రిటైర్డ్ అధికారులు, సీనియర్ కలెక్టర్లు తో చర్చించి పేదోళ్లకు న్యాయం జరిగే విధంగా భూ భారతి చట్టాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. సమస్య ఏదైనా దానికి భూ భారతి తో శాశ్వత పరిష్కారం జరిగేలా ఈ చట్టం పనిచేస్తుందని తెలిపారు. గత ప్రభుత్వం మాదిరిగా కాంగ్రెస్ పార్టీకి చెందిన వారికి మాత్రమే చట్టం పనిచేయదని పార్టీలకు అతీతంగా ఏ పార్టీకి చెందిన వారైనా వారి సమస్యల్లో న్యాయం ఉంటే కచ్చితంగా వారికి ఈ చట్టం ద్వారా న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. మేము తీసుకొచ్చిన చట్టంలో విధి విధానాలను వందరోజుల్లోనే రూపొందించి వాటిని ప్రజలకు అంకితం చేసే కార్యక్రమం





ఈ నెల 14వ తేదీన డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి రోజున నిర్వహించడం జరిగిందన్నారు. ఈ చట్టం ప్రజలందరికీ చుట్టంలా పనిచేస్తుందని హామీ ఇచ్చారు.



## వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించకపోతే చట్ట ప్రకారం చర్యలు



**ఓదెల/ పెద్దపల్లి ఏప్రిల్ 29(అక్షరం న్యూస్)**

ఓదెల మండలం పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం ఎస్సై దీకొండ రమేష్ ఆధ్వర్యంలో పోత్కపల్లి గ్రామంలో వాహనాల తనిఖీ నిర్వహించినారు ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని లేకపోతే చట్ట ప్రకారం వాహనదారులపై చర్యలు తీసుకోబడతాయని అదేవిధంగా, ధ్రువీకరణ పత్రాలు లేని వాహనాల, డ్రైవింగ్ లైసెన్స్ ఇన్సూరెన్స్ , నెంబర్ ప్లేట్ లేక మరియు నిబంధనల ప్రకారం లేని, వాహనాల పై కేసులు నమోదు చేస్తామని రోడ్డు భద్రత నియమాలు, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు జరిమానాలు విధిస్తున్నామన్నారు వాహనదారులు తప్పనిసరిగా వాహన ధ్రువీకరణ పత్రాలు, లైసెన్సులు, ఇన్సూరెన్స్ పత్రాల కలిగి ఉండాలన్నారు. ర్యాష్ డ్రైవింగ్ చేసే వారిపై, డ్రైవింగ్ లైసెన్స్ లేని వారికి బండి ఇవ్వడం, మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వడం, నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాల నడపడం, మద్యం సేవించి వాహనాలు నడపడం చేసే వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోబడతాయని తెలిపారు,ఎస్సై దీకొండ రమేష్ తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉగ్రవాదులకు వ్యతిరేకంగా స్వచ్ఛందంగా బంద్ పాటించిన వ్యాపార సంస్థలు



**ఓదెల/ పెద్దపల్లి ఏప్రిల్ 29(అక్షరం న్యూస్)**

ఓదెల మండల వ్యాప్తంగా ఉగ్రవాదులకు వ్యతిరేకంగా స్వచ్ఛందంగా బందు పాటించిన ఓదెల మండల అనేక గ్రామాల దుకాణాల సముదాయం వ్యాపారస్తులు జమ్మూ కాశ్మీర్ లోని పహాల్గం ప్రాంతంలో అమాయక టూరిస్టులపై ఉగ్రవాదులు కాల్చి చంపిన దానికి నిరసనగా ఓదెల మండలంలో ప్రజా సంఘాలు ప్రజలు తీవ్రంగా ఖండిస్తూ పాకిస్తాన్ తీవ్రవాదులకు వ్యతిరేకంగా పాకిస్తాన్ తీవ్రవాదుల తూటాలకు బలైన ఎందరో మంది అమాయకులకు మద్దతుగా స్వచ్ఛందంగా బంద్ పాటించారు వ్యాపారవేత్తలు ప్రజలు రైతులు ప్రజాసంఘాల నాయకులు స్వచ్ఛందంగా పాల్గొన్నారు

## శివారు కాలనీలలో పోలీస్ పెట్రోలింగ్ పెంచాలి.....!

### సిఐ నాగరాజుకి స్వాగతం పలికిన సిపిఐఎం బృందం



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఏప్రిల్ 29/ అక్షరం న్యూస్ :**

పట్టణ లోని శివారు కాలనీలలో రాత్రి సమయాలలో పోలీస్ పెట్రోలింగ్ నిర్వహించి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ నిఘా పెంచాలని సిపిఐ ఎం భద్రాచలం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి కోరారు. మంగళవారం భద్రాచలం పట్టణ సిఐగా బాధ్యతలు స్వీకరించిన నాగరాజు ను సిపిఐఎం భద్రాచలం పట్టణ బృందం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛము అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గడ్డం స్వామి మాట్లాడుతూ గడిచిన రెండు సంవత్సరాల కాలంగా పట్టణ వ్యాప్తంగా శివారి కాలనీలలో రాత్రి సమయాలలో దొంగతనాలు పెరిగిపోతున్నాయని అన్నారు. అంతేకాకుండా యువకులు మత్తు పానీయాలకు అలవాటు పడి అసాంఘిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని తెలిపారు. శివారు కాలనీలలో పోలీస్ పెట్రోలింగ్ పెంచడంతోపాటు నిఘాను కూడా పెంచాలని సూచించారు. ప్రత్యేకించి మహిళలు యువతులకు రక్షణ పెంచేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పారెల్లి సంతోష్ కుమార్ డి సీతాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## అర్హులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ..ఎంపీడీఓ కి వినతిపత్రం అందజేసిన..సిద్దారం గ్రామ ప్రజలు

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 29 (అక్షరంన్యూస్)

సత్తుపల్లి: ఇటీవల సిద్దారం గ్రామంలో
మంజూరు చేసినటువంటి ఇండ్లు కొందరు రాజకీయ నాయకులు కావాలని వారికి అనుకూలంగా ఉన్నటువంటి వారికీ వచ్చేలా
లిస్ట్ ను తయారు చేయడం జరిగిందని తెలిపారు.
, ఎటువంటి రాజకీయాలకు తావు లేకుండా నిస్పక్షపాతంగా సర్వ్ చేపించి ఇల్లులేనటువంటి నిరుపేదలకు ఇండ్లు ఇప్పించవలసిందిగా బాధితులతో కలిసి ఎంపీడీఓ కి వినతిపత్రం సిద్దారం గ్రామ ప్రజలు అందజేశారు.



# గ్యాస్ లీక్ ఇద్దరు మృతి నలుగురికి తీవ్ర గాయాలు...







**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 29/ తల్లాడ (అక్షరంన్యూస్)**

గ్యాస్ లీకై ఇద్దరు మృతి నలుగురు గాయపడిన సంఘ టన ఖమ్మం జిల్లా తల్లాడ మండలం పిట్ట పల్లి గ్రామంలో సోమవారం రాత్రి చోటుచేసుకుంది, బాధితుల కథనం ప్రకారం, గుత్తికొండ ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు, సోమవారం రాత్రి సమయంలో గ్యాస్ అయిపోవడంతో గ్యాస్ సిలిండర్కు రెగ్యులేటర్ అమరస్తుండగా ఒక్కసారిగా గ్యాస్ లీక్ అయి మంటలు వ్యాపించడంతో ఇంట్లోనే ఉన్న దుస్తులకు నిప్పంటుకొని దట్టమైన పొగలు అలముకున్నాయి, మంటలలో చిక్కుకున్న వినోద్, సుశీల తరుణ్, వరుణ్, ప్రిన్సి, లింసీ, తీవ్రంగా గాయపడ్డారు 108 అత్యవసర వాహనం వాహనంలో వైద్యం కోసం ఖమ్మం తరలించారు, తరుణ్ ఏడు పరిస్థితి విషమించడంతో వైద్యుల సూచన మేరకు హైదరాబాద్ తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు, ఖమ్మంలో వైద్యం పొందుతూ సుశీలమ్మ డెబ్బై మృతి చెందింది, క్షతగాత్రులు ఖమ్మంలో వైద్యం పొందుతున్నారు, ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్టు తెలిసింది , వినోద్ కు కవల పిల్లలు, వినోద్ చెల్లెలి కుమార్తెలు వేసవి సెలవుల్లో మేనమామ ఇంటికి వచ్చారు, రాత్రి పిల్లలు స్నానాలు చేసి గదిలోకి వచ్చిన సమయంలోనే, గ్యాస్ లీకై మంటలు వ్యాపించడంతో, ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు, వినోద్ భార్య రేవతి సరుకులు కొనడానికి దుకాణానికి వెళ్లడంతో సంఘటన నుంచి బయటపడింది, ఈ సంఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.

# చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శ ..

**ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్**
**మెరుగైన వైద్యం అందించాలని**
**ఆసుపత్రి సిబ్బందికి ఆదేశం.. ఎమ్మెల్యే**




ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 29 /తల్లాడ (అక్షరంన్యూస్)

తల్లాడ మండలం-పాత మిట్టపల్లి గ్రామంలో దారుణం చోటుచేసుకుంది,ఓ ఇంట్లో ప్రమాదవశాత్తు గ్యాస్ లీక్ అయి ఆరుగురికి
తీవ్ర గాయాలు కాగా,వారిలో ఇద్దరు మృతి చెందారు, పాత మిట్టపల్లికి చెందిన గుత్తికొండ వినోద్ కుమార్ ఇంట్లో సోమవారం రాత్రి గ్యాస్
లీకై ఇల్లంతా మంటలు వ్యాపించాయి, ఈ ప్రమాదంలో ఇంట్లో ఉన్న వినోద్ కుమార్,
అతడి తల్లి సుశీల, చిన్నారులు తరుణ్, వరుణ్, ప్రిన్సి, లింసీలకు తీవ్ర గాయాలయ్యాయి,
వారిని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు,పరిస్థితి విషమంగా ఉండటంతో హైదరాబాద్ తరలించారు,
చికిత్స పొందుతూ వృద్ధురాలు సుశీల,
ఏడేళ్ల బాలుడు తరుణ్ మంగళవారం మృతి చెందారు, ఈ విషయం తెలుసుకున్న సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు, మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రి సిబ్బందికి తెలియజేశారు..ఈ కార్యక్రమంలో కల్లూరు ఏఎంసీ చైర్మన్ బాగం నీరజ ప్రభాకర్ చౌదరి,తల్లాడ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాపా సుధాకర్,తల్లాడ మండలం కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు..

# ఆదివాసీ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాం

చర్ల మండలం ఎర్రంపాడు గ్రామంలో ఏర్పాటు చేసిన కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాం
భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్




**భద్రాద్రి కొత్తగూడెం ఏప్రిల్ 29 (అక్షరం న్యూస్)**

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు మంగళవారం చర్ల పోలీసుల ఆధ్వర్యంలో చర్ల మండలం లోని చత్తీస్గడ్ రాష్ట్ర సరిహద్దు గ్రామమైన ఎర్రంపాడులో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాంను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ హాజరయ్యారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతమైన ఈ గ్రామంలో ప్రతి ఇంటిని పోలీసులు క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. అనంతరం గ్రామస్తులందరితో సమావేశమై అక్కడ నివసించే మహిళలకు, చిన్న పిల్లలకు దుస్తులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ఆదివాసి ప్రజలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సారధ్యంలో ఆదివాసీ ప్రజలకు విద్య, వైద్యం, రవాణా వంటి కనీస సౌకర్యాలను అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. గ్రామంలోకి ఎవరైనా కొత్త వ్యక్తులు ప్రవేశిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని, అదేవిధంగా నిషేధిత మావోయిస్టులకు ఎలాంటి సహాయ సహకారాలు అందించవద్దని గ్రామస్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో చర్ల సీఐ రాజువర్మ, ఎస్సై లు కేశవ, కార్తీక్ స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

# సీసిఎస్ పోలీసు అధికారులను, సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ

**భద్రాద్రి కొత్తగూడెం ఏప్రిల్ 29 (అక్షరం న్యూస్)**

ఈ నెల 26వ తేదీన తెలంగాణ రాష్ట్ర డిజిపి జితేందర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందుకున్న జిల్లా సిసిఎస్ పోలీస్ అధికారులు సిబ్బందిని మంగళవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ప్రత్యేకంగా అభినందించారు. గంజాయి వంటి మాదకద్రవ్యాల అక్రమ రవాణాను సమర్ధవంతంగా అడ్డుకొని నిందితులను పట్టుకోవడంలో బాధ్యతగా విధులు నిర్వర్తించినందుకు గాను రాష్ట్ర డిజిపి వీరికి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఆంధ్రా-ఒరిస్సా అటవీ ప్రాంతాల నుండి అక్రమార్జనే ధ్యేయంగా ప్రభుత్వ నిషేధిత గంజాయిని రవాణా చేస్తూ పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేసినందులకు గాను రాష్ట్రంలోనే అధికంగా భద్రాది కొత్తగూడెం జిల్లా పోలీస్ అధికారులు సిబ్బందికి నగదు రివార్డులు మరియు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఎవరైనా ప్రభుత్వ నిషేధిత గంజాయిని రవాణా చేసినా, విక్రయించినా, కొనుగోలు చేసినా అట్టి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గంజాయి అక్రమ రవాణా గురించి ఎవరికైనా సమాచారం తెలిస్తే వెంటనే పోలీసు వారికి తెలియజేయాలని ఈ సందర్భంగా ఎస్పీ కోరారు. ఈ కార్యక్రమంలో సీసిఎస్ ఇన్స్పెక్టర్ రమాకాంత్, ఎస్సైలు ప్రవీణ్, రామారావు సిబ్బంది రవి, విజయ్, రామకృష్ణ, భాస్కర్, వెంకటనారాయణలు పాల్గొన్నారు.



# పల్లె ప్రకృతి వనంలో మంటలు..

## పాక్షికంగా కాలిపోయిన మొక్కలు..
## తల్లాడలో కాలిపోతున్న పల్లె ప్రకృతి వనం..

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 28/ తల్లాడ ( అక్షరంన్యూస్)**

తల్లాడ, మంగాపురం రహదారిలో ఏర్పాటు
చేసిన తల్లాడ, నారాయణపురం పల్లె ప్రకృతి వనంలో సోమవారం గుర్తుతెలియని వ్యక్తులు నిప్పంటిచ్చారు.
దీంతో పల్లె పకృతి వనంలో





గడ్డి, చిన్న మొక్కలు కాలిపోగా పెద్ద మొక్కలు పాక్షికంగా కాలిపోయాయి. సమాచారం తెలుసుకున్న పంచాయతీ ఈవో కృష్ణారావు ఘటన స్థలానికి చేరుకొని ఫైర్ స్టేషన్ కు సమాచారం ఇచ్చారు. ఈలోగా పంచాయతీ ట్యాంకర్ ద్వారా మంటలు ఆర్పే ప్రయత్నం
చేసిన ఫలించలేదు. ఫైర్ ఇంజన్ తో ఫైర్ సిబ్బంది మంటలను పూర్తిగా అదుపులో తీసుకొచ్చారు.

ఈ మేరకు తల్లాడ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయనున్నట్లు ఈవో తెలిపారు. కాగా గత సంవత్సరం ఇదే సమయంలో ప్రకృతి వనంలో మంటలు చెలరేగి మొక్కల కాలిపోయాయి. ప్రమాదవశాత్తు జరుగుతుందా లేక కావాలని ఎవరైనా నిప్పు పెడుతున్నారా అనేది విచారణలో తేలనుందివైరా ఫైర్ ఇంజన్ అందుబాటులో లేకపోవడంతో, సత్తుపల్లి నుండి ఫైర్ ఇంజన్ వచ్చి, డ్రైవర్ ఆపరేటర్ షేక్ కాజా మియా, ఫైర్ మాన్ ఎం సతీష్ మంటలు అదుపులోకి తీసుకొచ్చారు.



## బొమ్మరిల్లా -ఇందిరమ్మ ఇల్లా అంటున్న ఎమ్మార్పీఎస్ కరీంనగర్ జిల్లా యూత్ అధ్యక్షులు దీకొండ కుమారస్వామి



చొప్పదండి /కరీంనగర్, ఏప్రిల్ 29 (అక్షరం న్యూస్)

21 వ సెంచరీ లో కుటుంబంలో సుమారు చిన్న ఫ్యామిలీ అయితే నలుగురు, వాళ్ళ చుట్టాలు ఓ నాలుగు ఉంటారని, చొప్పదండి మండలం ఎంపీడీవో కార్యాలయంలో నమూనాగా గా కడుతున్న ఇందిరమ్మ ఇల్లా -బాత్రూమా అనేలా ఉందని, అద్దాల మేడలు కడుతున్న ఈ కాలంలో బాత్రూములగా ఇస్తున్న ఇందిరమ్మ ఇల్లు అర్జీదారులు ఎక్కువగా మాదిగ, ఎరుకల, ముదిరాజ్, మైనార్టీ జాతుల వారే వున్నారని, ఈ సందర్భంలో%శ్రీ% ఒక ఎమ్మెల్యే గాని, స్థానిక సర్పంచ్ ఇటువంటి ఇళ్ళు కట్టుకుని నివసిస్తే ఎట్లా ఉంటదో చూపెట్టాలని ఎమ్మార్పీఎస్ యూత్ జిల్లా అధ్యక్షులు దీకొండ కుమార స్వామి డిమాండ్ చేశారు.ఇలాంటి ఇల్లు ఇస్తామని ప్రజలను మోసం చేస్తున్న ప్రభుత్వం పద్ధతిని మార్చుకోవాలని డిమాండ్ కుమార స్వామి డిమాండ్ చేశారు.

## జిల్లా వైద్య అధికారి విధులకు ఆటంకం కలిగించిన వారిపై చర్యలు తీసుకోవాలి

**జిల్లా టిఎన్జిఓ సంగం, వైద్య ఉద్యోగులు కలెక్టర్ కి వినతి**



పెద్దపల్లి టౌన్ ఏప్రిల్ 29 అక్షరం న్యూస్

వైద్య ఆరోగ్య శాఖ అధికారి విధులకు ఆటంకము కలిగించి భయభ్రాంతులకు గురిచేసి వారి పైన రిసిప్షనిస్ట్ ఆనంద్ చే కేసు నమోదు చేయించిన శ్రీ మమత హాస్పిటల్ గోదావరిఖని యజమాన్యం,సిబ్బంది తదితరులపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కి వైద్య ఆరోగ్య శాఖ ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో జిల్లా టిఎన్జి ఓ అధ్యక్షులు బొంకూరి శంకర్ మరియు వైద్య ఉద్యోగులు రిప్రజెంటేషన్ ఇచ్చారు ఈ సందర్భంగా మాట్లాడుతూ తేది. 26-04-2025 శనివారం రోజున డా.జి. అన్నా ప్రసన్న కుమారి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి విధి నిర్వహణలో బాగంగా గోదావరిఖనిలోని శ్రీ మమత హాస్పిటల్ తనిఖీ చేయగా అందులో అనుమతి లేని అల్ట్రాసౌండ్ స్కానింగ్ మిషన్ ను గుర్తించడం జరిగిందని తెలిపారు చట్ట ప్రకారం ప్రభుత్వ అనుమతి లేకుండా స్కానింగ్ మిషన్ కలిగి ఉండడం నేరము కావున తన విధి ప్రకారం చర్యలు తీసుకుంటుండగా దానికి అడ్డుపడి నానా విధాలుగా బెదిరించి మరియు ఐఎంఏ డాక్టర్లు మరియు ఇతర వ్యక్తులను పిలిపించి విధులకు ఆటంకము కలిగించి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి పై దౌర్జన్యము చేసి భయభ్రాంతులకు గురి చేశారని మరియు చంపి వేస్తామని బెదిరించారన్నారు కావున వారి పైన చట్ట రీత్యా తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ని కోరారు మరియు ఆసుపత్రి యాజమాన్యమైన ప్రభుత్వ డాక్టర్ నాగిరెడ్డి మరియు అందులో భాగసౌమ్యులైయుండి కన్సల్టెంట్ గా పనిచేస్తున్న ప్రభుత్వ డాక్టర్ రాజశేఖర్ రెడ్డి మరియు ప్రభుత్వ డాక్టర్ ఆర్.జె. స్వాతి వారిని వెంటనే సస్పెండ్ చేయాలని అని కోరారు ఈ దౌర్జన్యములో పాల్గొన్న డా. బి. అనిల్ కుమార్ పైన తగు చర్యలు తీసుకుంటూ మెడికల్ కౌన్సిల్ రిజిస్ట్రేషన్ ను రద్దు చేయుటకు మెడికల్ కౌన్సిల్ బోర్డు కు సిఫారసు చేయవలసినదిగా కోరారు ఈ దౌర్జన్యములో పాల్గొన్న మహంకాళి స్వామి అతని అనుచరులు మరియు హాస్పిటల్ యజమాన్యం రిసెప్షనిస్ట్ ఆనంద్ పైన చర్యలు తీసుకోవాలని మరియు అక్రమ కేసు బనాయించిన ఆనంద్ కేసు ఉపసంహరించుకోవలసినదిగా డిమాండ్ చేశారు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి మహిళ అయిన డా. జి. అన్నా ప్రసన్నకుమారి వారికి తగు రక్షణ కల్పించవలసినదిగా కోరారు ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ వాణిశ్రీ, డాక్టర్ బి .శ్రీరాములు డాక్టర్ బి.కిరణ్ కుమార్ శ్రీ వీరగోని శ్రీనివాస్ టిఎన్జిఓ హెల్త్ ఫోరం అధ్యక్షులు ఉమమహేశ్వర్ టిజిఓ.హెల్త్ ఫోరం అధ్యక్షులు దేవీ సింగ్ రాష్ట్ర పారా మెడికల్ ఆఫీసర్ ల ఫోరం అధ్యక్షులు ఆర్ బి ఎస్ కె డాక్టర్లు శ్రీ కె రమేష్ టి రాజేష్ సాలమ్మ దాయా మని ఎన్ హెచ్ ఎమ్ సిబ్బంది మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

## హీరోల కోసం త్రివిక్రమ్ చూపు

**వెంకటేశ్‌తో చేస్తాడన్న ప్రచారం**

మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ పైనే అందరి చూపు ఉన్నా..ఆయన చూపు ఎవరి వైపు అన్నదే ఇప్పుడు చర్చ. నిత్యం పెద్ద హీరోలు, భారీ బడ్జెట్ సినిమాలతో త్రివిక్రమ్ కాంపౌండ్ సినిమా చేసేందుకు హీరోలు దొరకని పరిస్థితి. హీరో అంటే ఇక్కడ స్టార్ హీరోలండి బాబు. ఈ పరిస్థితి రావడానికి కారణం కూడా మన గురూజీనే. కేవలం స్టార్ హీరోలతో మాత్రమే సినిమాలు చేస్తానని పట్టుబడతాడు. అదే దెబ్బ కొట్టేసింది. ఎందుకంటే స్టార్ హీరోలు అందరూ పాన్ ఇండియా బడ్జెట్ లో చేసేస్తున్నారు. పైగా రియలస్టిక్ సినిమాలకే జెండా ఊపుతున్నారు. క్లాస్ సినిమాలు తీసే త్రివిక్రమ్ కు ఇది అడ్డంకిగా మారింది. బన్నీతో సినిమా ఉంటుందని ప్రచారం జరిగినా.. అది ఇప్పట్లో ఉండేలా కనిపించలేదు. అట్లీ మూవీ అయ్యాకే ఉంటుంది. దానికి ఇంకో మూడేళ్లు పడుతుంది. అప్పటి దాకా ఖాళీగా ఉండటం కన్నా వెంకటేశ్ తో తీస్తే బెటర్ అంటున్నారు. కానీ దానికి త్రివిక్రమ్ నుంచి గ్రీన్ సిగ్నల్ రావట్లేదు. త్రివిక్రమ్ తో చేయడానికి వెంకీ సిద్ధంగానే ఉన్నాడు. ప్రస్తుతం భారీ హిట్ తో ఖాళీగా ఉన్నాడు. కాబట్టి వెంకీతో మూవీ చేసి తానేంటూ త్రివిక్రమ్ నిరూపించుకుంటే బెటర్ అంటున్నారు ఆయన ఫ్యాన్స్. వెంకీ నటించిన ఎన్నో బ్లాక్ బస్టర్ సినిమాలకు త్రివిక్రమ్ డైలాగులు రాశాడు. ఇద్దరి కాంబోలో వచ్చిన నువ్వు నాకు నచ్చావ్ పెద్ద హిట్. కాబట్టి మళ్లీ ఓ మూవీ చేస్తే బాగుంటుందని వీరి ఫ్యాన్స్ అంటున్నారు. మరి త్రివిక్రమ్ ఏం చేస్తాడో చూడాలి.

# చివరి గింజ వరకు నాణ్యమైన ధాన్యాన్ని మద్దతు ధరపై కొనుగోలు చేయాలి....





- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- భూ భారతి క్రింద వచ్చే ప్రతి భూ సమస్య పరిష్కారించాలి..
- ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ వేగవంతం చేయాలి...
- మంత్రి నివాసంలో జిల్లా కలెక్టర్ తో కలిసి సంబంధిత అధికారులతో వివిధ అంశాలపై సమీక్షించిన మంత్రి పొంగులేటి



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 29 (అక్షరంన్యూస్)

యాసంగి పంట చివరి గింజ వరకు నాణ్యమైన ధాన్యాన్ని మద్దతు ధరపై కొనుగోలు చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.మంగళవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం లోని తన నివాసంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి ధాన్యం కొనుగోలు, భూభారతి చట్టం అమలు, ఇందిరమ్మ ఇండ్లు తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా లిమంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూలి ఖమ్మం జిల్లాలో రైతులు పండించిన చివరి గింజ వరకు నాణ్యమైన ధాన్యాన్ని మద్దతు ధరపై కొనుగోలు చేయాలని, సన్న రకం వడ్లకు క్వింటాల్ 500 రూపాయల బోనస్ అందించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని, తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి, రైతులకు త్వరగా చెల్లింపులు చేసేలా వివరాలను ఎప్పటి కప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు.యాసంగి పంటకు గాను జిల్లాలో 351 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి 83 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని, దీనికి గాను రైతులకు 85 కోట్ల 30 లక్షల రూపాయల ఏప్రిల్ నెలాఖరు నాటికి భూభారతి రైతు సదస్సుల ద్వారా నేలకొండపల్లి మండలంలో స్వీకరించిన ప్రతి దరఖాస్తును తప్పనిసరిగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి రెవెన్యూ అధికారులకు సూచించారు. మనం 20 రెవెన్యూ గ్రామాలకు ఇప్పటివరకు 2380 దరఖాస్తులు స్వీకరించామని, వీటిలో వెంటనే పరిష్కారం చూపేందుకు అవకాశం ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అన్నారు.

రైతులకు భూ భద్రత కల్పించేందుకు

ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం పూర్తి స్థాయిలో వినియోగించాలని, సాదా బైనామా దరఖాస్తులను వంద శాతం పరిష్కరించాలని, భూ భారతి చట్టం రూల్స్ ను తూచా తప్పకుండా పాటించాలని, నిర్దేశిత సమయంలో దరఖాస్తుల పరిశీలన జరగాలని, కార్యాలయం చుట్టూ రైతులు తిరగాల్సిన అవసరం ఉండకుండా చూడాలని అన్నారు.

ప్రతి మండలంలో ఎంపిక చేసిన గ్రామంలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు గ్రౌండ్ చేయాలని అన్నారు. బేస్మెంట్ వరకు పూర్తి చేసుకున్న నిర్మాణాల వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేస్తే లక్ష రూపాయ లను ప్రభుత్వం విడుదల చేస్తుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల కమిటీ అందించిన లబ్ధిదారుల జాబితాను మరో సారి క్షేత్రస్థాయిలో పరిశీలించి అనర్హులు ఎవరైనా ఉంటే తీసి వేయాలని అన్నారు.ఇందిరమ్మ ఇండ్లను ప్రజలు గ్రౌండ్ చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని, ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభించేందుకు ఇబ్బందులు ఉంటే వారికి మహిళా సంఘాల ద్వారా రుణాలు అందజేయాలని మంత్రి సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, డిఆర్డీవో సన్యాసయ్య, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, డిఎం సివిల్ సప్లయిస్ శ్రీలత, డిఏఓ పుల్లయ్య, డిసిఓ గంగాధర్, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, నేలకొండపల్లి మండల తహసీల్దార్ వెంకటేశ్వర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల పెండింగ్ స్కాలర్షిప్స్ 4వేల కోట్ల ను తక్షణమే విడుదల చేయాలి..

**జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్ వినతి పత్రం..**



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 29 (అక్షరంన్యూస్)

ఖమ్మం జిల్లా కలెక్టర్ మూజామ్మిల్ ఖాన్ కు

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోడేపల్లి కృష్ణమాచారి తో కలిసి జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ వినతిపత్రాన్ని అందజేశారు . అనంతరం వారు మాట్లాడుతా విద్యార్థుల బకాయి స్కాలర్షిప్స్ నీ వెంటనే చెల్లించాలని , విదేశీ విద్యా పథకానికి అప్లై చేసుకున్న విద్యార్థుల స్కాలర్షిప్స్ కూడా మంజూరు చేయాలని డిమాండ్ చేశారు . జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య ఆదేశాలతో నేడు జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా కార్యక్రమ్మాని నిర్వహించడం జరిగింది అన్ని వారు తెలిపారు . ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ పార్టీ విద్యార్థులను నిర్లక్ష్యం చేసింది అన్ని బీసీ , ఎస్సీ , ఎస్టీ , ఈ బీసీ విద్యార్థులకు స్కాలర్షిప్స్ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వమే అమలులోకి తీసికువచ్చింది అని కానీ ఇప్పుడు అధికారంలోకి వచ్చి 16 నెలలు గడుస్తున్నా విద్యార్థుల స్కాలర్షిప్స్ ఇవ్వడం లేదని అన్నారు . 3సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న విద్యార్థుల 4000 వేల కోట్ల స్కాలర్షిప్స్ తక్షణమే చెలించాలని వారు డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలోమహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి సుగుణ , ఖమ్మం టౌన్ అధ్యక్షుడు గద్దె వెంకటరామయ్య , ఖమ్మం పార్లమెంట్ ఇండిపేడెంట్ అభ్యర్థి ఎస్ కె రసూల్ , కేతనబోయేన నాగయ్య , సతీష్ , జానీపాషా తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు .

# భూ భారతి 2025 చట్టం రైతుకు ఆయుధం లాంటిది..కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్




మద్నూర్/ఏప్రిల్ 29 (అక్షరం న్యూస్ - కామారెడ్డి)

రాష్ట్ర సరిహద్దు మద్నూర్ మండల కేంద్రంలోని రైతు వేదిక లో భూ భారతి అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పాల్గొన్నారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ రైతులకు ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చినటు వంటి భూ భారతి 2025 (ఆర్.ఓ.ఆర్ చట్టం) తెలంగాణ రైతులకు ఆయుధం లాంటిదని దాన్ని సద్వినియోగం చేసుకొని రైతుల భూ సమస్యల పరిష్కారానికి వినియోగించుకోవాలని తెలిపారు. గత ధరణి పోర్టల్ వాళ్ల ఏ అధికారికి భూ సమస్యను పరిష్కరించే అధికారం లేదని, భూ భారతి చట్టం వల్ల తహసీల్దార్ నుండి ఆర్.డి.వో స్థాయి వరకు చాలా భూ సమస్యలకు పరిష్కారం దొరికే హక్కులు ఈ చట్టం లో ఉన్నాయని అన్నారు. సి. సి. యల్. ఏ. వరకు వెళ్లకుండా ఈ చట్టం వల్ల జిల్లా స్థాయిలోనే రైతుల సమస్యలు పరిష్కారం అవుతాయి అన్నారు. దేశంలోనే ఈ భూ భారతి చట్టం ప్రతిష్టాత్మకమైంది అని, దేశం లోని ఏ రాష్ట్రంలో కూడా రైతుకు ఇన్ని అవకాశాలు భూ సమస్యలకు హక్కులు ఇవ్వలేదన్నారు. ఆర్. వో. ఆర్ 2025 చట్టం వలన భూ భారతి తో రైతు సమస్య పరిష్కారం కు వికేంద్రీకరణ జరగబోతుంది అన్నారు. ఈ సమావేశంలో బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి మాట్లాడుతూ ధరణి చట్టంలో అప్పీల్ వ్యవస్థ లేదని కోర్టుకు వెళ్లాల్సిన పరిస్థితి ఉండేదని భూ భారతి చట్టంలో అప్పిలు వ్యవస్థ ఉంటుందని , అప్పీల్ వ్యవస్థలో కూడా ఉచితంగా భూ సమస్యల పరిష్కారం కోసం న్యాయ వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. భూ కమతాల పరిధి అనేది చెప్పడానికి ప్రతీ రైతుకు భూధార్ కార్డును, నెంబర్ను రాష్ట్ర ప్రభుత్వం తీసుకురాబోతుందని అన్నారు. గ్రామాలలోకి లైసెన్సుడ్ సర్వేయర్లు, అదేవిధంగా గ్రామ పాలన రెవిన్యూ అధికారులు రాబోతున్నారని దీనివలన భూ రిజిస్ట్రేషన్, వారసత్వ భూ బదలాయిపు వాటికి ప్రతిదానికి భూమి యొక్క చిత్రపటంను డాక్యుమెంట్లో పొందపరచడం జరుగుతుందని భూభారతి చట్టంలో ఆ విధంగా చేర్చడం జరిగిందని తెలిపారు.పట్టా పాస్ పుస్తకంలో తప్పులు జరుగుతే గతంలో మార్చడానికి సరైన విధానం లేదని ప్రస్తుత చట్టం ద్వారా తాసిల్దార్ కార్యాలయంలోనే భూభారత్ చట్టంతో మార్పులకు, చేర్పులకు అవకాశం ఇచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి డి. సి. ఓ. రామ్మోహన్ మద్నూర్ మండల తహసీల్దార్ ఎం డి ముజీబ్, ఎంపిడిఓ రాణి, మండల వ్యవసాయ అధికారి రాజు,సొసైటీ ఛైర్మెన్ శ్రీనివాస్ పటేల్ , రైతులు, రైతు ప్రతినిధులు, మండల ప్రజలు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల అక్రిడేషన్ల సమస్యకు త్వరలో పరిష్కారం..

### టియుడబ్ల్యుజె (ఐజెయు) నేతలతో మంత్రి పొంగులేటి

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 29 (అక్షరంన్యూస్)

రాష్ట్రంలో జర్నలిస్టుల అక్రిడేషన్ల సమస్యకు త్వరలో పరిష్కారం చూపుతామని రాష్ట్ర సమాచార ,రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.రాష్ట్ర కమిటి పిలుపుమేరకు జర్నలిస్టులు ఎదుర్కోంటున్న ప్రధాన సమస్యలపై టియుడబ్ల్యుజె (ఐజెయు) ఖమ్మం జిల్లా కమిటి ఆధ్వర్యంలో పలువురు జర్నలిస్టులు మంగళవారం సాయంత్రం ఖమ్మం నగరంలోని సర్దార్ పట్టేల్ స్టేడియం హెలిప్యాడ్ వద్ద మంత్రి పొంగులేటికి వినతిపత్రాన్ని అందజేశారు.అక్రడేషన్ల గడువు పూర్తి అయ్యి

పది నెలలు పూర్తి అయినప్పటికి ఇంకా కొత్త అక్రిడేషన్ల కార్డులను మంజూరు చేయకపోవడంపై మంత్రి స్పందిస్తూ కొత్తగా అక్రిడేషన్ల జారీపై మార్గదర్శకాలను తయారు చేసేందుకు ఒక కమిటిని ఏర్పాటు చేయగా ఆ కమిటి నివేధిక ను కూడా అందజేసిందని, ఆ నివేదికను పరిశీలించి ఒక నిర్ణయం తీసుకుంటామన్నారు.ఈ నివేధకంపై ఇంకా ఏమైనా ఉంటే అందరితో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామన్నారు.జర్నలిస్టుల సంక్షేమం, హెల్త్ కార్డులు,ఇళ్ళ స్థలాలు ఇతరాత్ర సమస్యలపై త్వరలో జర్నలిస్టు సంఘాలతో కూడా సమావేశం అవుతామన్నారు.ఈ సందర్భంగా టియుడబ్ల్యుజె ఐజెయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె రాంనారాయణ పలు సమస్యలను మంత్రి ద్రష్టికి తీసుకేళ్ళారు.గత 60 సంవత్సరాలలో జర్నలిస్టుల వృత్తి నిర్వహణకు సంబంధించి అనేక కమిటీలను, సంక్షేమ కార్యక్రమాలను సాధించుకుందని అయితే గత పదేళ్ల కాలంలో అవి సరిగ్గా అమలు కాకుండా పోయాయని వీటన్నిటినీ సరిదిద్ది జర్నలిస్టులు, మీడియా సంస్థలు స్వేచ్ఛగా పనిచేసే వాతావరణం కల్పించవలసిందిగా కోరారు . తెలంగాణ స్టేట్ లెవెల్ మీడియా అక్రెడిటేషన్ కమిటీ , తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ వెల్ఫేర్ ఫండ్ కమిటీ.వేజ్ బోర్డు సిపార్సుల అమలును పర్యవేక్షించే త్రైపాక్షిక కమిటీ.జర్నలిస్టులపై దాడుల నిరోధక హైపవర్ కమిటీ లను అధికారికంగా ఏర్పాటు చేయాలని ఆయన ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ ఉద్యోగులకు అమలు చేస్తున్న మాదిరిగా లిజర్నలిస్ట్స్ హెల్త్ స్కీమ్ ను సమర్థవంతంగా అమలు చేయాలని, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల సమస్యను కూడా సత్వరమే పరిష్కరించాలని కోరారు.ఖమ్మం నియోజకవర్గంలో కొన్ని దశాబ్దాలుగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల ఇళ్ళ స్థలాలకు సంబంధించి గత ప్రభుత్వం " స్థంభాద్రి జర్నలిస్టు హౌజింగ్ సోసైటి"కి 23.2 ఎకరాల స్థలాన్ని కేటాయిస్తూ అనాటి మంత్రి వర్గం తీర్మాణం చేసి జీవోలను కూడా వెలువరించాయి.కావున స్థంభాద్రి జర్నలిస్ట్ హౌజింగ్ సోసైటికి కేటాయించిన ప్రభుత్వ స్థలాన్ని వెంటనే సోసైటికి అప్పగించే విధంగా తదుపరి చర్యలు తీసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేయగా దానికి మంత్రి పొంగులేటి సానుకూలంగా స్పందించి త్వరలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారం గుర్తింపు పొందిన యూనియన్ లతో సమావేశం అవుతామన్నారు.ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యుజె (ఐజెయు)జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు,రాష్ట్ర కమిటి సభ్యులు మాటేటి వేణుగోపాల్ రావు,జిల్లా ఉపాధ్యక్షులు మైనోద్దిన్, సీనియర్ జర్నలిస్టు ,ఆంధ్రజ్యోతి బ్యూరో చీఫ్ నలజాల వెంకట్రావ్, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేన్ ఉపాధ్యక్షులు మామిడాల భూపాల్ రావు, జనార్ధనాచారి, పసుపులేటి సత్యనారాయణ, నగర కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాస్, ఏలూరు వేణుగోపాలరావు,మేడి రమేశ్, కళ్యాణ్, గోసుల నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# మే 2న జరగబోయే గ్రామీణ వైద్యుల సహాయక సంఘం మహాసభను జయప్రదం చేయండి

### గ్రామీణ వైద్యుల సహాయక సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు బివిఆర్...

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు వెంకట్రావు



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఏప్రిల్ 29/ అక్షరం న్యూస్ : పట్టణంలో గ్రామీణ వైద్యుల సహాయక సంఘం సమావేశం ఆ సంఘం భద్రాచలం మండల అధ్యక్షులు కాట సత్యం అధ్యక్షతన నిర్వహించారు.. మంగళవారం భద్రాచలం పట్టణంలో జరిగిన గ్రామీణ వైద్యుల సహాయక సంఘం సమావేశమునకు ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు( బివి ఆర్) వెంకటేశ్వరరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు వెంకట్రావు తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.. అనంతరం, ఆ సంఘం వ్యవస్థాపకులు బి.వి.ఆర్ మాట్లాడుతూ,

సమాజ ఆరోగ్య స్థాపన కోసం గ్రామీణ వైద్యులు చేస్తున్న సేవలు అమోఘమని గ్రామీణ వైద్యుల సహాయక సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు బివి రావు కొనియాడారు.. మే 2న గ్రామీణ వైద్యుల సహాయక సంఘం ఆధ్వర్యంలో కొత్తగూడెం జిల్లా పాల్వంచ పెద్దమ్మ తల్లి గుడి ఏరియా ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ యందు నిర్వహించనున్న గ్రామీణ వైద్యుల సహాయక సంఘం ఎనిమిదవ వార్షికోత్సవ మహాసభ కు ప్రతి మండలం నుండి గ్రామీణ వైద్యులు తరలి రావాలని, సభను జయప్రదం చేయాలని, భద్రాద్రి జిల్లా వ్యాప్తంగా సేవలందిస్తున్న గ్రామీణ వైద్యులకు అయన పిలుపునిచ్చారు.. పాల్వంచ కేంద్రంగా జరగనున్న మహాసభలో రానున్న రోజుల్లో ఆర్ఎంపీ, పి ఎం పి వ్యవస్థ ఎలా ఉండబోతుంది...ఎలా ఉండాలి... గ్రామీణ వైద్యుల వృత్తి భద్రత కోసం ఏమి చేయాలి.. ఏం చేస్తే ప్రభుత్వాలు ఆర్ఎంపీ వ్యవస్థకు గుర్తింపు కల్పిస్తాయి, ఆర్ఎంపీలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కావాలంటే మనం ఏం చేయాలి..అనే ప లు తీర్మానాలతో ఈ మహాసభ కొనసాగుతుంది. ఇట్టి మహాసభకు ఆ సంఘం రాష్ట్ర నాయకులు, పెద్దలు, ప్రముఖులు, ప్రసంగిస్తారని తెలిపారు.. గత 35 సంవత్సరాలుగా గ్రామీణ వైద్యుల కు ప్రభుత్వాలు గుర్తింపు ఇవ్వాలని గ్రామీణ వైద్యుల సహాయక సంఘ%శీ% ఆధ్వర్యంలో పోరాటం చేస్తున్నామని తెలిపారు.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో ఆర్ఎంపీల,పీఎంపీల ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా , ప్రభుత్వ ఎం ఎస్ జి ఓ నంబర్,428 ద్వారా ఆర్ఎంపి పి ఎంపీలకు పారామెడికల్ బోర్డు ద్వారా ట్రైనింగులు ప్రభుత్వం ఇచ్చిందని తెలిపారు.. తర్వాత ప్రభుత్వాలు మమల్ని పట్టించుకోలేదని అరబిపి ఎంపీలకు ప్రభుత్వాలు గుర్తింపు ఇచ్చే అంతవరకు మా పోరాటం ఆగదని అన్నారు.. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అందుబాటులో ఉండి రాత్రి పగలనకా వైద్య సేవలు అందిస్తు సమాజ ఆరోగ్య స్థాపన కోసం కృషి చేస్తున్న గ్రామీణ వైద్యులకు ప్రభుత్వాలు గుర్తింపు ఇవ్వకపోవడం బాధాకరమన్నారు.. యే ప్రభుత్వము అధికారంలో ఉన్న ఆ ప్రభుత్వల దృష్టికి గ్రామీణ వైద్యుల ఎదుర్కొంటున్న సమస్యలు తీసుకువెళు _న్నామని,గత 35 సంవత్సరాలుగా ఆర్ ఎం పి, పి ఎంపీ లను ప్రభుత్వాలు గుర్తించాలని గ్రామీణ వైద్యుల సహాయక సంఘం ఆధ్వర్యంలో ఇప్పటివరకు ప్రభుత్వాలు గుర్తింపు కల్పించాలని కోరుతున్నామన్నారు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ గ్రామీణ వైద్యులకు గుర్తింపు ఇవ్వాలని, నిలిసిపోయిన పారా మెడికల్ ట్రైనింగ్ కేంద్రాలు తిరిగి ప్రారంభించాలని, పా రా మెడికల్ బోర్డు ద్వారా ట్రైనింగ్ పూర్తి చేసిన ఆర్ఎంపి,,పీ ఎంపీలకు వెంటనే సర్టిఫికెట్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.. ఎన్,ఎం సి,టీఎంసీ అధికారులు ఆర్ ఎం పీ, పి ఎంపీల పై దాడులు నిర్వహించకుండ ప్రభుత్వం సహకరించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.. ఈ నేపథ్యంలో గ్రామీణ వైద్యుల సహాయక సంఘం ఎనిమిదవ వార్షికోత్సవ మహాసభకు సంబంధించిన బ్రోచర్లను వస్తున్నా అవస్థాపకులు బివిఆర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షులు, సత్యం కాట, ప్రధాన కార్యదర్శి ఆర్, వెంకటేశ్వర్లు (వెంకట్ ) రమేష్, కే రమేష్, మేరీ, మోహన్ రావు, ఏ, మధు, మధుమోహన్, కే, మోహన్, సతీష్, తదితరులు పాల్గొన్నారు..

# భూభారతిని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం / ఏప్రిల్ 29/ అక్షరం న్యూస్ : రాష్ట్రంలో ప్రజల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చూపటమే లక్ష్యంగా ప్రభుత్వం భూభారతిని ప్రారంభించిందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. మంగళవారం నాడు భద్రాచలం పట్టణంలోని రైతు వేదికలో భూభారతి పోర్టల్ అమలులో భాగంగా భూభారతి చట్టం -2025 అవగాహన కార్యక్రమంలో భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు,ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి రాహుల్ మరియు శిక్షణ కలెక్టర్ శర్మతో కలిసి భూభారతి చట్టం అమలుపై రైతుల అవగాహన సదస్సులో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూముల విషయంలో ఎలాంటి సమస్యలు ఏర్పడిన సంవత్సర కాలంలో పరిష్కరించుకోవడానికి భూభారతి ద్వారా అవకాశం ప్రభుత్వం కల్పించిదని, భూ సమస్యలపై గతంలో కోర్టులను ఆశ్రయించే వారని, నేడు కోర్టులను ఆశ్రయించకుండానే షెడ్యూల్ (ఏ ) ను ఏర్పాటు చేసి భూమి విలువ ఐదు లక్షలు లోపు ఉన్న పక్షంలో ఆర్డీవో స్థాయి, ఐదు లక్షల పై గా ఉన్న పక్షంలో కలెక్టర్ స్థాయి అధికారులు సమస్యను పరిష్కరించడానికి అవకాశం కల్పించాలని ఆయన అన్నారు. భూమి విషయంలో దరఖాస్తు చేసుకున్న వ్యక్తికి ఆ రోజు నుండి సంవత్సరకాలంలోపు సమస్యను పరిష్కరించడం జరుగుతుందన్నారు. కలెక్టర్ స్థాయిలో సమస్యను పరిష్కారం కానిపక్షంలో సి సి ఎల్ ఏ కు ఫిర్యాదు చేసుకోవచ్చని సూచించారు. ప్రస్తుతం మండల తాసిల్దార్లు, సబ్ రిజిస్టర్ అధికారులు రిజిస్ట్రేషన్ ప్రక్రియను కొనసాగిస్తున్నారని, ఇకనుండి చేసే రిజిస్ట్రేషన్ లను అన్ని పరిశీలించిన అనంతరమే రిజిస్ట్రేషన్ ప్రక్రియ ముగుస్తుందని తెలిపారు.గతంలో ధరణిలో కొన్ని లోపాలుండడం వల్ల భూ సమస్యలు పరిష్కారం కాలేదని, ఇప్పుడు ప్రభుత్వం రూపొందించిన భూ భారతిలో వాటిని సరి చేసిందన్నారు. భూ భారతిలో రెవెన్యూ రికార్డులను సరిగ్గా మెయింటెన్ చేస్తారని, ప్రతి సంవత్సరం భూముల రికార్డుల ను తీసి ఆ ఫైళ్లను తహసీల్దార్ కార్యాలయంలో భద్రపరు స్తామన్నారు. ఇప్పుడు అమలు చేస్తున్న భూభారతిలో సైతం ఎలాంటి లోపాలున్నా తమ దృష్టికి తీసుకురావాలని ఆయన అన్నారు. భూమికి సంబంధించి ఏదైనా తప్పు జరిగితే సంబంధిత తహసీల్దార్ దృష్టికి తీసుకువెళ్లవచ్చని, అక్కడ పరిష్కారం కాకపోతే ఆర్డీవోకు అప్పీలు చేసుకోవచ్చని, అక్కడ కూడా న్యాయం జరక్కపోతే కలెక్టర్‌కు అప్పీలు చేసుకునే అవకాశం భూభారతిలో ఉందని అన్నారు.అనంతరం భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన భూభారతి చట్టం-2025 ప్రకారము భూమి హక్కులు మరియు భూ సమస్యల సత్వర పరిష్కారం జరగడానికి అవకాశం ఉందని, మారుమూల ప్రాంత గిరిజన రైతులు మీ యొక్క భూ సమస్యలను ఈ భూభారతి చట్టం ద్వారా శాశ్వతంగా పరిష్కారం చేసుకోవచ్చని రైతులకు సూచించారు. తప్పనిసరిగా మారుమూల ప్రాంత గిరిజన రైతులు ఈ భూభారతి చట్టాన్ని సద్వినియోగం చేసుకొని ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న భూ సమస్యలు సంబంధిత రెవెన్యూ అధికారులను కలిసి పరిష్కరించుకోవాలని, భూ సమస్యల విషయంలో అధికారులు ఎవరైనా సహకరించకపోతే వెంటనే జిల్లా కలెక్టర్ దృష్టికి కానీ, నా దృష్టికి తీసుకొని రావాలని అన్నారు. ఈ అవగాహన సదస్సులో భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు, తాసిల్దార్ శ్రీనివాసరావు, రైతులు మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మేడే ను ఉత్సవంగా నిర్వహించాలి.....!

### సిఐటియు కన్వీనర్ బండారు శరత్ బాబు



కార్మిక అడ్డాల వద్ద మేడే కరపత్రాలను పంపిణీ చేసిన సిఐటియు

భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ ఏప్రిల్ 29/ అక్షరం న్యూస్ : కార్మికుల పండుగైన మేడే ను ఒక ఉత్సవంలా అన్ని కార్మిక వాడల్లో ఘనంగా నిర్వహించాలని ఈ వేడుకలలో ప్రతి కార్మికుడు పాల్గొనాలని సిఐటియు భద్రాచలం పట్టణ కన్వీనర్ బండారు శరత్ బాబు పిలుపునిచ్చారు. మంగళవారం మే డే ఉత్సవాలను విజయవంతం చేయాలని కాంక్షిస్తూ మేడే కరపత్రాలను పట్టణంలోని కార్మిక కూడలి లా వద్ద పంపిణీ చేశారు ఈ సందర్భంగా బండారు శరత్ బాబు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారం చేపట్టాక కార్మిక చట్టాలను తుంగలో తొక్కుతూ కోడ్ల పేరుతో కార్మిక హక్కులను కాల రాస్తున్నారని ఆరోపించారు. ప్రస్తుత పాలకులు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు మేడేను ఒక వేదికగా ఉపయోగించుకోవాలని కోరారు. వేలాదిమంది కార్మికులు తమ ప్రాణాలను బలిదానం చేసి సాధించుకున్న హక్కులకు సూచికగా ప్రపంచ కార్మికుల ఐక్యతను తెలియజేస్తూ ప్రపంచ కార్మికులారా ఏకంకండి అని నియమిస్తూ మేడే ఉత్సవాలను నిర్వహించాలని కోరారు. సిఐటియు ఆధ్వర్యంలో పట్టణంలోని అన్ని కార్మిక అడ్డాల వద్ద జెండా ఆవిష్కరణ కార్యక్రమాలను నిర్వహించి అనంతరం స్థానిక ఎంపీడీవో కార్యాలయం నుండి కార్మిక ప్రదర్శన నిర్వహిస్తున్నామని ఈ ప్రదర్శనలో అన్ని రంగాల కార్మికులు ఎర్ర చొక్కాలు ధరించి ప్రదర్శనలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎం బి నర్సారెడ్డి పట్టణ కోర్ కమిటీ సభ్యులు ఎర్రం శెట్టి వెంకట రామారావు పారిల్లి సంతోష్ కుమార్ కొలగాని రమేష్ అప్పారి రాము అజయ్ కుమార్ గుమ్మడి నాగరాజు జాకీర్ గజ్జల సూర్యరాజు తదితరులు పాల్గొని కార్మికులకు కరపత్రాలను పంపిణీ చేశారు

## విజయవంతమైన రాష్ట్ర ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ ధర్నా




భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఏప్రిల్ 29/ అక్షరం న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ది 29 4 20 25 మంగళవారం రోజున హైదరాబాద్ లోని ఇందిరాపార్క్ ముందు ధర్నా చౌక్ లో ధర్నా నిర్వహించబడినది ఈ ధర్నాకు రాష్ట్రవ్యాప్తంగా విశ్రాంత ఉద్యోగులు హాజరై యారు హాజరు. పెన్షనర్లకు ఇవ్వవలసిన ఐదు డిఏలను వెంటనే ఇప్పించాలని పిఆర్సి తెప్పించి పిఆర్సి ఇవ్వాలని ప్రతి జిల్లాకు రెండు వెల్నెస్ సెంటర్లు ఏర్పాటు చేయాలని ,హెల్త్ కార్డులపై ఫ్రీ వైద్యం అందించాలని . మెడికల్ అలవెన్స్ 600 రూపాయలు కాకుండా రూ.3,000 రూపాయలు ఇవ్వాలని, తదితర కోర్కెల సాధనకు జరిగిన ధర్నాకు భద్రాచలం డివిజన్ నుండి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు చల్లగుండ్ల నాగేశ్వరరావు భద్రాచలం డివిజన్ అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో హైదరాబాదులో జరిగిన ధర్నాకు హాజరు అయ్యారు.ఈ ధర్నాలో దాదాపు భద్రాచలం ప్రాంతం నుండి 30 మంది పైగా హాజరయ్యారు. ధర్నాను జయప్రదం చేసిన శ్రీ మాదిరెడ్డి రామ్మోహనరావు ఎస్ ఐలయ్యజి సీత్య నాయక్ బి రాజు విష్ణు మొలకల బద్రీనాథ్. డి తిరుమలరావు , డి కృష్ణమూర్తి, వేణుగోపాల్ ,కే ప్రసాదరాజు, అంజయ్య , మంగపతి, సోమిరెడ్డి తదితరులు పాల్గొని జయప్రదం చేసినందుకు పేరుపేరునా ధన్యవాదాలు

## భద్రాచలం సమస్యలను పరిష్కరించాలి.....!

### సిపిఐ ఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కి వినతి పత్రం



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఏప్రిల్ 29/ అక్షరం న్యూస్ : సిపిఐ ఎం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా భద్రాచలం పట్టణ వ్యాప్తంగా నివాస ప్రాంతాలలో సిపిఐ ఎం పార్టీ శ్రేణులు నిర్వహించిన స్థానిక సమస్యల సర్వే లో వచ్చిన సమస్యలను పరిష్కరించాలని పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కి మంగళవారం వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి మాట్లాడుతూ పట్టణంలోని సుభాష్ నగర్ కాలనీ వద్ద నిర్మిస్తున్న కరకట్ట పనులు నత్తనడకన సాగుతుండడంతో రానున్న వర్షాకాలం వరద వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో కరకట్ట పునర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని కోరారు. పట్టణ వ్యాప్తంగా అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థ కారణంగా నివాస ప్రాంతాలలో మురుగునీరు చేరి దోమలు శరవిహారం చేస్తున్నాయని వెంటనే డ్రైనేజీ వ్యవస్థను బాగు చేయాలని కోరారు. భద్రాచలం కేంద్రంగానే ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించినప్పటికీ నేటికి భద్రాచలంలో ఇందిరమ్మ లబ్ధిదారుల వివరాలు అధికారులు బయటికి చెప్పడం లేదని ఇందిరమ్మ లబ్దిదారుల లిస్టుల పేర్లతో గందరగోళాలను సృష్టిస్తున్నారని కలెక్టర్ జోక్యం చేసుకొని అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యేలా కృషి చేయాలని కోరారు. సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానానికి అతి సమీపంలో చెత్త ఏయటంతో పాటు సాయంత్రం పూట దాన్ని తగలబెట్టడంతో రాష్ట్ర నలుమూలల నుండి వచ్చే యాత్రికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఒకటి రెండు మూడు వార్డు ప్రజలు ఆ చెత్తతో వచ్చే దుర్గంధం తో రోగాల పాలవుతున్నారని వెంటనే డంపింగ్ యార్డ్ ను అక్కడి నుండి తరలించాలని కోరారు. సిపిఐ ఎం బృందం ఇచ్చిన వినతి పత్రం పై స్పందించిన జిల్లా కలెక్టర్ వీలైనంత త్వరగా భద్రాచలం సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు సున్నం గంగా కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రం శెట్టి వెంకట రామారావు పారేల్లి సంతోష్ కుమార్ డి సీతాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అఖిలపక్షానికి రాకుండా ఎన్నికల ప్రచారానికా

**మోడీ తీరుపై మండిపడ్డ జైరామ్ రమేశ్**

న్యూఢిల్లీ,ఏప్రిల్29 అక్షరం న్యూస్ :

పహల్గాం ఉగ్రదాడిపై అఖిల పక్ష సమావేశానికి ప్రధాని మోడీ గైర్హాజరు కావడంపై కాంగ్రెస్ ఎంపి జైరాం రమేష్ మండిపడ్డారు. రాబోయే బీహార్ ఎన్నికల ప్రచారంలో పాల్గనేందుకు ప్రధాని మోడీకి సమయం ఉంది, కానీ అఖిలపక్ష సమావేశానికి హాజరయ్యేందుకు సమయం లేదని ఎద్దేవా చేశారు. బాధ్యత వహించాల్సి సమయంలో ప్రధాని మోడీ 'గాయబ్' అయ్యారని అంటూ ఆయన సోమవారం ఎక్స్‌లో పోస్ట్ చేశారు. పహల్గాం ఉగ్రదాడిపై ఏప్రిల్ 22న అఖిల పక్షం నిర్వహించాలని డిమాండ్ చేశామని అన్నారు. ప్రధాని విదేశీ పర్యటన నుండి తిరిగి వచ్చారు కానీ, బీహార్ ఎన్నికల ప్రచారానికి వెళ్లారని అన్నారు. ప్రధానికి బీహార్ ఎన్నికల పచారంలో ప్రసంగించేందుకు సమయం ఉంది కాని అఖిలపక్ష సమావేశంలో ప్రసంగించేందుకు సమయం లేదని అన్నారు. పార్లమెంట్ ప్రత్యేక సెషన్ నిర్వహించాలని, దీనిలో అంశంపై రాజకీయ ఎజెండా లేదని అన్నారు. మనమంతా ఐక్యంగా ఉన్నామని ప్రపంచానికి చూపించడానికి, ఐక్యంగా ఉండాల్సిన సమయమిదని అన్నారు. పహల్గాం ఉగ్రదాడిపై పార్లమెంట్ ప్రత్యేక సెషన్ నిర్వహించాలని కోరుతూ లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేలు సోమవారం ప్రధాని మోడీ లేఖ రాశారు. పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి ప్రతి భారతీయుడిని ఆగ్రహానికి గురిచేసింది. ఈ క్లిష్ట సమంయలో,. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా మనమంతా ఐక్యంగా ఉంటామని భారతదేశం చూపాల్సి వుందని లేఖలో పేర్కొన్నారు. ప్రతిపాదిత పార్లమెంట్ సెషన్ దాడిపై ఉమ్మడి వైఖరిని వ్యక్తీకరించడానికి ఒక వేదికగా ఉంటుందని, పరిస్థితిని ఎదుర్కొనే సమిష్టి సంకల్పాన్ని ప్రదర్శిస్తుందని ఖర్గే తన లేఖలో పేర్కొన్నారు. ఐక్యత, సంఘీభావంపపై ప్రతిపక్షాల నమ్మకాలు ఈతరుణంలో అత్యవసరమని గుర్తించారు.

# పెగాసస్ వ్యవహారంపై సుప్రీం సంచలన వ్యాఖ్యలు

- దేశ వ్యతిరేక శక్తుల కోసం ఉపయోగిస్తే తప్పేంటని ప్రశ్న
- పహల్గాం దాడులతో పరిస్థితి ఎలా ఉందో ఊహించుకోవచ్చు
- పెగాసస్‌పై విచారణ సందర్భంగా ధర్మాసనం వెల్లడి



న్యూఢిల్లీ,ఏప్రిల్29( అక్షరం న్యూస్ :

:దాదాపు నాలుగేళ్ల క్రితం దేశ రాజకీయాలను కుదిపేసిన పెగాసస్ వ్యవహారం పై సుప్రీం సంచలన వ్యాఖ్యలు చేసింది. దేశ వ్యతిరేక శక్తుల కోసం ఉపయోగిస్తే తప్పు లేదని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఈ స్పైవేర్‌ను వినియోగించి దేశంలోని పాత్రికేయులు, పౌరసమాజ ప్రముఖులపై నిఘా పెట్టారన్న ఆరోపణలపై సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. దీనిపై మంగళవారం విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. జాతీయ భద్రతా ప్రయోజనాల కోసం ఓ దేశం స్పైవేర్‌ను కలిగి ఉండటం తప్పులేదని కోర్టు స్పష్టంచేసింది. అయితే,అది ఎలా,ఎవరిపై ఉపయోగిం చారన్న దాని గురించి ఆలోచించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడింది. పెగాసస్ ఆరోపణలపై స్వతంత్ర దర్యాప్తు జరిపించాలని కోరుతూ దాఖలైన పిటిషన్లపై జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎన్.కోటీశ్వర్ సింగ్‌తో కూడిన ధర్మాసనం మంగళవారం విచారణ జరిపింది. ఈ సందర్భంగా పహల్గాం ఉగ్రదాడి ఘటనను పరోక్షంగా ప్రస్తావిస్తూ.. ప్రస్తుతం మన దేశం ఎలాంటి పరిస్థితిలో ఉందో అందరికీ తెలుసు. మనం అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని పేర్కొంది. ఇక, సాంకేతిక బృందం నివేదిక గురించి మాట్లాడుతూ.. దేశ భద్రత, సార్వభౌమత్వానికి సంబంధించిన నివేదికను బహిర్గతం చేయడం సరికాదు. ఒకవేళ ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న వ్యక్తులు దాని గురించి తెలుసుకోవాలనుకుంటే.. వారికి సమాచారం అందిస్తాం. అంతేగానీ.. వీధుల్లో చర్చించుకునే ఓ డాక్యుమెంట్‌గా ఈ నివేదిక మారకూడదని ధర్మాసనం స్పష్టం చేసింది. ఈసందర్భంగా పిటిషన్ తరఫున న్యాయవాది మాట్లాడుతూ.. పెగాసస్ స్పైవేర్‌ను ఉపయోగిస్తోందా? లేదా అన్న విషయాన్ని కేంద్రం స్పష్టంగా చెప్పాలని డిమాండ్ చేశారు. అంతేగాక, ఈ ఆరోపణలపై దర్యాప్తు జరిపి సాంకేతిక నిపుణుల బృందం నివేదిక కోసం సర్వోన్నత న్యాయస్థానం గతంలో ఆదేశించిందని, ఇప్పటివరకూ ఆ నివేదిక అందలేదని ధర్మాసనం దృష్టికి తెచ్చారు. దాన్ని వెంటనే బహిర్గతం చేయాలని కోరారు. దీనికి ధర్మాసనం బదులిస్తూ.. దేశం స్పైవేర్‌ను వినియోగిస్తే గనుక అందులో తప్పేముంది. అయితే, దాన్ని ఎవరిపైన ఉపయోగిస్తున్నారన్నదే ఇక్కడ ప్రశ్న. పౌర సమాజంపై కాకుండా.. దేశ వ్యతిరేక శక్తులపై దీన్ని వినియోగిస్తే గనుక అందులో ఏ తప్పు లేదు. దేశ భద్రత విషయంలో రాజీపడకూడదు. ఒకవేళ సామాన్య పౌరులపై ఉపయోగిస్తే గనుక దాని గురించి మేం దర్యాప్తు జరిపిస్తాం. ఉగ్రవాదులు గోప్యత హక్కును కోరకూడదు. అయితే, సామాన్య పౌరుల గోప్యతకు మేం తప్పకుండా రక్షణ కల్పిస్తామని స్పష్టంచేసింది. ఇజ్రాయెల్‌కు చెందిన ఎన్‌ఎస్‌వో గ్రూప్ అనే సంస్థ 'పెగాసస్' స్పైవేర్‌ని అభివృద్ధి చేసింది. నిఘా కార్యకలాపాల కోసం ఈ స్పైవేర్‌ను ఎన్‌ఎస్‌వో పలు ప్రభుత్వాలు, ప్రభుత్వ అధీనంలో పనిచేసే సంస్థలకు విక్రయిస్తుంటు-ంది. అయితే, ఈ పెగాసస్‌ను ఉపయోగించి పాత్రికేయులు, పౌరసమాజ ప్రముఖుల ఫోన్లను హ్యాక్ చేశారంటూ 2021లో ఓ అంతర్జాతీయ పత్రిక సంచలన కథనం ప్రచురించింది. భారత్ నుంచి 300 మంది ఫోన్లు హ్యాక్ అయినట్లు- పేర్కొంది. వీరిలో రాజకీయ ప్రముఖులు కూడా ఉన్నట్లు- తెలిపింది. దీంతో ఈ వివాదం దేశ రాజకీయాలను కుదిపేసింది. అనంతరం దీనిపై సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ క్రమంలోనే పెగాసస్‌పై విచారణకు ఆదేశించిన సుప్రీం.. ముగ్గురు సభ్యులతో స్వతంత్ర నిపుణుల కమిటీని నియమించింది. ఆ కమిటీ- నివేదిక రూపొందించింది.

# పాక్‌ను కోలుకోకుండా దెబ్బకొట్టాలి !

న్యూఢిల్లీ,ఏప్రిల్29(అక్షరం న్యూస్ :

ముల్లును ముల్లుతోనే తీయాలి. కుక్కకాటుకు చెప్పుదెబ్బ అన్నట్లుగా ఉండాలి. పాక్ ఏర్పడడమే మత ఛాందసవాందతో ఏర్పడింది. తాము భారత్‌ను చీల్చి ఏర్పడ్డామన్న జ్ఞానం వారిలో లేదు. అలాగే భారత్ భిక్షతో దేశంగా ఏర్పడ్డామన్న కృతజ్ఞత బంగ్లాదేశీయులకు లేదు. ఈ రెండు దేశాల్లో మిగిలిన అరకొర హిందువులను తన్ని తరిమేయడం..కశ్మీర్ సహా భారత్‌లో చిచ్చుపెట్టడం వీరి లక్ష్యంగా ఉంది. అది ఎప్పుడో రుజువయ్యింది. మనం శాంతి వచనాలు పలుకుతూ పోతే సమస్య పరిష్కారంకాదు. భారత్‌తో పెట్టుకుంటే అంతే సంగతులు అన్న విధంగా మన జవాబు ఉండాలి. రష్యా ఉక్రెయిన్‌పై దాడిచేసింది. ఇజ్రాయిల్ పాలస్తీనాపై దాడులు చేస్తూనే ఉంది. ఇలాంటి దెబ్బలు మనం కూడా కొట్టగలగాలి. నష్టం కలిగినా ఫర్వాలేదు. దేశాన్ని పటిష్టం చేసే క్రమంలో మనమంతా త్యాగాలకు సిద్ధపడాలి. ఈ దేశాన్ని వందలాది ఏళ్లుగా ఎందరో దాడులు చేసి ధ్వంసం చేశారు. మనలను బానిసలుగా మార్చారు. ఇవన్నీ మనకు గుణపాఠం కావాలి. ఇంకా దాడులను తట్టుకుంటూ పోదాం అన్న పద్దతి మాత్రం మంచిది కాదు. పహల్గాం దాడి జరిగి వారం రోజులు అవుతోంది. పాక్ నుంచి శిక్షణ పొందిన ముష్కరులే దాడికి కారణమని తేలింది. ముంబై దాడులు కావచ్చు..పుల్వామా దాడి కావచ్చు...పహల్గామ్ కావచ్చు.. అన్నీ పాక్ కుతంత్రాల వల్లనే జరిగిన ఘటనలు. అయినా దాయాది దేశానికి బుద్ధి రావడం లేదు. పహల్గాం దాడిలో పాల్గొన్న నలుగురు ఉగ్రవాదుల్లో ఒకడైన హషిమ్ మూసా పాక్ సైన్యంలో మాజీ పారా కమాండో అని దర్యాప్తులో తేలింది. దీనిని బట్టి పాక్ సైన్యంలో పనిచేసిన వారు ఆ తరవాత ఎలా ఉగ్రవాదులుగా మారుతున్నారో గమనించాలి. ప్రస్తుతం అతడు కరుడుగట్టిన టెర్రరిస్టుగా మారినట్లు దర్యాప్తు బృందాలు పేర్కొన్నాయి. పాక్‌కు చెందిన లష్కరే తోయిబాతో కలిసి అతడు పని చేస్తున్నట్లు వెల్లడించాయి. ఆ సంస్థ మాస్టర్ మైండ్లే అతడిని కశ్మీర్‌కు పంపినట్లు- పేర్కొన్నాయి. ఇప్పటికే భారత సైన్యం ఉగ్రవాదులకు అనుకూలంగా పని చేస్తున్నారన్న అనుమానంతో వందల మంది స్థానికులను అదుపులోకి తీసుకొంది. వీరిలో 15 మంది ఉగ్రవాద ఓవర్ గ్రౌండ్ వర్కర్స్, మూసాకు ఉన్న సైనిక నేపథ్యాన్ని ధ్రువీకరించారని అధికారులు వెల్లడించారు. అతడు పాక్ స్పెషల్ సర్వీస్ గ్రూప్ నుంచి లష్కరేలోకి సహాయకారిగా



వచ్చినట్లు తెలుస్తోందని సైన్యం ధృవీకరించింది. ఇంతకన్నా ఆధారాలు ఇక అవసరం లేదు. కాశ్మీర్‌లో 370 ఆర్టికల్ ఎత్తేసిన తరవాత అక్కడ శాంతి నెలకొనడమే గాకుండా స్థానికులకు ఉపాధి దక్కుతోంది. పర్యాటకం పెరిగింది. అక్కడి యువతలో కూడా మార్పు వచ్చింది. వారంతా జనజీవన స్రవంతిలో కలిసి పోతున్నారు. దీనిని విచ్ఛిన్నం చేసే పన్నాగమే ఉగ్రదాడి అని తేలింది. కశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఘటన అమాన వీయమైనదే కాదు.... మనిషన్నవాడు చేసే పని కాదు. ఇది కేవలం రాక్షస జాతి మాత్రమే చేస్తుంది. పాక్ పెంచి పోషిస్తున్న రాక్షసులు భారత్‌ను లక్ష్యంగా చేసుకుంటున్నారు. ఇందుకుమనం కూడా సన్నద్ధం కావాలి. మరణించిన వారి ఆత్మకు శాంతి జరగాలి. ఉగ్రమూకలను చీల్చి చెండాడం ద్వారా మన సత్తా చాటాలి. అలాగే కాశ్మీర్‌లో ఉంటూ...ఉగ్రమూకలను పెంచి పోషిస్తున్న కొందరు పాక్ సానుభూతిపరులను కూడా గుర్తించి కఠినంగా శిక్షించాలి. వారిని కూడా ఉగ్రదాడులకు బాధ్యులను చేయాలి. భూతల స్వర్గంగా భావిస్తున్న కశ్మీర్‌ను చూడాలని వెళ్లిన పర్యాటకులను హతమార్చిన ఘటనను ఇప్పటికీ భారతీయులు జీర్ణించుకోలేక పోతున్నారు. ఈ నరమేధాన్ని ప్రపంచ దేశాలు అన్నీ తీవ్రంగా నిరసించాయి. కేంద్ర ప్రభుత్వం ఇందుకు తగిన విధంగానే ప్రతిస్పందించింది. ఈ దుర్ఘటనకు కారణమైన ది రెసిస్టెన్స్ ఫ్రంట్ (టిఆర్‌ఎఫ్)ను, దానికి సహకారం అందించిన లష్కర్ ఎ తోయిబాను, దీనికి వెన్నుదన్నుగా ఉన్నదను

కుంటున్న పాకిస్థాన్‌ను లక్షంగా చేసుకొని తక్షణ చర్యలు చేపట్టింది. తక్షణమే రెండు దేశాల ద్వైపాక్షిక సంబంధాలను రద్దు చేయడం, నీటి ఒప్పందాలను వెనక్కు తీసుకోవడంతోపాటు ఇంకా అనేక చర్యలు చేపట్టింది. సరిహద్దులను మూసివేయడం కూడా వెంటనే అమలు చేశారు. అదే విధంగా దాడికి బాధ్యులైన వారి లక్షంగా గాలింపు ముమ్మరం చేశారు. ఇవన్నీ ఊహించినవే అయినా సరిపోవని గుర్తించాలి. ప్రజల్లో వస్తున్న తీవ్ర నిరసన కారణంగా దాడులకు తక్షణ చర్యలు ఉండాలి. ఇప్పటికే కాశ్మీర్‌లో వేలాదిమంది పౌరులు, సైనికులు నేలకొరిగారు. వేలాదిమందిని హత్యలు చేశాలరు. లక్షల మందిని మత మార్పిళ్లు చేశారు. ఇవన్నీ గమనించిన తరవాతనే కేంద్రం 2019లో 370 ఆర్టికల్ రద్దు చేసి కశ్మీర్ స్వయం ప్రతిపత్తిని ఎత్తేసింది. దీంతో సాధారణస్థితికి వచ్చి కాశ్మీర్ పర్యాటకంగా మళ్లీ చిగురించింది. దీనిని జీర్ణించుకోలేని పాక్ పాపాల భైరవులు దాడులకు తెగించారు. ఈ క్రమంలో అసవరమైతే యుద్ధం దాకా కూడా భారత ప్రభుత్వం వెళ్లవచ్చునని పరిశీలకులు భావిస్తున్నారు. ఈ క్రమంలో ఇక పాక్‌ను ఎంతమాత్రం నమ్మరాదు. పాముకు పాలుపోసి పెంచినట్లుగా మన గత పాలకులు పాక్ పాలకులకు చేయూతను ఇచ్చారు. అందువల్ల మనం ఎంతమాత్రం ఉపేక్షించరాదు. కష్టమైనా, నష్టమైనా దేశాన్ని ఏకతాటిపైకి తీసుకుని రావాలి. రాజకీయపార్టీలు కూడా విభేదాలు పక్కన పెట్టి పాక్‌కు గుణపాఠం చెప్పే ప్రయత్నాలకు బేషరతు మద్దతు పలకాలి. అలాగే పాక్ ఉనికినే ప్రశ్నార్థకం చేసేలా ప్రతీకార చర్యలు ఉండాలి. అప్పుడే భారత్‌కు శాంతి. గత కొన్నేళ్లుగా మరణించిన వారి ఆత్మలకు శాంతి చేకూరుతుంది.

# నలుగురు ముష్కరుల్లో ఒకడి గుర్తింపు

- షహిమ్ మూసా పారా కమెండాగా గుర్తింపు
- లష్కరే తోయిబాతో చేతులు కలిపి దాడికికుట్ర
- మిర్ని దాడులు జరగకుండా అప్రమత్తం అయిన సైన్యం

న్యూఢిల్లీ,ఏప్రిల్29 అక్షరం న్యూస్ :

పహల్గాం దాడిలో పాల్గొన్న నలుగురు ఉగ్రవాదుల్లో ఒకడైన హషిమ్ మూసా పాక్ సైన్యంలో మాజీ పారా కమాండో అని దర్యాప్తులో తేలింది. దీంతో పాక్ సైన్యం కనుసన్నల్లోనే దాడులు జరుగుతున్నాయని రుజువయ్యింది. ప్రస్తుతం అతడు కరుడుగట్టిన టెర్రరిస్టుగా మారినట్లు దర్యాప్తు బృందాలు పేర్కొన్నాయి. పాక్‌కు చెందిన లష్కరే తోయిబాతో కలిసి అతడు పని చేస్తున్నట్లు వెల్లడిం చాయి. ఆ సంస్థ మాస్టర్ మైండ్లే అతడిని కశ్మీర్‌కు పంపినట్లు పేర్కొన్నాయి. ఉగ్రవాదులకు అనుకూలంగా పని చేస్తున్నారన్న అనుమానంతో వందల మంది స్థానికులను ఇప్పటికే భారత సైన్యం అదుపులోకి తీసుకొంది. వీరిలో 15 మంది ఉగ్రవాద ఓవర్ గ్రౌండ్ వర్కర్స్, మూసాకు ఉన్న సైనిక నేపథ్యాన్ని ధ్రువీక రించారని అధికారులు వెల్లడించారు. దీనిని బట్టి పాక్ కుతంత్రాలను గమనించవచ్చు. అతడు పాక్ స్పెషల్ సర్వీస్ గ్రూప్ నుంచి లష్కరేలోకి సహాయకారిగా వచ్చినట్లు తెలుస్తోందని దర్యాప్తు బృందానికి చెందిన ఓ అధికారి పత్రికలకు వెల్లడించారు. ఈనేపథ్యంలో ఉగ్రవాదులకు, పాక్ సైన్యానికి మధ్య ఉన్న సంబంధాలను ఇది తెలియజేస్తోందన్నారు. పాక్ పారా కమాండోలు అత్యాధునిక శిక్షణ పొందుతున్నారు. వీరు సంప్రదా యేతర యుద్ధతంత్రం, కోవర్ట్ ఆపరేషన్లలో దిట్టలు. శిక్షణలో వీరిని మానసికంగా.. శారీరకంగా బలోపేతం చేస్తారు. దీంతోపాటు- యుద్ధరంగంలో ఎత్తుగడలు కూడా నేర్పిస్తారు. వీరు అత్యాధునిక ఆయుధాల వినియోగంలోను, నేరుగా చేతులతో పోరాడటంలోను నిపుణులు. ఈ దాడిలో పాల్గొన్న వారిలో కొందరు గతంలో గగన్‌నగర్, గదర్‌బాల్ అడవుల్లో ఆరుగురు స్థానికేతరులు, ఒక డాక్టర్‌ను, ఇద్దరు సైనిక పోర్టర్లను



హత్య చేసిన ఘటనల్లో పాల్గొన్నారు. మూసా మాత్రం ఈ మూడు దాడుల్లోను పాల్గొన్నాడు. ఇక జునైద్‌భట్, అర్బాజ్ మిర్ కూడా పాక్‌లో శిక్షణ పొందినట్లు- గుర్తించారు. పహల్గాంకు చేరుకునేందుకు దాదాపు 22 గంటల పాటు టెక్కింగ్ చేసినట్లు దర్యాప్తులో తేలిందని సంబంధిత వర్గాలు తెలిపాయి. తమ ప్రణాళికను అమలుచేసేందుకు కోకెర్నాగ్ అడవుల నుంచి బైసరన్ లోయ వరకు కాలి నడకన వచ్చినట్లు తెలుస్తోంది. ఈ విషయమే ఉగ్రమూకకు సైనిక శిక్షణ లభించిన అంశాన్ని తెలియ జేస్తోంది. ఇప్పటికే ఈ మూకను భారత సైన్యం వేటాడుతోంది. నాలుగుసార్లు త్రుటిలో వారు భద్రతా దళాల నుంచి తప్పించ్చుకొన్నారు. మరికొన్ని రోజుల్లో దొరకవచ్చని అధికారులు చెబుతున్నారు. ఈక్రమంలో వారిని కనుగొనేందుకు అడవుల్లో గాలిస్తున్నారు. పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడి తర్వాత భారత భద్రతా బలగాలు అప్రమత్త మయ్యాయి. ముష్కరులను పట్టుకునేందుకు గాలింపు చర్యలను ముమ్మరం చేశాయి. పహల్గామ్ ఉగ్రదాడిపై జాతీయ దర్యాప్తు సంస్థ ఎన్‌ఐఎ దర్యాప్తు చేస్తోంది. ఈ ఘటనకు సంబంధించిన పలు వీడియోలు, సమాచారం అందడంతో వాటి ఆధారంగా.. ఉగ్రవాదులను గుర్తించడానికి విచారణను వేగవంతం చేసింది. ఇందులోభాగంగా ఉగ్రదాడి ప్రదేశంలో సీన్ రీక్రియేట్ చేస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఆ సమయంలో ఉన్న పర్యాటకులు, స్థానిక ప్రజలను ప్రశ్నిస్తున్నారు. అక్కడ వారు తీసుకున్న ఫొటోలు, వీడియోలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామని చెప్పారు. ఈక్రమంలో కశ్మీర్‌లో మరిన్ని ఉగ్ర దాడులు జరిగే అవకాశం ఉందని ఇంటెలిజెన్స్ వర్గాలు హెచ్చరించాయి. పహల్గాం దాడి అనంతరం కశ్మీరీ లోయలో స్లీపర్‌సెల్స్ యాక్టివేట్ అయినట్లు తెలిపాయి. పహల్గాం ఉగ్రదాడి తర్వాత జమ్మూకశ్మీర్‌లో ఉన్న ఉగ్రవాదుల ఇళ్లను సైన్యం పేల్చేస్తుండడంతో దానికి ప్రతీకారంగా వారు పెద్దఎత్తున దాడులకు ప్రణాళికలు రచిస్తున్నట్లు- తమకు సమాచారం అందిందని నిఘా వర్గాలు పేర్కొన్నాయి. స్థానిక ప్రజలు, పర్యాటకులు అప్రమత్తంగా ఉండాలని..ఎవరైనా అనుమానాస్పదం గా కనిపిస్తే భద్రతా బలగాలకు సమాచారం ఇవ్వాలని సూచించాయి. దీంతో ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా కశ్మీర్ వ్యాప్తంగా ఉన్న మొత్తం 87 టూరిస్టు కేంద్రాల్లో 48 కేంద్రాలను మూసివేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. కశ్మీర్‌లోని ప్రధాన ప్రదేశాలు గుల్మార్గ్, సోనామార్గ్ దాల్ లేక్ ప్రాంతాలతో సహా పలు సున్నితమైన పర్యాటక ప్రదేశాల్లో భద్రతా దళాలు, స్థానిక పోలీసులు ప్రత్యేక బృందాలను మోహరించాయి. ఏప్రిల్ 22న పహల్గాం సమీప బైసరన్ లోయలో ఉగ్రవాదులు భీకర దాడికి పాల్పడిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో 26 మంది ప్రాణాలు కోల్పోగా.. పదుల సంఖ్యలో గాయపడ్డారు. దీంతో అక్కడినుంచి పర్యాటకులను ప్రత్యేక విమానాల్లో తరలించి.. ఉగ్రవాదుల కోసం భద్రతా బలగాలు ముమ్మర గాలింపు చర్యలు చేపట్టాయి. ప్రస్తుతం మళ్లీ పర్యాటకులు కశ్మీర్‌కు వస్తున్న నేపథ్యంలో నిఘా వర్గాలు తాజా హెచ్చరికలు చేశాయి.

# చిత్రదర్శకురాలుకు అరుదైన గౌరవం

**ఫిల్మ్ ఫెస్టివల్ జ్యూరీలో కపాడియాకు చోటు**



భారతీయ చలనచిత్ర దర్శకురాలు పాయల్ కపాడియాకి అరుదైన గౌరవం లభించింది. ప్రతిష్టాత్మక కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ 2025 జ్యూరీలో పాయల్ చోటు దక్కించుకున్నారు. గతేడాది పాయల్ దర్శకత్వంలో వచ్చిన 'ఆల్ వి ఇమాజిన్ యాజ్ లైట్స అనే చిత్రం కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో గ్రాండ్ పిక్స్ అవార్డు గెలుచుకున్న విషయం తెలిసిందే. ముంబై, కొంకణ్ బ్యాక్‌డ్రాప్‌లో ఈ చిత్రం మహిళా స్నేహం, ప్రేమ ఆకాంక్షల గురించి రూపొందించబడింది. ఈ సినిమా విడుదలై ప్రశంసలు అందుకోవడమే కాకుండా.. 30 సంవత్సరాల తర్వాత కేన్స్ ఫెస్టివల్‌లో నిలిచిన మొదటి భారతీయ చిత్రంగా చరిత్ర సృష్టించింది. అయితే తాజాగా పాయల్ కపాడియా జ్యూరీ మెంబర్‌గా చోటు దక్కించుకుంది. ఈ వేడుకలో ఫిల్మ్ ఫెస్టివల్ జ్యూరీ అధ్యక్షురా లిగా ఫ్రెంచ్ నటి జూలియెట్ బినోష్ వ్యవహరించనుం డగా.. జ్యూరీలో పాయల్‌తో పాటు హాలీవుడ్ నటి హాలీ బెర్రీ, ఇటాలియన్ నటి ఆల్బా రోర్‌వాచర్, కొరియన్ దర్శకుడు హాంగ్ సాంగ్సూ, కాంగోలీస్ దర్శకుడు డైయెడో హమాడి, మెక్సికన్ దర్శకుడు కార్లోస్ రేగాడాస్, ఫ్రెంచ్-మొరాకన్ రచయిత్రి లీలా స్లిమాని కూడా సభ్యులుగా చోటు దక్కించుకున్నారు. గతేడాది దర్శకురాలిగా ఎంట్రీ ఇచ్చిన పాయల్ ఈసారి జ్యూరీ సభ్యురాలిగా కేన్స్‌లో భారతీయ సినిమాకు ప్రాతినిధ్యం వహించనుంది. ఈ చలనచిత్రోత్సవం మే 13 నుంచి 24 వరకు ఫ్రాన్స్‌లోని కేన్స్‌లో జరగనుంది.

## కోల్‌కతా నైట్‌రైడర్స్ గెలుపు

- 14 పరుగుల తేడాతో ఢిల్లీ క్యాపిటల్స్ ఓటమి
- రాణించిన నరైన్, వరుణ్ చక్రవర్తి
- నేడు చెన్నైతో పంజాబ్ అమీతుమీ



ఢిల్లీ, ఏప్రిల్ 29: ఐపీఎల్ 18వ సీజన్‌లో కోల్‌కతా నైట్‌రైడర్స్ నాలుగో విజయాన్ని అందుకుంది. మంగళవారం ఢిల్లీ వేదికగా జరిగిన మ్యాచ్‌లో కోల్‌కతా 14 పరుగుల తేడాతో ఢిల్లీ క్యాపిటల్స్‌పై విజయాన్ని నమోదు చేసుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన కోల్‌కతా నైట్‌రైడర్స్ 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 204 పరుగులు చేసింది. అంగ్‌క్రిష్ రఘువంశీ (44) టాప్ స్కోరర్‌గా నిలవగా.. రింకూ సింగ్ (36), రహానే (26), గుర్బాజ్ (26) తలా కొన్ని పరుగులు సాధించారు. ఢిల్లీ బౌలర్లలో మిచెల్ స్టార్క్ 3 వికెట్లు తీయగా.. విప్రజ్ నిగమ్, అక్షర్ పటేల్ చెరో 2 వికెట్లు పడగొట్టారు. అనంతరం ఛేదనకు దిగిన ఢిల్లీ క్యాపిటల్స్ 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 190 పరుగులు చేసి ఓటమిపాలైంది. డుప్లెసిస్ (62) అర్ధసెంచరీ చేయగా.. అక్షర్ (43) పర్వాలేదనిపించాడు. వరుస విరామాల్లో వికెట్లు పడడంతో ఢిల్లీ ఓటమి దిశగా పయనించింది. కోల్‌కతా బౌలర్లలో సునీల్ నరైన్ 3 వికెట్లు పడగొట్టాడు. ఢిల్లీకి 10 మ్యాచ్‌ల్లో ఇది నాలుగో ఓటమి కాగా.. కోల్‌కతాకు నాలుగో విజయం కావడం గమనార్హం. నేడు జరగనున్న మ్యాచ్‌లో చెన్నైతో పంజాబ్ అమీతుమీ తేల్చుకోనుంది.



స్కోర్ల వివరాలు:
కోల్‌కతా నైట్‌రైడర్స్: 20 ఓవర్లలో 204/9 (అంగ్‌క్రిష్ రఘువంశీ 44, రింకూ సింగ్ 36బీ మిచెల్ స్టార్క్ 3/43),
ఢిల్లీ క్యాపిటల్స్: 20 ఓవర్లలో 190/9 (ఫాఫ్ డుప్లెసిస్ 62, అక్షర్ పటేల్ 43బీ సునీల్ నరైన్ 3/29).

# చిత్రోదయం

# హిట్-3తో వస్తున్న నాని



హ్యాట్రిక్ హిట్స్‌తో మంచి జోష్ మీదున్నాడు నాని. దసరా, సరిపోదా శనివారంతో హండ్రెడ్ క్రోర్ హీరోగా ఛేంజయిన న్యాచురల్ స్టార్ నుండి వస్తోన్న చిత్రం హిట్ 3. ఇప్పటి వరకు నాని కెరీర్‌లోనే మోస్ట్ వయెలెంట్ పిక్చర్‌గా రాబోతుంది. మే 1న థియేటర్లలోకి వచ్చేస్తున్నాడు అర్జున్ సర్కార్. ఇప్పటి వరకు ఈ సిరీస్ నుండి వచ్చిన టూఫిల్మ్స్ మంచి హిట్ కొట్టడంతో పాటు నాని హీరో కావడంతో హిట్ 3పై భారీ అంచనాలున్నాయి. అయితే హిట్ 3కి టఫ్ కాంపిటీషన్ ఇచ్చేందుకు హాలీవుడ్ తో పాటు కోలీవుడ్ చిత్రాలు వచ్చేస్తున్నాయి. సంక్రాంతి సీజన్ తర్వాత ఇప్పటి వరకు డ్రై సీజన్ నడిచింది. కొన్ని అడపా దడపా చిత్రాలు కొన్ని డబ్బింగ్ మూవీస్ సందడి చేశాయి. ఏప్రిల్ మొత్తం బాక్సాఫీస్ డల్ అయ్యింది. ఇప్పుడు మేలో వచ్చే సినిమాలపైనే హోప్స్. మేడేన వచ్చేస్తున్నాడు నాని. ఇదే సినిమాను పాన్ ఇండియా భాషల్లో డబ్ చేసి రిలీజ్ చేస్తున్నారు. అయితే సౌత్, నార్త్ బెల్టులో హిట్ 3తో కొన్ని సినిమాలు పోటీపడుతున్నాయి. ముందుగా సూర్య.. హిట్ 3కి పోటీగా రెట్రోను మల్టీ లాంగ్వేజ్‌లో సినిమాను దింపుతున్నాడు. అలాగే టూరిస్ట్ ఫ్యామిలీ తమిళనాడులో రెట్రోతో పాటు హిట్ 3కి పోటీగా రాబోతుంది. హిందీ బెల్ట్‌లో చూస్తే సీనియర్లు అజయ్ దేవగన్ 2018లో వచ్చిన సక్సెస్ ఫుల్ మూవీ రైడ్‌కు సీక్వెల్‌గా రైడ్ 2 మే 1న రిలీజ్ చేస్తున్నాడు. సంజయ్ దత్ ది భూత్నీ కూడా అదే రోజు భయపెట్టేందుకు వస్తోంది. ఈ సినిమాలకే పిచ్చ కాంపిటీషన్ ఉంటే హాలీవుడ్ నుండి థండర్ బోల్ట్స్ వివిధ భాషల్లో రిలీజౌతుంది. ఇంత టఫ్ కాంపిటీషన్ ఉన్నప్పటికీ.. డేర్ చేసి వస్తున్నాడు నాని. ఇప్పటికే విపరీతమైన ప్రమోషన్లను చేసిన న్యాచురల్ స్టార్. వీటికి తోడు ఐపీఎల్ ఉండనే ఉంది. మరీ ఇన్ని అవరోధాలను దాటుకుని నాని హిట్3 ఎలాంటి హిట్ కొడతాడో చూడాలి.

## గురునానక్ పాత్రలో అమీర్ ఖాన్ పోస్టర్

**అది నకిలీదంటూ టీమ్ స్పష్టీకరణ**

బాలీవుడ్ మిస్టర్ ఫర్‌ఫెక్ట్ అమీర్ ఖాన్.. సిక్కు మతస్థుల దైవం అయిన గురునానక్ బయోపిక్ చేస్తున్నట్లు అతడి రూపంలో ఉన్న ఒక పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.. తాజాగా ఈ వార్తలపై అమీర్ ఖాన్ టీమ్ స్పందించింది. ఆ పోస్టర్ పూర్తిగా నకిలీదని, అది కృత్రిమ మేధస్సు ద్వారా సృష్టించిన పోస్టరని టీమ్ చెప్పుకొచ్చింది. ఈ విషయంపై అమీర్ ఖాన్ టీం స్పందిస్తూ.. గురునానక్‌గా అమీర్ ఖాన్‌ను చూపిస్తున్న పోస్టర్ పూర్తిగా నకిలీది. దానిని ఎఐ ద్వారా తయారు చేశారు. అమీర్ ఖాన్‌కు అలాంటి ప్రాజెక్ట్‌తో ఎలాంటి సంబంధం లేదు. ఆయన గురునానక్‌ను ఎంతో గౌరవిస్తారు. ఎలాంటి అగౌరవకరమైన చర్యలకు ఆయన మద్దతు ఇవ్వరు. దయచేసి ఇలాంటి నకిలీ వార్తలను నమ్మవద్దని పేర్కొన్నారు.
ఈ పోస్టర్‌ను ఒక నకిలీ యూట్యూబ్ ఛానెల్ ద్వారా వ్యాప్తి చేయడంతో సిక్కు సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఈ ఘటనపై శిరోమణి గురుద్వారా ప్రబంధక్ కమిటీకి కూడా ఫిర్యాదు అందింది. ఇది మత సామరస్యాన్ని దెబ్బతీసేందుకు జరిగిన ఉద్దేశపూర్వక ప్రయత్నంగా ఉందని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. అంతేకాకుండా, అమీర్ ఖాన్ ప్రొడక్షన్స్ ఈ మోసాన్ని వెంటనే బహిరంగంగా ఖండించాలని, తమకు దీనితో ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేయాలని డిమాండ్ చేసింది.

# క్రీడోదయం

## మహిళల ట్రై సిరీస్ లో భారత్ వరుసగా రెండో విజయం

మహిళల ట్రై సిరీస్?లో భారత్ వరుసగా రెండో విజయం నమోదు చేసింది. మంగళవారం సౌతాఫ్రికాతో జరిగిన మ్యాచ్?లో టీమ్‌ఇండియా 15 పరుగుల తేడాతో నెగ్గింది. భారత్ నిర్దేశించిన 277 పరుగుల ఛేదనలో సౌతాఫ్రికా 49.2 ఓవర్లలో 261 పరుగులకు ఆలౌటైంది. తంజీమ్ బ్రిట్స్ (101) సెంచరీ వృథా అయ్యింది. టీమ్‌ఇండియా బౌలర్లలో స్నేహ్ రానా 5 వికెట్లతో సఫారీ జట్టును శాసించింది. అరుంధతి, చరని, దీప్తి శర్మ, తలో 1 వికెట్ దక్కించుకున్నారు. ఛేదనను సౌతాఫ్రికా ఘనంగా ఆరంభించింది. ఓపెనర్లు లారా (43), తంజీమ్ (109) తొలి వికెట్?కు 140 పరుగులు జోడించారు. ఈ దశలో ఆశల్లేని స్థితిలోంచి భారత్ బౌన్స్ బ్యాక్ అయ్యింది. లారాను దీప్తి శర్మ పెవిలియన్ చేర్చి టీమ్‌ఇండియాకు తొలి బ్రేక్ ఇచ్చింది. ఆ తర్వాత స్నేహ్ రానా సౌతాఫ్రికాను బ్యాటింగ్?ను కుప్ప కూల్చింది. ఏకంగా ఐదు వికెట్లు దక్కించుకుంది. భారీ భాగస్వామ్యాలు నెలకొల్పకుండా చూసుకున్న బౌలర్లు క్రమం తప్పకుండా వికెట్లు పడగొట్టి భారత్?కు సంచలన విజయం అందించారు. అంతకుముందు బ్యాటింగ్ చేసిన భారత్ 50 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 276 పరుగులు చేసింది. ఓపెనర్ ప్రతీకా రావల్ (78) ఫామ్ కొనసాగిస్తూ మరో హాఫ్ సెంచరీ చేసింది. హర్మన్ ప్రీత్ (41), జెమీమా (41), స్మృతి మంధాన (36), హర్లీన్ (29), రిచా ఘోష్ (24) రాణించారు. సౌతాఫ్రికా బౌలర్లలో మ్లాబా 2, ఖానా, క్లాస్, డి క్లెర్క్, అన్నెరీ తలో 1 వికెట్ దక్కించుకున్నారు. ఈ సిరీస్?లో టీమ్‌ఇండియా ఆడిన రెండు మ్యాచ్?ల్లోనూ నెగ్గింది. తాజా విజయంతో భారత్ పట్టికలో 4 పాయింట్లతో టాప్?లో ఉంది. తదుపరి మ్యాచ్? మే 04న శ్రీలంకతో తలపడాల్సి ఉంది.



## పృథ్వీషా ఐకాన్ ప్లేయర్‌గా ఎంపిక

పృథ్వీషా.. ఒకప్పుడు టీమిండియా రైజింగ్ స్టార్‌గా పరిగణించబడ్డాడు. రాబోయే రోజుల్లో పృథ్వీషా భారత జట్టుకు కీలక బ్యాటర్ అవుతాడని.. భారత జట్టుకు కూడా నాయకత్వం వహిస్తాడని భావించారు. కానీ పేలవమైన ఫామ్, ఫిట్‌నెస్ పృథ్వీని వెనక్కి లాగేశాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025లో పృథ్వీ షాను ఏ ఫ్రాంచైజీ కూడా కొనుగోలు చేయలేదు. కానీ ఇప్పుడు మరో లీగ్ పృథ్వీ షాకు మద్దతు ఇచ్చింది. ఆ లీగ్ అతడిని ఏకంగా ఐకాన్ ప్లేయర్‌గా మార్చింది. ప్రస్తుతం దేశంలో ఐపీఎల్ తరహాలో ప్రతి రాష్ట్రం టీ20 లీగ్‌లను నిర్వహిస్తున్నాయి. ముంబై క్రికెట్ అసోసియేషన్ కూడా ఒక టీ20 లీగ్ ను నిర్వహిస్తోంది. దీన్ని ముంబై టీ20 లీగ్ అని పిలుస్తారు. ఈ లీగ్ మూడో సీజన్ ప్రస్తుతం ఐపీఎల్ సీజన్ తర్వాత ప్రారంభమవుతుంది. పృథ్వీషా ఈ లీగ్ ఐకాన్ ప్లేయర్‌గా ఎంపికయ్యాడు. ముంబై టీ20 లీగ్‌లో మొత్తం 8 మంది ఆటగాళ్లను ఐకాన్ ప్లేయర్లుగా ఎంపిక చేశారు. ఇందులో పృథ్వీషాతో పాటు సూర్యకుమార్ యాదవ్, శ్రేయస్ అయ్యర్, అజింక్యా రహానే, సర్ఫరాజ్ ఖాన్, శార్దూల్ ఠాకూర్, శివమ్ దూబే, తుషార్ దేశ్ పాండే పేర్లు ఉన్నాయి. ఈ లీగ్‌లో 8 ఫ్రాంచైజీలు ఉన్నాయి. ప్రతి ఫ్రాంచైజీ తన కోసం ఒక ఐకాన్ ఆటగాడిని ఎంచుకుంటుంది. ఈ లీగ్ వేలం తేదీలను ముంబై క్రికెట్ అసోసియేషన్ త్వరలో ప్రకటించనుంది. ఈ లీగ్ ఆరు సంవత్సరాల తర్వాత తిరిగి వస్తోంది. ఇది మూడో సీజన్ కావడం గమనార్హం. లీగ్ చివరి సీజన్ కొవిడ్ కంటే ముందే జరిగింది. ఈ లీగ్‌లో చాలా మంది కళ్లు పృథ్వీషా పైనే ఉంటాయి. పృథ్వీషా టీమిండియాలోకి తిరిగి రావాలని కోరుకుంటున్నాడు. ఈ లీగ్ పృథ్వీషాకు తన కెరీర్ ప్రారంభ రోజుల్లో కనిపించిన ప్రతిభ ఇంకా ఉందని నిరూపించుకోవడానికి అవకాశం ఇస్తుంది. పృథ్వీషాకు టీమిండియాలోకి తిరిగి రావాలంటే అంత సులభమేమీ కాదు. కానీ అతడికి ఇంకా తలుపులు పూర్తిగా మూసుకుపోలేదు. కానీ పృథ్వీషా తిరిగి రావాలంటే అసాధారణంగా రాణించాల్సి ఉంటుంది. అప్పుడే మళ్లీ టీమిండియాలోకి వచ్చే అవకాశాలు ఉంటాయి.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609

## మే 1న రాజీవ్ యువ వికాస దరఖాస్తుల పరిశీలన ముగింపు

**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 29 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పరిశీలన బుధవారంతో ముగిసిపోనున్నది. బుధవారం పలు బ్యాంకు శాఖలు పాల్గొనబోతున్న నేపథ్యంలో అభ్యర్థుల సంఖ్యకు అనుగుణంగా అదనపు కౌంటర్లు ఏర్పాటు చేసేందుకు నగర పాలక అధికారులు ఏర్పాట్లు చేశారు . తెలంగాణ గ్రామీణ బ్యాంక్ (గోదావరిఖని శాఖ, మేడిపల్లి చౌరస్తా శాఖ), బ్యాంక్ ఆఫ్ ఇండియా ( జ్యోతి నగర్ శాఖ), హెచ్ డి ఎఫ్ సి (రామగుండం శాఖ, గోదావరి ఖని శాఖ) ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ , ఇండియన్ బ్యాంక్, ఐ సి ఐ సి సి బ్యాంక్, కె డి సి సి , యాక్సిస్ బ్యాంక్ తో పాటు మిగిలిపోయిన అన్ని ఇతర బ్యాంకు శాఖల అధికారులు ఈ ధరఖాస్తుల పరిశీలనా కార్యక్రమంలో పాలుపంచుకొనున్నారు. అభ్యర్థులు ఒరిజినల్ పాన్ , బ్యాంక్ పాస్ బుక్ , ఆధార్, ఆహార భద్రత కార్డు/ఆదాయ దృవీకరణ పత్రం, కుల దృవీకరణ పత్రాలతో రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించే ధరఖాస్తుల పరిశీలన కార్యక్రమంలో హాజరు కావాలని అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు), కమీషనర్(ఎఫ్ ఎ సి ) జె.అరుణ శ్రీ ఒక ప్రకటన లో కోరారు

# వేదనలోనూ వీడని వితరణ

## కుమారుని స్మృతిలో అన్నదానం చేసిన కుటుంబం



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 29 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

ఇటీవల రోడ్డు ప్రమాదంలో అసువులుబాసిన సిరిపురం వంశీ జయంతి సందర్భంగా తల్లి తండ్రులు సిరిపురం శ్రీనివాస్-మమత దంపతులు మంగళవారం స్థానిక అమ్మ పరివార్ ఆశ్రమంలో అన్నదాన కార్యకమాన్ని నిర్వహించారు. వంశీ చిత్రపటానికి నివాళులర్పించి కేక్ కట్ చేసి పిల్లలకు పంచారు. గోదావరి కళా సంఘాల సమాఖ్య ఆఫీస్ బాయ్, నిరుపేద యువకుడు సంపత్ కు వంశీ జ్ఞాపకార్థం కొత్త బట్టలు పెట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రయోజకుడై చేతికి అంది వచ్చిన చెట్టంత కొడుకును ప్రమాదరూపంలో కోల్పోవడం మనసును కలచివేస్తోందని, ఆ పుట్టెడు దుఃఖంలోనూ సమాజహితం కోసం కుమారుడి జ్ఞాపకాల్లో నిరుపేదలకు అన్నదాన వితరణ చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు బుచ్చమ్మ, సూర్య, పద్మ, కుమారస్వామి, సరస్వతి, కార్తీక్, బిట్టు, సాన్యా, కళాకారులు కనకం రమణయ్య, మేజిక్ రాజా, మాదరి వాసు, సోగాల వెంకటి, కాశిపాక రాజమౌళి, బోడకుంట వెంకట్రాజం, చంద్రపాల్, అట్ల జగ్గయ్య, డాక్టర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి ని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ కొయ శ్రీ హర్ష



**ంపెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్-29 అక్షరం న్యూస్**

పెద్దపెల్లి జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తిగా వచ్చిన జస్టిస్ సునీతా కుంచాల ను మంగళవారం జిల్లా కోర్టు లో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి పుష్పగుచ్ఛం అందించి మర్యాద పూర్వకంగా కలిశారు.

# మే-డే ను కార్మిక హక్కుల దీక్ష దినంగా పాటించండి!

## అడ్డా కూలీలందరికీ లేబర్ కార్డులు ఇవ్వాలి:సిఐటియు డిమాండ్



**జ్యోతి నగర్ ఎన్ టి పి సి ఏప్రిల్ 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

139వ మే డే ను "కార్మిక హక్కుల దీక్ష దినం మేడే" కరపత్రాన్ని మంగళవారం ఎన్టిపిసి మేడిపల్లి సెంటర్ లోని లేబర్ అడ్డలో సిఐటియు ఎన్టిపిసి రామగుండం ఏరియా కమిటీ తరఫున కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బిక్షపతి, ఎన్టీపీసీ రామగుండం ఏరియా కమిటీ కన్వీనర్ గీట్ల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఈసారి మే డే ను కార్మిక హక్కుల సాధన కోసం జరిగే పోరాట దీక్ష దినంగా జరుపుకోవాలి. బిజెపి నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చి మేడే హక్కు అయినా 8 గంటల పని దినంను 12 గంటలకు మార్చి మేడే త్యాగాలను కాలరాస్తున్నది. వెల్ఫేర్ పథకాలకు తిలోదకాలు ఇవ్వడం, కార్మికులను యజమానులకు కట్టు బానిసలుగా మార్చే విధంగా తయారు చేస్తున్నది. దానికి వ్యతిరేకంగా జరిగే మే 20 సమ్మెను జయప్రదం చేయాలన్నారు. అడ్డ మీద కూలీలకు ఎలాంటి రక్షణ లేని ఈ కార్మికులకు సంక్షేమ పథకాలు వర్తించటం లేదు. కాబట్టి లేబర్ అధికారులు అడ్డాల మీది సర్వేలు చేసి కార్మికులను చైతన్యపరిచి, ఈ శ్రమ లేబర్ కార్డు ని అందరికీ వచ్చేలాగా ప్రత్యేక కార్యక్రమం చేపట్టి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అర్హులైన పేదలకి ఇంటి స్థలం ఇచ్చి ఇల్లు నిర్మించుకోవడానికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని అలాగే లేబర్ వేచి ఉండడానికి అడ్డలో షెడ్డు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది మే 1న జరిగే మేడే కార్యక్రమంలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ బిక్షపతి ఎన్టిపిసి రామగుండం ఏరియా కన్వీనర్ గీట్ల లక్ష్మారెడ్డి నాయకులు కనకయ్య వెంకటేష్ రాధా అధిక సంఖ్యలో అడ్డ కూలీలు పాల్గొన్నారు.

## పాకిస్తాన్ ఓ తీవ్రవాద కేంద్రం

# గుణపాఠం చెప్పాల్సిందే






**సుల్తానాబాద్, అక్షరం ప్రతినిధి. ఏప్రిల్ 29.**
**(మహమ్మద్ యూసుఫ్ అలీ )**

ఉగ్రవాద దాడి హిందువులపైనో లేక ముస్లిములపైనో జరిగిన దాడి కాదు, అధి యావత్తు భారత జాతిపై జరిగిన దాడి, ఒక జాతి మీద దాడి చేయడం క్షమించరాని నేరం. పాకిస్తాన్ కు గుణపాఠం చెప్పాల్సిన సమయం ఆసన్నమైంధి. మతం పేరిట మారణ హెూమాన్ని శ్రుష్టించడం,అమాయక ప్రజల్ని నిర్ధాక్షణ్యంగా చంపడం రాక్షసత్వం.ఈ రాక్షసత్వానికి ప్రపంచంలోని ఏ మతానికి సంభందం ఉండధు. వాస్తవానికి ఉగ్రవాధులను పురిగొల్పేది మతం కాదు, వారిలో ఉరకలేసే ఉన్మాద భావజాలం. ప్రపంచం లోని మతాలన్నిమానవత్వం గొప్పదని, శాంతిగా బతకండని గొంతు చించుకుని, ఘోషిస్తున్నాయి.మతం పేరిట మనుషుల్ని చంపడం అమానవీయం. ఈ రాక్షస చర్యకు ప్రతీకార చర్య తీసుకోవాలి.అప్పుడే భవిశ్యత్తు లో మళ్ళీ పునరావృత్తం కాకుండా ఉంటుంది. పుల్వామ సైనిక దాడి తర్వాత ఇంకా కఠిన చర్యలు తీసుకుని ఉంటే బహుశా ఈ సంఘటన జరిగి ఉండేది కాదేమో, .ప్రతీ మతంలోనూ, మహాత్ములు, మహనీయులు, మంచివారు ఉంటారు. రాజకీయం దరి చేరనంత వరకు అన్ని సజావుగానే సాగుతాయి. రాజకీయ ప్రవేశం అయ్యిందంటే, మతాన్ని ఉన్మాదంగా మలిచి స్వ ప్రయోజనాలకు ఉపయోగించుకునే ప్రయత్నాలు మొదలవుతాయి. పాకిస్తాన్ యువకులను ఉన్మాదులుగా మార్చి మన దేశపు సామాన్య పౌరుల పై దాడి చేసి, అంతర్గతంగా హిందూ,ముస్లిం ల గొడవలు సృష్టించి దేశాన్ని శాంతి భద్రతల సమస్య పాలు చేయాలనే ఉద్దేశ్యాన్ని ఇక్కడి ప్రజలు తిప్పి కొట్టారు. ముఖ్యంగా కాశ్మీరీ ప్రజలు ఈ ఉగ్రవాధుల ఉద్దేశ్యాలను అర్థం చేసుకున్నారు. అయితే ఈ ప్రయత్నం లో పాకిస్తాన్ నవ్వుల పాలవ్వడం,తో పాటు ఉగ్ర వాధ దేశ దేశంగా గుర్తింప బడటం తప్ప సాధించింది ఏమి లేధు. అందుకే మతానికి రాజకీయాలకు పొంతన ఉండకూడదని చాలామంది కోరుకుంటారు. ఉగ్రవాదులను ఉగ్రవాదులుగానే చూడాలి తప్ప వారికి మతాన్ని అంటగట్టకూడదు. ప్రపంచంలోని ఏ మతం కూడ ఉగ్రవాదాన్ని ప్రేరేపించదు, ఉగ్రవాదులు మతాన్ని బట్టి ఉగ్రవాదం చెయ్యరు. రాక్షసులు ఏ మతాల వారైనా రాక్షసులు గానే పరిగణించాలి.మతం తో అంట గట్టి చూడటం సరికాదు. విచక్షణా రహితంగా కాల్పులు జరుగుతుంటి తన ప్రాణాన్ని కాపాడుకోవడం కోసం పరిగెత్తే అవకాశం ఉన్నా, తన ప్రాణాన్ని లెక్క చేయకుండా ఉగ్రవాదులకు ఎదురెళ్లి వారి తుపాకులకు తన గుండెను అడ్డుపెట్టి జనాలను కాపాడే ప్రయత్నంలో తన ప్రాణాలు అర్పించిన వ్యక్తి కూడ ముస్లిమే. సయ్యద్ ఆదిల్ అక్కడికొచ్చే పర్యటకులకు గుర్రపు స్వారీ చేయిస్తూ సంపాదించే కాస్త డబ్బు మీదే అతని పేద కుటుంబం ఆధారపడి బ్రతుకుతుంది, ఆ రోజు ఆ రాక్షసులు కాల్పులు ప్రారంభించినప్పుడు అతను కుటుంబ పరిస్థితి గుర్తుకొచ్చి పారిపోనూ లేదు, ఆ ఉగ్రవాదుల తుపాకులను చూసి భయపడనూ లేదు, తాను చనిపోతానన్న విషయం తెలిసి కూడ అసాధారణ ధైర్య సాహసాలను ప్రదర్శించి కనీసం కొంత మందినైనా కాపాడాలన్న లక్ష్యంతో వారి తుపాకులకు అడ్డు నిలబడి తన ప్రాణాలు అర్పించేశాడు. కాల్పులు జరుపుతున్న ఓ ఉగ్రవాది చేతిలో తుపాకిని లాక్కొటానికి ప్రయత్నిస్తూ తన ప్రాణం వదిలేశాడు. ఆ ఉగ్రవాదులు ముస్లిం పేర్లు పెట్టుకున్న రాక్షసులైతే, వారి ఉగ్రవాదానికి ఎదురెళ్లి ప్రాణాలర్పించేసిన ఆదిల్ హుసైన్ నిజమైన ముస్లిం. అతనిలో మానవత్వం ఉంధి, ఆ ఉగ్రవాదుల్లో మతోన్మాద రాక్షసత్వం ఉంది. ఇక్కడ మతం తో పని లేధు. ఒకటి మానవతా వాదం రెండోది రాక్షసత్వం, ఈ రెండు విషయాలను పరిగణన లోకి తీసుకోవాలి. మానవతా వాధులను గౌరవించాలి, రాక్షసులను అంతమొందించాలి.పాకిస్తాన్ ఒక ఉగ్రవాద దేశం.లక్షాలాది జనాల మాన ప్రాణాలతో చెలగాటమాడుతూ వచ్చిన ఈ ఉగ్రవాద కేంద్రాన్ని కూకటి వేళ్ళతో పెకిలించి భవిష్యత్తు లో మళ్ళీ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చేయాలి.ప్రతి భారతీయుడు కోరుకునేది ఇదే. ప్రభుత్వ నిర్ణయం ఎలా ఉంటుందో వేచి చూడాల్సిందే.

# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు ఆల్ ఇండియా వేతనాలు ఇతర చట్టబద్ధ హక్కులు సౌకర్యాలు అమలు చేయాలి

**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో సింగరేణిలో పనిచేస్తున్న కాంటాక్ట్ కార్మికులకు కోల్ ఇండియా వేతనాలు ఇతర చట్టబద్ధ హక్కులు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఆర్జీ 1. డివిజన్ కార్యాలయం ముందు ధర్నా చేశారు. ర్యాలీ నిర్వహించారు. జేఏసీ నాయకుల ఆధ్వర్యంలో ఏజిఎంకు వినతిపత్రం సమర్పించారు.. ఈ సందర్భంగా లిహెచ్ ఎం ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ ఐ ఎఫ్ టి యు రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ, టీ ఎస్ ఎం సి డబ్ల్యూ యు (టి ఎన్ టి యు సి) రాష్ట్ర నాయకులు కోటగిరి పాపయ్య లు... మాట్లాడుతూ సింగరేణి సంస్థలో వివిధ విభాగాలలో సుమారు 35 000 మంది కాంట్రాక్టు కార్మికులు అవుట్సోర్సింగ్ కార్మికులు పనిచేస్తున్నారని కాంట్రాక్టు కార్మికులకు చట్టబద్ధమైన వేతనాలు చెల్లించకపోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో కుటుంబాలను పోషించుకోలేనంత పోతున్నారని చట్టబద్ధమైన హక్కులను సౌకర్యాలను అమలు చేయకుండా ఎనిమిది గంటల పని దినాన్ని అమలు చేయకపోవడం వల్ల కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు కాంట్రాక్టు కార్మికుల సమస్యల పరిష్కరించేందుకు సింగరేణి యాజమాన్యం వెంటనే పూనుకోవాల నీ డిమాండ్ చేశారు. జేబీసీసీఐ నిర్ణయించిన హై పవర్ కమిటీ వేతనాలను 2013 నుండి అమలు చేయాల్సి ఉండగా సింగరేణి సంస్థ అమలు చేయడం లేదని కోలిండియా పరిధిలోని కొన్ని సంస్థలు జెపిసిసిఐ నిర్ణయించిన ఐ పవర్ కమిటీ వేతనాలను అమలు చేస్తున్నప్పటికీ లాభాలుగా నడుస్తున్న సింగరేణిలో కుంటి సాకులు చూపి అమలు చేయకపోవడం అన్యాయం అన్నారు కాంట్రాక్టు కార్మికులుగా పనిచేస్తున్న వారు దళిత గిరిజన మైనార్టీ నిరుపేద కాంట్రాక్టు కుటుంబాలు వారి శ్రమకు తగిన వేతనం లభించకపోవడంతో లక్షలాది రూపాయల కష్టార్జితం కోల్పోయి ఇబ్బందులను అనుభవిస్తున్నారు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనాలు చెల్లించాలని ఆదేశాలు ఉన్నప్పటికీ అందుకు కూడా సింగరేణి యాజమాన్యం పూనుకోవడం లేదన్నారు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు గడుస్తున్నప్పటికీ సింగరేణిలో పనిచేసే కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచడానికి పూనుకోలేదన్నారు ఈ మేడే సందర్భంగా నైనా సింగరేణి కాంటాక్ట్ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి యాజమాన్యం వెంటనే స్పందించి తాన్తట్టు కార్మికులకు వేతనాలను చట్టబద్ధమైన సౌకర్యాలను అమలు చేసేందుకు పూనుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

ఈ ధర్నా కార్యక్రమంలో కాంట్రాక్టు కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు సుద్దాల కుమారస్వామి, ఈ నరేష్, కొండ్ర మొగిలి,సంగం రాజు చిటికెల రాయలింగు,గోనె సంతోష్, దెబ్బట సతీష్, ఈదునూరి రామకృష్ణ ఐ రాజేశం చింతల శేఖర్, శ్రీనివాస్, విజయ ,లక్ష్మి, నాగమ్మ, భూమమ్మ,పద్మ. తదితరులు పాల్గొన్నారు.



# వ్యాపారుల కొమ్ము కాస్తున్న పాలకవర్గం!?

## ధాన్యానికి దళారులు చెప్పిందే రేటు! పుట్టగొడుగుల కొనుగోలు కేంద్రాలు. అధికారుల పర్యవేక్షణ కరువు. ఒక్క లైసెన్స్... నాలుగు కొనుగోలు కేంద్రాలు.

**హుస్నాబాద్ /సిద్దిపేట ఏప్రిల్ 29(అక్షరం న్యూస్ )**
ప్రభుత్వం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిందని, రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని, రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని మంత్రి,మరోపక్క అధికారులు కూడా చెప్తున్నారు. కానీ ఇక్కడ ప్రభుత్వానికి వ్యతిరేకంగా హుస్నాబాద్ పట్టణంలో పుట్టగొడుగుల లాగా వడ్ల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసుకొని రైతులను వ్యాపారస్తులు ( మధ్యవర్తులు)నిలువు దోపిడీకి గురి చేస్తున్నారు.

ప్రభుత్వ మద్దతు ధర క్వింటాలుకు రూ. 2320, సాధారణ రకం రూ. 2300 ఉంటే రూ.1700 నుంచి 1900లకే కొనుగోలు చేయడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు.రైతుల అవసరాలను ఆసరాగా చేసుకుని తక్కువ ధరకే వడ్లను కొనుగోలు చేస్తున్నారు.పైగా క్వింటాలుకు తాలు పేరిట కిలో చొప్పున కటింగ్ చేస్తూ,రెండు శాతం చొప్పున కమిషన్ కట్ చేసుకుని డబ్బులు చెల్లిస్తున్నారు. అదనంగా బస్తా చొప్పున హమాలి ఖర్చులు కూడా కట్ చేసుకుని ఇవ్వడంతో దీంతో రైతులు మరింత నష్టపోతున్నారు. ప్రైవేట్ వే బ్రిడ్జి కాంటాలు విచ్చలవిడిగా ఏర్పాటు చేసుకొని వడ్లు



కొనుగోలు చేస్తున్నారు వీటికి ఎలాంటి నిబంధనలు లేవు. అడిగే నాథుడే కరువయ్యాడు!-అధికారుల, పాలకవర్గం పర్యవేక్షణ కరువు!పట్టణంలో పుట్టగొడుగుల లాగా వడ్ల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసుకొని రైతులను వ్యాపారస్తులు నిలువు దోపిడీకి గురి చేస్తున్న అధికారులు మాత్రం పట్టీ పట్టనట్టుగా వ్యవహరిస్తుండడంతో మధ్యవర్తులతో,అధికారులు మరియు పాలకవర్గం కుమ్మక్కైనట్టు బయట వినికిడి. చూసిచూడనట్టుగా వ్యవహరించినందుకుగాను మధ్యవర్తుల నుండి తగు పారితోషకం అందినట్టు సమాచారం.

# సీఈఐఆర్ పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న బాధితులకు సెల్ ఫోన్లు..



**హుస్నాబాద్ /సిద్దిపేట ఏప్రిల్ 29(అక్షరం న్యూస్ )**
హుస్నాబాద్ డివిజన్ పరిధిలో గత కొన్ని రోజుల నుండి పడిపోయిన, దొంగలించబడిన (11) ఫోన్లను సీఈఐఆర్ టెక్నాలజీతో రికవరీ చేసి హుస్నాబాద్ ఏసిపి కార్యాలయంలో ఏసిపి సతీష్ సంబంధిత బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఏసిపి సతీష్ మాట్లాడుతూ సెల్ ఫోన్ ఎక్కడైనా పడిపోయిన, ఎవ్వరైనా దొంగలించకపోయినా వెంటనే సీఈఐఆర్ (సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్)లో డాటా నమోదు చేయాలని ఫోన్ రికవరీ చేసే అవకాశం ఎక్కువగా ఉంటుందని అన్నారు.ఫోన్ దొరికిన బాధితులు మీ బంధువులలో, మీ గ్రామాలలో మీ స్నేహితులలో ఎవరిదైనా ఫోన్ దొంగతనం జరిగిన ఎక్కడైనా పడిపోయిన వెంటనే పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేయాలి అనే విషయం పై వారందరికీ అవగాహన కల్పించాలని సూచించారు.సెల్ఫోన్ పోయిందా.. అయితే టెన్షన్ పడకుండా వెంటనే సీఈఐఆర్ లాగిన్ అయి వివరాలు నమోదు చేసుకుంటే తొందర్లోనే ఫోన్ ఎక్కడుందో కనిపెట్టొచ్చని తెలిపారు. ప్రస్తుత రోజుల్లో చిన్నవాళ్ల నుంచి వృద్ధుల వరకు ప్రతిఒక్కరి జీవితంలో సెల్ఫోన్ ఒక భాగమైపోయింది. ఒక్కోసారి ఫోన్ కనిపించకపోయినా,ఎక్కడైనా పోగొట్టుకున్నా, ఎవరైనా దొంగిలించినా.ఆ బాధ వర్ణణాతీతం. ఈ సమస్యను అధిగమించేందుకు కేంద్ర ప్రభుత్వం ఒక వెబ్ సైటను అందుబాటులోకి తీసుకొచ్చింది.. అదే సీఈఐఆర్ (సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్). సెల్ఫోన్ పోయిన వెంటనే సీఈఐఆర్ వెబ్సైట్ లో పూర్తి వివరాలు నమోదు చేస్తే వీలైనంత తొందరగా దొరికే అవకాశం ఎక్కువగా ఉంటుందని అన్నారు.నూతన టెక్నాలజీ ఉపయోగించి ఫోన్లు రికవరీ చేసి అందించినందుకు సంబంధిత బాధితులు ఆనందం వ్యక్తంచేస్తూ హుస్నాబాద్ డివిజన్ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ ఎస్ఐ మహేష్, మరియు డివిజన్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పహల్గాం ఉగ్రవాదుల దాడికి నిరసనగా పెద్దపల్లి పట్టణ బంద్ విజయవంతం



**పెద్దపల్లి టౌన్ ఏప్రిల్ 29 అక్షరం న్యూస్**
జమ్మూకశ్మీర్‌లోని పహల్గాం పర్యాటక కేంద్రంపై ఉగ్రవాదులు జరిపిన దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే ఉగ్రదాడిలో ప్రాణాలు విడిచిన వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ మంగళవారం ఇవాళ చాంబర్ ఆఫ్ కామర్స్ పెద్దపల్లి విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్, బీజేపీ పార్టీల ఆధ్వర్యంలో పెద్దపల్లి బంద్‌కు పిలుపునిచ్చాయి ఈనేపథ్యంలో పెద్దపెల్లి పట్టణంలోని వర్తక, వ్యాపార, కూరగాయల దుకాణ సముదాయాలు స్వచ్ఛందంగా బంద్ పాటించాయి పెద్దపల్లి పట్టణంలోని జెండా చౌరస్తా, కూరగాయల మార్కెట్, కమాన్ రోడ్, అయ్యప్ప టెంపుల్, బస్టాండ్, అమర్ నగర్, శాంతినగర్, చీకురాయ్ రోడ్‌లో వ్యాపార సముదాయాల యజమానులు స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొని అమరులకు నివాళులర్పించారు పెద్దపల్లి చాంబర్స్ ఆఫ్ కామర్స్ నాయకులు, సభ్యులు సయ్యద్ మస్రత్ ,శారద, రమేష్, వినోద్ కుమార్, జంగ చక్రధర్ రెడ్డి, పర్స సమ్మయ్య, క్రాంతి కుమార్, వెల్లంపల్లి శ్రీనివాసరావు, రాజం కొమురయ్య తదితరులు పాల్గొన్నారు ఈ నెల 22న జమ్మూకశ్మీర్ లోని అనంత్‌నాగ్ జిల్లా పహల్గాంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతమైన బైసరన్‌లో ఉగ్రవాదులు నరమేధానికి పాల్పడి 26 మంది పర్యాటకులను హతమార్చిన ఉగ్రవాదులు

## పాలకుర్తి అంతర్గాం మండల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులతో ఎమ్మెల్యే గూగుల్ రివ్యూ



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 29 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**
రామగుండం శాసనసభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాకూర్ గారు పాలకుర్తి అంతర్గాం మండలాలకు చెందిన గ్రామ అధ్యక్షులతో గూగుల్ రివ్యూ సమావేశం నిర్వహించారు. లిఅర్హులైన ప్రతి ఒక్కరికి డబల్ బెడ్ రూమ్ అదే విధంగా చూడాలిఅని కోరారు.లిఈ సమీక్ష సమావేశంలో గ్రామాల్లో అమలు అవుతున్న ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల పురోగతి, ప్రజల సమస్యలు మొదలైన అంశాలపై ఎంపీటీసీలు, సర్పంచులు, గ్రామస్థాయి నాయకులతో సమీక్ష నిర్వహించారు.లిఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి అర్హుడైన పేదవాడికి నివాస గృహం లభించాలి. ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ఒక్కరి కూడా మినహాయించకుండా, నిబంధనలకు అనుగుణంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి మంజూరు కావాలన్నదే ప్రభుత్వ లక్ష్యం,” అని స్పష్టం చేశారు.లిఅలాగే, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి గ్రామస్థాయికి చేరాలని, అందులో పాలకుర్తి మండలాలు ఇతర ప్రాంతాలకు ఆదర్శంగా నిలవాలని ఆయన ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఈ మీటింగ్ లో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు

# ఉపాధి కూలీలకు వెంటనే డబ్బులు చెల్లించాలి

**జనగామ జిల్లా/రఘునాథపల్లి/(అక్షరం న్యూస్) ఏప్రిల్ 29:**
ఉపాధి కూలీలకు సంబంధించిన కూలీ డబ్బులను వెంటనే చెల్లించాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు రాపర్తి రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని కుర్చపల్లిలో మంగళవారం జరిగిన సిపిఎం కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధి కూలీలకు పని జరిగే ప్రదేశాలలో నీడకోసం టెంటు, మెడికల్ కిట్టు, తాగు నీటి సౌకర్యం కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. పెండింగ్లో ఉన్న కూలీ డబ్బులను వెంటనే చెల్లించాలని, లేని పక్షంలో పెద్ద ఎత్తున కూలీలను సమీకరించి ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. మే డే సందర్భంగా అన్ని గ్రామాలలో సిపిఎం, సిఐటీయు జెండాలను ఆవిష్కరించాలని, కార్యక్రమంలో కార్మికులు, కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని మే డేను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో కాసాని పుల్లయ్య, మ%శీ%చాల మల్లేష్, వారాల రాజు, తోటకూరి నరేష్, పులిగిల్ల రాజు, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



## సిఐటియు ఆధ్వర్యంలో రామగుండం డిపోలో కరపత్రాల పంపిణీ



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
139 వ మేడే ను జయప్రదం చేయండి. మే 1న జరిగే ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని కార్మిక హక్కుల దీక్షా దినంగా నిర్వహించాలని రామగుండం డిపోలో మేడే కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సందర్భంగా సిఐటియు జిల్లా కోశాధికారి ఎం రామాచారి మాట్లాడుతూ, మేడే స్ఫూర్తితో పోరాడిసాధించుకున్న కార్మిక హక్కుల్ని రక్షించు,కావాలని అన్నారు.రైల్వే లో పనిచేసే కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు అమలు కావడం లేదని చట్టపరంగా రావాల్సిన బోనస్ అన్ని విభాగాల కార్మికులకు వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం రామాచారి, బొంకూరిమహేష్, లక్ష్మణ్, శివ, బాలాజీ, సతీష్, సాయి చంద్ర, అమృత పాల్గొన్నారు.?

## దేశం అవతల ఉన్న దేశద్రోహులకన్నా దేశం లోపల ఉన్న ద్రోహులు అత్యంత ప్రమాదకరం..

### బిజెపి ఆధ్వర్యంలో అంతర్గాం బంద్ సక్సెస్





**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
అంతర్గం మండలం లో సోమవారం నిర్వహించిన బీజేపీ బంద్ విజయవంతం గా, ప్రశాంతంగా జరిగింది. ఉదయం 7 గంటలకు బీజేపీ శ్రేణులు మండల అధ్యక్షులు బోడకుంట సుభాష్ ఆధ్వర్యంలో చేరుకొని బంద్ నిర్వహించడం జరిగింది... బంద్ అనంతరం సుభాష్ మాట్లాడుతూ.... జమ్మూ లోని పహాల్గం లో టెర్రరిస్ట్ లు దాడి చేసి 27 మంది ని పొట్టన పెట్టుకోవడం హెయమైన చర్య.... దీనికి పూర్తి బాధ్యత పాకిస్తాన్ దే..... దేశం అవతల ఉన్న తీవ్రవాదుల కంటే దేశం లోపల ఉన్న ద్రోహులు అత్యంత ప్రమాదకరం.... సింధు నది జలాలు ఆపి పాకిస్తాన్ ను చావు దెబ్బ తీస్తే సబబు కాదు అంటూ ప్రతిపక్షం మాట్లాడడం కూడా ద్రోహమే... పాకిస్తాన్ కు నీళ్లు ఆపితే ప్రతిపక్షం గొంతు ఆరినట్టు ఉంది... ఇట్లాంటి సంక్లిష్ట సమయం లో ఐక్యత గా ఉండి ఖండించాలి.. అతి త్వరలో పాకిస్తాన్ దేశాన్ని ప్రపంచ చిత్ర పఠం లో లేకుండ చేసే ప్రక్రియ కొనసాగుతుంది... ప్రధాని మోడీ గారికి 140 కోట్ల భారతీయులు అండ గా ఉన్నారు అని అన్నారు...ఈ కార్యక్రమం లో బీజేపీ మండల అధ్యక్షులు బోడకుంట సుభాష్, మాడ అనిల్ రెడ్డి, అలకుంట మల్లేష్,బాలసాని సత్యం గౌడ్, తమ్మన్నావేణి మల్లేష్, ఆకుల హరీష్, కొల్లూరి పురుషోత్తం, బొంతు రఘు మాడ ప్రభాకర్ రెడ్డి, బాధవత్ అనిల్ నాయక్,గంగారాం తదితరులు పాల్గున్నారు..

## పేద ప్రజల ఆరోగ్యానికి ఆర్థిక భరోసా....

### ముఖ్య మంత్రి సహాయ నిధి

### – ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**జనగామ జిల్లా/రఘునాథపల్లి/(అక్షరం న్యూస్)ఏప్రిల్ 29:**
రఘునాథపల్లి మండలంలో ని కోడూరు గ్రామానికి చెందిన శాగంటి యాకయ్య అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొం టున్న నేపథ్యంలో ఎమ్మెల్యే దృషికి తీ సుకోపో డంతో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరు అయిన 4లక్షల 75వేల రూపాయల యల్ వో సి ని బాధిత కుటుంబ సభ్యులకుస్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిమంగళవారం అందజేశారు.



ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తోందని అన్నారు. ఆరోగ్య శ్రీ లో వర్తించని వ్యాధులకు, ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు వైద్యానికి అయ్యే ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయాన్ని బాధితులకు అందిస్తోందని అన్నారు. ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

**జఫర్ గడ్,ఏప్రిల్29,అక్షరం న్యూస్:**
జఫర్గడ్ మండలం లోని హిమ్మత్ నగర్ కు చెందిన ఇంతల కుమార స్వామి కొన్ని రోజుల క్రితం ఇల్లు నిర్మించుకునేందుకు ఒక ప్రైవేట్ బ్యాంకు నుండి హౌసింగ్ లోన్ తీసుకొని ఇల్లు నిర్మించుకున్నాడు.ఆ లోను ఈఎంఐ పద్ధతిలో చెల్లించే క్రమంలో కొద్ది రోజుల నుండి అతనికి ఆర్థికంగా ఇబ్బంది ఉండి చెల్లించలేకపోయారు. ఇట్టి విషయాన్ని తన ఇద్దరి కుమారులకు చెప్పిన వారు కూడా అతనికి సహకరించలేదు.ఇట్టి విషయాన్ని మనసులో పెట్టుకొని మానసిక వేదనతో ఆదివారం రోజున తన వ్యవసాయ పొలం దగ్గర గుర్తు తెలియని పురుగు మందు తాగి ఆపస్మారక స్థితిలో పడి ఉండగా కుటుంబ సభ్యులు గమనించి ఆస్పత్రికి తీసుకువెళ్లి చికిత్స చేయిస్తున్న క్రమంలో అదే రోజు రాత్రి మృతి చెందటం జరిగింది.మృతుడి భార్య ఇంతల కోమల ఫిర్యాదు మేరకు జఫర్గడ్ ఎస్ఐ రామ్ చరణ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ఎంబీబీ'ఎస్' ఎప్పుడు?

రాష్ట్రంలోని ఎంబీబీఎస్ చివరి సంవత్సరం పరీక్ష రాసిన విద్యార్థులు తుది ఫలితాల కోసం ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే నెల రోజులు ఆలస్యమైంది.

ఫిబ్రవరిలో వైద్యవిద్య చివరి సంవత్సరం పరీక్షల పూర్తి.. ఫలితాల జాడే లేదు

ఉత్తీర్ణత సాధిస్తే ఏడాది ఇంటర్న్‌షిప్

అది పూర్తి చేస్తేనే నీట్ పీజీకి అర్హత

తీవ్ర ఆందోళనలో వైద్య విద్యార్థులు



**హైదరాబాద్ అక్షరం న్యూస్:**

రాష్ట్రంలోని ఎంబీబీఎస్ చివరి సంవత్సరం పరీక్ష రాసిన విద్యార్థులు తుది ఫలితాల కోసం ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే నెల రోజులు ఆలస్యమైంది. ఇప్పటివరకు చివరి విద్యాసంవత్సరం జవాబు పత్రా ల ముల్యాంకనం పూర్తి కాలేదు. మరో 15-20వ్న ప త్రాలు మూల్యాంకనం చేయాల్సి ఉన్నట్లు విశ్వవిద్యాలయ వర్గాలు వెల్లడించాయి. దీంతో ఫలితాల కోసం వైద్య విద్యార్థులు మరికొన్ని రోజుల పాటు నిరీక్షించక తప్పని పరిస్థితి నెలకొంది. ఎంబీబీఎస్ తుది సంవత్సరం పరీక్షలు ఈ ఏడాది ఫిబ్రవరిలో జరిగాయి. మార్చి 3వ తేదీ వరకు ప్రాక్టికల్స్ జరిగాయి. వాటి ఫలితాలను అప్పుడే ప్రకటించారు. థియరీ పరీక్ష పత్రాల ముల్యాంకనం మాత్రం ఆలస్యమవుతోంది. మూల్యాంకనం చేసేందుకు సరిపడా అధ్యాపకులు వైద్య కళాశాలల్లో లేకపోవడంతోనే జాప్యం జరుగుతున్నట్లు వైద్యవర్గాలు చెబుతున్నాయి. విశ్వసనీయ సమాచారం మేరకు ఫైనలియర్‌కు చెందిన మొత్తం 66,046 స్క్రిప్టులు మూల్యాంకనం చేయాల్సివుండగా ఈనెల 10 వరకు 58,126 స్క్రిప్టులనే మూల్యాంకనం చేశారు. మరో 7,920 స్క్రిప్టులు మిగిలి ఉన్నాయి. ఫైనలియర్ ఫలితాలు వెల్లడికాగానే ఉత్తీర్ణులైనవారు విధిగా ఏడాదిపాటు ఆస్పత్రుల్లో హౌస్‌సర్జన్లుగా పనిజేయాలి. అప్పుడే వారు నీట్ పీజీకి అర్హులవుతారు. వైద్య విద్య పూర్తయిన విద్యార్థులు సంబంధిత కళాశాల ఆస్పత్రుల్లో ఇంటర్నీసగా ఏడాది పాటు పనిచేయాలి. వాస్తవానికి ఇప్పటికే ఫైనలియర్ ఉత్తీర్ణులైన విద్యార్థులంతా ఇంటర్నీసగా చేరాలి. ఫలితాల వెల్లడిలో జరుగుతున్న ఆలస్యానికి ఆరోగ్య విశ్వవిద్యాలయం తీరే కారణం అని విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరింత ఆలస్యమైతే తాము తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది జూన్ 15న నీట్ పీజీ ప్రవేశ పరీక్ష ఉంది. నీట్ పీజీ ప్రవేశ పరీక్ష నిర్వహించే నాటికి ఏడాది పాటు ఇంటర్న్‌షిప్ పూర్తి చేసి ఉండాలి. చివరి సంవత్సరం పరీక్ష రాసిన తాము హౌస్‌సర్జన్స్‌గా పన్నెండు నెలలు పూర్తిచేసేలోపే వచ్చే ఏడాది నీట్ పరీక్ష జరిగితే పరిస్థితి ఏమిటి? అని విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఆర్థోపెడిక్ పత్రాలు జనరల్ సర్జన్ అధ్యాపకులతో మూల్యాంకనం..ప్రతి కళాశాలలో ఆర్థోపెడిక్ విభాగం ఉంటుంది. ఆర్థో విభాగం పరీక్షకు సంబంధించి జవాబు పత్రాలను ఆ అధ్యాపకులతోనే మూల్యాంకనం చేయించాలి. అయితే ఈ ఏడాది విశ్వవిద్యాలయ ఉన్నతాధికారులు విచిత్రంగా జనరల్ సర్జరీ విభాగానికి చెందిన అధ్యాపకులతో ముల్యాంకనం చేయిస్తున్నారు. దీనిపై కూడా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఆర్థో అధ్యాపకులు ఉన్నప్పుడు జనరల్ సర్జన్ అధ్యాపకులతో ఎలా మూల్యాంకనం చేయిస్తారని వారు ప్రశ్నిస్తున్నారు.

# భగ్గుమంటున్న బంగారం..!

## అక్షయ తృతీయ నాటికి రూ.లక్ష దాటనున్న పసిడి..!




బంగారం ధరలు సరికొత్త శిఖరాలను చేరుతున్నాయి. అమెరికా-చైనా మధ్య ప్రతీకార సుంకాల వార్‌తో ప్రపంచ మార్కెట్‌లో బంగారానికి డిమాండ్ భారీగా పెరిగింది. ఈ ఏడాది అక్షయ తృతీయ నాటికి తులం బంగారం రూ.లక్ష మార్క్‌ని దాటే అవకాశం ఉన్నది. ప్రస్తుతం 24 క్యారెట్ల తులం గోల్డ్ రూ.96వేలకు ఎగువన ట్రేడ్ అవుతున్నది. గత ఏడాది అక్షయ తృతీయ నుంచి బంగారం ధర 32శాతం పెరిగింది. ఈ ఏడాది జనవరి నుంచి పసిడి ధర పెరుగుతూ వస్తుందని బులియన్ మార్కెట్ విశ్లేషకులు పేర్కొంటున్నారు. ప్రతి మూడురోజులకోసారి సరికొత్త రికార్డులను తాకుతూ వచ్చింది. ప్రస్తుతం రూ.లక్ష దిశగా పయనిస్తున్నది.

ప్రస్తుతం ప్రపంచ పరిస్థితుల నేపథ్యంలో ఏ క్షణంలోనైనా గోల్డ్ రేట్ రూ.లక్ష మార్క్‌ని దాటే అవకాశాలు కనిపిస్తున్నాయి. శుక్రవారం బంగారం ఒకే రోజు రికార్డుస్థాయిలో రూ.6,250 పెరిగి తొలిసారిగా రూ.96వేలు దాటింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతీకార సుంకాల నేపథ్యంలో వాణిజ్య యుద్ధం భయాలు నెలకొన్నాయి. ఈ క్రమంలో పెట్టుబడికి సురక్షితంగా భావించే బంగారానికి మరింత డిమాండ్ పెరగడంతో ధరలు భారీగా పెరుగుతూ వచ్చాయి. ఈ సంవత్సరంలోనే ఇప్పటి వరకు బంగారం 22శాతం.. దాదాపుగా రూ.17వేలు పెరిగింది. ఇక భారతీయులు అక్షయ తృతీయ రోజున బంగారం కొనడం శుభప్రదంగా భావిస్తుంటారు. ఈ క్రమంలో ఏప్రిల్‌లో రిటైల్ వ్యాపారుల నుంచి రిటైల్ కస్టమర్స్ వరకు భారీ కొనుగోళ్లు ఉండే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.ఈ క్రమంలో ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఏప్రిల్ 30న అక్షయ తృతీయ వస్తున్నది. ఆ తర్వాత వివాహాలకు శుభముహూర్తాలు సైతం మొదలవనున్నాయి. దాంతోనూ ధరలు పైకి కదిలే అవకాశాలున్నాయి. మే 10, 2024న అక్షయ తృతీయ రోజున బంగారం ధర 10 గ్రాములకు రూ.73వేలు ధర పలకగా.. ప్రస్తుతం ఈ ధర రూ.96వేలకుపైగా పలుకుతున్నది. ఇటీవల డాలర్ మారకంతో పోలిస్తే రూపాయి సైతం మెరుగైంది.

డాలర్‌పై ఒత్తిడి కారణంగా గోల్డ్ ధర పెరుగుతుందని అంచనా వేస్తున్నారు. ఇదిలా ఉండగా.. ఆరేళ్లలో బంగారం తనపై పెట్టుబడి పెట్టిన ఇన్వెస్టర్లకు మూడురెట్లు రాబడిని ఇచ్చింది.2019లో అక్షయ తృతీయ రోజున తులం బంగారం రూ.31,729గా ఉన్నది. 2020 అక్షయ తృతీయ రోజున 32 శాతం పెరుగుదలతో రూ. 46వేలు దాటింది. 2021లో 2.5 శాతం పెరుగుదలతో రూ. 47వేలు దాటిన పసిడి.. 2022లో 6శాతం పెరుగుదలతో తొలిసారిగా 10 గ్రాములకు రూ. 50వేల మార్క్‌ను అధిగమించింది. ఇక 2023లో బంగారం 15 శాతం పెరిగి రూ.60వేలు, 2024లో 20 శాతం పెరుగుదలతో రూ.73వేలు దాటింది. గత పది సంవత్సరాల్లో బంగారం పెట్టిబడిదారులకు ఏటా పదిశాతం కంటే ఎక్కువగానే రాబడిని ఇచ్చింది. భవిష్యత్‌లోనూ వృద్ధి ఇలాగే ఉంటుందని భావిస్తున్నారు.

# ట్రాఫిక్ నియంత్రణ నై..!

### దారికాచి చలానాల వసూళ్లకు సై..!! గల్లీలో పార్క్ చేసిన.. వాహనాలకూ అడ్డంగా చలానాలు

**హైదరాబాద్ అక్షరం న్యూస్:**

"ట్రాఫిక్ పోలీసులు ఉన్నది కూడళ్లలో వాహనాల రద్దీని నియంత్రించడానికే..! అంతేకానీ, కూడళ్ల పక్కన గుంపుగా ఉండి.. చలానాలు వసూలు చేయడానికి కాదు.." ఉమ్మడి రాష్ట్రంలో.. హైదరాబాద్ ట్రాఫిక్ అదనపు సీపీగా పనిచేస్తున్న సమయంలో ఐపీఎస(విశ్రాంత) అధికారి ఎన్.వి.సురేంద్ర బాబు అన్నమాట ఇది. అన్నట్లుగానే.. ట్రాఫిక్ విభాగానికి చీఫ్‌గా పనిచేసినంత కాలం ఆయన వాహనాల నియంత్రణపైనే దృష్టిసారిస్తూ.. గంటకు 14 కిలోమీటర్లుగా ఉన్న వేగాన్ని మరింత పెంచేందుకు జరిగిన ప్రయత్నాలను ఉరుకులు పెట్టించారు. ఇప్పుడు గ్రేటర్ హైదరాబాద్‌లో పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి. రద్దీ వేళ ల్లో ట్రాఫిక్ జామ్‌లతో.. నత్తను తలపించే వేగంతో వాహనదారులు బేజారవుతుంటే.. ట్రాఫిక్‌ను నియంత్రించాల్సిన పోలీసులు చలానాలపై దృష్టి పెడుతున్నారు. తాజాగా బాలానగర్‌లో చలానాలు విధిస్తున్న ట్రాఫిక్ పోలీసులను తప్పించుకునే ప్రయత్నంలో ఓ వాహనదారుడు దుర్మరణంపాలవ్వడం తీవ్ర ఆందోళనకు దారితీసింది. వందల మంది వాహనదారులు ఒక్కటై.. పోలీసుల తీరుపై మండిపడుతూ.. ఆందోళన చేపట్టారు.

టార్గెట్.. టార్గెట్.. టార్గెట్.!..ట్రాఫిక్ పోలీసులు ఇప్పుడు తమ విభాగం కూడా రాష్ట్ర ఖజానాకు ఆదాయాన్ని సమకూర్చే రెవెన్యూ వనరుగా భావిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఏటా పెరుగుతున్న ఈ-చలానాలు, చలానాల వసూళ్లే ఇందుకు నిదర్శనం..! హోంగార్డు మొదలు.. ఉన్నతాధికారుల వరకు టార్గెట్ చుట్టూనే తిరుగుతున్నారనే విమర్శలున్నాయి. ప్రతి హోంగార్డుకు రోజుకు 30 ఈ-చలానాల టార్గెట్ ఉంటుందని విశ్వసనీయవర్గాలు చెబుతున్నాయి. అందుకే.. ఉదయాన్నే తమకు కేటాయించిన కూడళ్లలో నిలబడి.. గంట-గంటన్నర వ్యవధిలో టార్గెట్‌ను పూర్తిచేసి, వెళ్లిపోతుంటారని వివరిస్తున్నాయి. కానిస్టేబుళ్లు, హెడ్‌కానిస్టేబుళ్లు, ఎస్సైలు, ఇన్‌స్పెక్టర్లు.. ఇలా క్యాటగిరీల వారీగా టార్గెట్లపై దృష్టి పెడుతున్నారని తెలుస్తోంది. కూడళ్ల వద్ద నలుగురైదుగురు పోలీసులు నిలబడాల్సిన అవసరంలేకుండా.. వాటిని మూసివేస్తూ.. సుదూర ప్రాంతాల్లో యూటర్న్‌లు పెడుతూ.. ట్రాఫిక్ నియంత్రణ నుంచి తప్పించుకుంటున్నారు. రద్దీ వేళల్లో తనిఖీల పేరుతో మరింత ట్రాఫిక్‌జామ్‌కు కారణమవుతున్నారు. డాక్యుమెంట్ల తని ఖీ, పెండింగ్ చలానాలున్నాయా? అని పరిశీలిస్తూ.. చలానాలు కట్టాల్సిందేనని హుకుం జారీచేస్తున్నారు. చౌరస్తాల్లోనూ ఆటోమేటిక్ సిగ్నల్ నియంత్రణ విధానాన్ని వినియోగి స్తూ.. సీసీకెమెరాలతో ఈ-చలానాలపై దృష్టిసారిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. వారాంతాల్లో అర్థరాత్రిళ్లూ డ్రంకెన్ డ్రైవ్ పేరుతో ట్రాఫిక్‌జామ్‌లకు కారణమవుతున్నారని వాహనదారులు మండిపడుతున్నారు. ఇక గల్లీలో ఇళ్ల పక్కన పార్క్ చేసిన వాహనాలకూ చలానాలు విధిస్తుండడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రాణాల మీదకు..2002 సంవత్సరంలో ఖైరతాబాద్ వద్ద ద్విచక్ర వాహనంపై వస్తున్న వ్యక్తి ఆపకుండా వెళ్తున్నాడని ఓ పోలీసు లాఠీ విసిరితే.. అది తగిలిన వాహనదారుడు చనిపోయారు. అప్పట్లో ట్రాఫిక్ పోలీసుల తీరుపై తీవ్ర విమర్శలు వచ్చాయి. ఆ తర్వాతి కాలంలో.. పాతనగరంలో ఆటోరిక్షాలు ట్రాఫిక్ పోలీసుల చలానాల తీరును నిరసిస్తూ రాస్తారోకో చేస్తే.. ఏకంగా ఓ ఎమ్మెల్యే వారికి మద్దతిస్తూ రోడ్డుపై బైఠాయించారు. గత చేదు అనుభవాలు ఉన్నా.. ట్రాఫిక్ పోలీసుల్లో మార్పు రావడం లేదని వాహనదారులు మండిపడుతున్నారు. గుంపులుగా ట్రాఫిక్ అడ్డంగా నిలబడి తనిఖీలు చేస్తుండడంపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. వాహనదారుల పట్ల కనీస మర్యాద కూడా పాటించకుండా వ్యవహరిస్తుంటారనే ఆరోపణలున్నాయి. అత్యవసర పనులున్న వారు ట్రాఫిక్ పోలీసులను తప్పించుకోవడానికి ప్రయత్నించే క్రమంలో ప్రమాదాలకు గురవుతున్న సంఘటనలు కూడా ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఉన్నతాధికారులు స్పందించి.. చలానాలపై కాకుండా, ట్రాఫిక్ నియంత్రణపై దృష్టిసారించాలని వాహనదారులు కోరుతున్నారు.



# హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

నిడమనూరు, తిరుమలగిరి: ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఎమ్మెల్సీ ఎంసీ.కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి నోముల భగత్ అన్నారు.

హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం గురువారం తిరుమలగిరి(సాగర్ ), నిడమనూరు, మార్లుగులపల్లి బీఆర్ఎస్ రజతోత్సవ సభ నేపథ్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన సన్నాహాక సమావేశాల్లో వారు మాట్లాడారు. అడ్డగోలు హామీలతో అధికారంలోకి వచ్చిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. రుణమాఫీ, రైతుభరోసా అమలులో ప్రభుత్వం చేతులెత్తేసిందన్నారు. కాంగ్రెస్ పాలనతో విసుగు చెందిన ప్రజలు మళ్లీ కేసీఆర్ వైపు చూస్తున్నారని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈనెల 27న వరంగల్ ఎల్కతుర్తిలో నిర్వహించే సభకు మాజీ సీఎం కేసీఆర్ హాజరవుతున్నందున మండలం నుంచి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, నాయకులు తరలి రావాలన్నారు. కార్యక్రమాల్లో బీఆర్ఎస్ మండలాధ్యక్షులు పగిళ్ల సైదులు, తాటిసత్యపాల్, పిడిగం నాగయ్య, మాజీ జడ్పీటీసీ ఆంగోతు సూర్య భాష్యనాయక్, నాయకులు బొల్లం రవి, నల్లబోతు వెంకటేశ్వర్లు, కేశ శంకర్, పిల్లి రమేష్, సత్యనారాయణరెడ్డి, చిలుముల సంతోష్, గుడిసె శంకర్, భాస్కర్ బానావత్ బాబురావునాయక్, కేతావత్ భిక్షానాయక్, శ్రీనివాసరెడ్డి, రమణరాజు పాల్గొన్నారు.

# యువ వికాసానికి సర్వర్ బిజీ సమస్య

దరఖాస్తుల సమర్పణలో ఇబ్బందులు

మూడు రోజులుగా సర్వర్ బిజీబిజీ

అర్ధరాత్రి కూడా అదే పరిస్థితి

పథకం దరఖాస్తుకు నేటితో గడువు పూర్తి

ఇప్పటికే 16 లక్షలకు పైగా దరఖాస్తులు!

మరో వారం గడువు ఇవ్వాలని డిమాండ్

**హైదరాబాద్ అక్షరం న్యూస్:**

రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు సర్వర్ బిజీ సమస్యతో ఇబ్బందిపడుతున్నారు. మూడు రోజులుగా సర్వర్ బిజీ అవడంతో ఆన్‌లైన్, మీసేవా కేంద్రాల వద్ద ఎక్కువ మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోలేకపోతున్నారు. అర్ధరాత్రి వేళల్లోనూ సర్వర్ వేగం పుంజుకోవట్లేదు. యువ వికాసం దరఖాస్తుకు గడువు సోమవారంతో ముగియనుంది. ఈ నేపథ్యంలో దరఖాస్తు చేసుకునేవాళ్ల సంఖ్య విపరీతంగా పెరిగింది. ఒక్కసారిగా దరఖాస్తులు పోటెత్తడంతో నెట్‌వర్క్ సమస్యకు దారితీసింది. మార్చి 17 నుంచి యువ వికాసం దరఖాస్తుల స్వీకరణ ప్రారంభంకాగా ఆదివారం రాత్రి వరకు ఆన్‌లైన్‌లో 14 లక్షల మందికిపైగా దరఖాస్తు చేసుకున్నారు. ఆఫ్‌లైన్‌లో వచ్చిన మరో 2 లక్షలకుపైగా దరఖాస్తులను నెట్‌వర్క్ ఇబ్బందుల వల్ల ఆన్‌లైన్ చేయలేకపోయారు. వరుస సెలవులు, నెట్‌వర్క్ ఇబ్బందుల దృష్ట్యా మరో వారం రోజులు గడువు పెంచాలని డిమాండ్ చేస్తూ వివిధ ప్రజా, యువజన సంఘాల నాయకులు సీఎంకు లేఖలు రాశారు.

శుక్ర, శని, ఆదివారాల్లో సర్వర్ బిజీగా ఉండటంతో చాలా మంది ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోలేకపోయారు. ఒక్క దరఖాస్తుకు గంటకుపైగా సమయం తీసుకుంటోందని తెలిసింది. రద్దీ ఎక్కువగా ఉండటంతో కొన్ని మీసేవా కేంద్రాలను రాత్రి వేళల్లోనూ తెరిచే ఉంచుతున్నారు. అర్ధరాత్రి కూడా సర్వర్ బిజీ అనే వస్తోంది. ఈ పథకం ప్రారంభంలో ఆన్‌లైన్‌లో మాత్రమే దరఖాస్తుకు అవకాశమిచ్చారు. నెట్‌వర్క్ ఇబ్బందులు, సెలవులు వంటి కారణాలతో గడువు ఈ నెల 14వరకు పెంచుతూ.. ఆఫ్‌లైన్‌లోనూ దరఖాస్తుకు అనుమతిచ్చారు. దీంతో చాలా మంది మండలం, మునిసిపాలిటీ, కార్పొరేషన్ కార్యాలయాల్లో ఆఫ్‌లైన్‌లో సమర్పించారు. నెట్‌వర్క్ సరిగా పనిచేయకపోవడంతో ఆఫ్‌లైన్‌లో స్వీకరించిన దరఖాస్తులను ఆన్‌లైన్ చేయడంలోనూ తీవ్ర జాప్యం జరుగుతోంది. ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా స్వీకరించిన దరఖాస్తుల్లో ఇంకా సుమారు 2లక్షలకు పైగా ఆన్‌లైన్‌లో నమోదుకాలేదని తెలిసింది. రేషన్‌కార్డు లేనివాళ్లకు ఆదాయం సర్టిఫికెట్, తెలంగాణ ఏర్పడ్డాక తీసుకున్న కులం సర్టిఫికెట్ దరఖాస్తు సమయంలో తప్పనిసరి చేయడంతో వాటిని పొందడంలోనూ జాప్యమే జరుగుతుంది. అక్కడ కూడా నెట్‌వర్క్ సమస్య, సరిపడా సిబ్బంది లేకపోవడం, సెలవుల కారణంగా చాలా మంది ధ్రువపత్రాలు పొందలేకపోయారు. ఈ నేపథ్యం లో దరఖాస్తుల స్వీకరణ గడువు పెంచాలనే డిమాండ్ వ్యక్తమవుతోంది. అయుతే గడువు పెంపు విషయంలో ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని, సోమవారంతో గడువు ముగుస్తుందని ఎస్సీ సంక్షేమశాఖ అధికారి ఒకరు చెప్పారు.గడువు పొడిగించండి: ఎన్ఎస్‌యూఐ..రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు గడువు మరో పది రోజులు పొడిగించాలని సీఎం రేవంత్‌రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్‌లకు ఎన్ఎసయూఐ రాష్ట్ర అధ్యక్షుడు యడవల్లి వెంకటస్వామి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన లేఖలు రాశారు.పోటెత్తుతున దరఖాస్తులు..రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకానికి మార్చి 16న నోటిఫికేషన్ జారీ చేసి 17 నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభించింది. తొలుత దరఖాస్తుకు ఏప్రిల్ 5 చివరి తేదీగా నిర్ణయించి తర్వాత గడువును ఈ నెల 14వరకు పెంచింది. రూ.50వేల లోపు యూనిట్ ఏర్పాటు చేసుకునేవాళ్లకు నూరు శాతం, మిగిలిన యూనిట్లకు 70 నుంచి 90శాతం రాయితీని ఇవ్వనున్నట్టు ప్రభుత్వం ప్రచారం చేయడంతో యువత, రైతులు, వివిధ వర్గాలకు చెందిన వాళ్లు దరఖాస్తు చేసుకోవడానికి పోటీపడుతున్నారు.



# వజ్రాలు కొంటున్నారా.. ఈ విషయాల్లో జాగ్రత్త



వజ్రాలు మొదటి సారి కొనే వారికి మనసులో అనేక సందేహాలు ఉంటాయి. వాటి క్వాలిటీ, సర్టిఫికేషన్ వంటి విషయాలపై పలు ప్రశ్నలు వస్తాయి. అయితే, వీటి గురించి పెద్దగా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని నిపుణులు అంటున్నారు. కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే.. వెచ్చించిన డబ్బుకు తగిన వజ్రం దక్కుతుందని భరోసా ఇస్తున్నారు. నిపుణులు చెప్పే దాని ప్రకారం, వజ్రాలు ధర ప్రధానంగా కట్, కలర్ (రంగు), క్లారిటీ, క్యారెట్‌పై ఆధారపడి ఉంటుంది. వజ్రాలు మిలమిలా మెరవాలంటే దాన్ని అత్యంత నైపుణ్యంతో కట్ చేయాల్సి ఉంటుంది. ఈ సానబెట్టడంలో ప్రామాణికత పాటించకపోతే వజ్రం డల్‌గా, మెరుపులు లేకుండా కనిపిస్తుంది. ధర కూడా తక్కువగానే ఉంటుంది. సాధారణంగా వజ్రంలో రంగులు తక్కువగా ఉంటే విలువ పెరుగుతుంది. వినడానికి కాస్త వింతగా ఉన్నా ఇది నిజం. ఇక వజ్రంలోపల ఉండే చిన్న చిన్న మలినాలు, మరకలు వజ్రం విలువను తగ్గిస్తాయి. వీటిని గుర్తించడం కూడా కొంచెం కష్టమే. నిపుణులు ప్రత్యేక పరికరాలతో వజ్రంలోని ఈ లోపాలను గుర్తించగలుగుతారు. ఇక వజ్రం బరువును క్యారెట్లలో కొలుస్తారు. అయితే, ఒకే క్యారెట్ వెయిట్ ఉన్న రెండు వజ్రాలు వాటిని సాన బెట్టిన తీరునుబట్టి భిన్నమైన సైజుల్లో కనిపిస్తాయి. ఇందులో ఆందోళన చెందాల్సిందేమీ లేదని నిపుణులు భరోసా ఇస్తున్నారు. క్యారెట్ అంటే చాలా మంది వజ్రం సైజు మాత్రమే అని అనుకుంటూ ఉంటారని, కాని వజ్రాన్ని ఎలా సానబెట్టారన్న దానిపై కూడా ఇది ఆధారపడి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఇక సహజసిద్ధంగా లభించే వజ్రాలకు, ల్యాబ్‌లో తయారు చేసే వజ్రాలకు వేటి ప్రత్యేకత వాటికి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. సహజ వజ్రాలు భూగర్భంలో అత్యధిక పీడనం, ఉష్ణోగ్రతల మధ్య ఏర్పడతాయి. ల్యాబ్‌లో సరిగ్గా ఇవే పరిస్థితులను సృష్టించి వజ్రాలను తయారు చేస్తారు. నేరుగా చూస్తే ఈ రెండింటి మధ్య ఎటువంటి తేడా కనిపించదు. సాధారణ వజ్రాలతో పోలిస్తే 60 నుంచి 90 శాతం తక్కువ ధరకే లభిస్తాయి. ప్రజల్లో పర్యావరణంపై పెరుగుతున్న అవగాహన, నైతికత అంశాలు కారణంగా అనేక మంది ప్రస్తుతం ల్యాబ్‌లో తయారు చేసిన వజ్రాల వైపు మొగ్గు చూపుతున్నారు. ఇక నాణ్యతాపరంగా ల్యాబ్‌లో తయారు చేసిన వజ్రాల మధ్య తేడాలు దాదాపుగా ఉండవు. వజ్రాల నాణ్యతను సాధారణ వినియోగదారులు అంత సులువుగా అంచనా వేయలేరు. కాబట్టి పేరుపొందిన, విశ్వసనీయ జువెలర్స్ నుంచే వీటిని కొనుగోలు చేయాలని నిపుణులు చెబుతున్నారు. జెమలాజికల్ ల్యాబ్స్.. వజ్రాల నాణ్యతను ధ్రువీకరించే సర్టిఫికేట్లను జారీ చేస్తాయి. నిపుణులు ప్రత్యేక పరికరాలతో డైమండ్ నాణ్యతను ముదింపు వేసి ఈ ధ్రువపత్రాలను జారీ చేస్తారు. ఇవి ఉన్న వజ్రాలు కొంటే డబ్బు నష్టపోవడం అనేదే ఉండదు.

# నా కూతురు డబ్బులు అడుగుతుందనుకుని కాస్త భయపడ్డా.. బిల్ గేట్స్ ఆసక్తికర వ్యాఖ్యలు



బిల్ గేట్స్.. అపరకుబేరుడు. ప్రస్తుతం మనం చూస్తున్న టెక్ ప్రపంచం సృష్టికర్తల్లో ఒకరు. వ్యాపారవేత్తగా ఉన్నత శిఖరాలకు చేరుకున్న బిల్ గేట్స్.. ఎన్నో అంకుర సంస్థలకు అండగా నిలుస్తున్నారు. కొత్త తరం వ్యాపారవేత్తలు ప్రోత్సహిస్తున్నారు. అయితే, బిల్‌గేట్స్ తన కన్నకూతురి స్టార్టప్ సంస్థకు నిధులు సమకూర్చలేదంటే మాత్రం ఆశ్చర్యం కలగకమానదు. అసలేం జరిగిందో చెబుతూ ఆయన తాజాగా పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. తన కూతురి స్టార్టప్ సంస్థలో పెట్టుబడి పెట్టాల్సిన అవసరం లేకపోవడంతో తాను ఎంతో రిలాక్సయ్యానని కూడా ఆయన కామెంట్ చేశారు. తన కూతురు ఫీబీ ఓ స్టార్టప్ సంస్థను ప్రారంభించిందని తెలిసి తాను ఒకింత తత్తరపాటుకు లోనైనట్టు బిల్ గేట్స్ తెలిపారు. ఆమె తన రూమ్‌మేట్‌తో కలిసి ఈ–కామర్స్ రంగంలో ఏఐ సంస్థను ప్రారంభించినట్టు వివరించారు. "నన్ను ఫీబీ తన సంస్థలో పెట్టుబడి కోసం డబ్బులు అడుగుతుందని అనుకుని కాస్తంత కంగారు పడ్డా. ఆమె అడిగి ఉంటే నేను పెట్టుబడి పెట్టి ఉండేవాడినే. కానీ ఆ తరువాత పరిస్థితులు మరోరకంగా మారి ఉండేవి. పెట్టుబడి పెట్టిన తరువాత ఫీబీ సంస్థపై గట్టి పర్యవేక్షణ చేసుండేవాడిని. ఆమెకు అంత స్వేచ్ఛనిచ్చి ఉండేవాడిని కాదు. ఆమె నా కూతురు కాబట్టి అతి సున్నితంగా వ్యవహరించి ఉండేవాడినేమో. ఆ తరువాత నేను చేస్తోంది కరెక్టేనా అని చింతించి ఉండేవాణ్ణి.. అదృష్టవశాత్తూ ఇదంతా జరగలేదు" అని గేట్స్ చెప్పుకొచ్చారు. స్టార్టప్ సంస్థ కోసం సొంతంగా నిధులు సమకూర్చుకోవాలని తన తల్లి మెలిండా గేట్సే ప్రోత్సహించిందని ఫీబీ తెలిపింది. పడుతూ లేస్తూ జీవిత పాఠాలు నేర్చుకునేందుకు తనకు ఇదో అవకాశమని తల్లి భావించిందని వివరించారు. ఫీబీ తన స్టార్టప్ సంస్థ ద్వారా ఫియా అనే ఏఐ ఆధారిత బ్రౌజర్ ఎక్స్‌టెన్షన్‌ను డిజైన్ చేశారు. దీంతో యూజర్లు దాదాపు 40 వేల రిటైలర్లలో ఉన్న ఫ్యాషన్ డీల్స్‌ను ఒక్క క్లిక్‌తో తెలుసుకోవచ్చు. నచ్చిన ప్రాడక్ట్ కనిపించినప్పుడు యూజర్లు ఫియా చూపించే షుడ్ ఐ బై దిస్ అనే బటన్‌పై క్లిక్ చేయాల్సి ఉంటుంది. దీంతో, ఆ ఉత్పత్తికి సంబంధించిన ధర ఎక్కువగా ఉందా తక్కువగా ఉందా? ప్రత్యామ్నాయాలు ఏమిటీ అనే అంశాలను యూజర్ల ముందుంచుతుంది. అఫిలియేట్ లింక్స్ ద్వారా ఫియా ఆదాయం సమకూర్చుకునేందుకు ఫీబీ ప్రయత్నిస్తున్నారు.







భారత స్టాక్ మార్కెట్లు ఇవాళ ఫుల్ జోష్ ప్రదర్శించాయి. ఈ ఉదయం మార్కెట్ గ్యాప్ అప్ అయి, వారంభాన్ని భారీ లాభాలతో స్టార్ట్ చేస్తే, రోజంతా దాదాపు అదే ఊపుని కొనసాగించాయి భారత మార్కెట్లు. దలాల్ స్ట్రీట్‌లో బుల్ ర్యాలీ తిరిగి కనిపించింది. బెంచ్‌మార్క్ సూచీలు గత రెండు సెషన్‌ల నష్టాలను భర్తీ చేశాయి. ఐటీ మినహా రిలయన్స్ ఇండస్ట్రీస్ సహా అన్ని రంగాల హెవీవెయిట్ స్టాక్‌లలో భారీగా కొనుగోళ్లు జరగడంతో నిఫ్టీ 24,300 పైకి తిరిగి చేరుకుంది. ఇవాళ భారత దేశీయ సూచీలు వారాన్ని(సోమవారం) సానుకూలంగా ప్రారంభించాయి. మంచి గ్యాప్ అప్ తో మార్కెట్లు మొదలయ్యాయి. అదే ఊపుని తర్వాత కూడా కొనసాగించాయి. ఒక దశలో నిఫ్టీ ఇంట్రాడేలో 24,350ని దాటింది. మార్కెట్లు ముగిసే సమయానికి, సెన్సెక్స్ 1,005.84 పాయింట్లు లేదా 1.27 శాతం పెరిగి 80,218.37 వద్ద ఉంది. నిఫ్టీ 289.15 పాయింట్లు లేదా 1.20 శాతం పెరిగి 24,328.50 వద్ద ఉంది. బిఎస్ఇ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 1.3 శాతం పెరగగా, స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 0.4 శాతం పెరిగింది. రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎస్‌బిఐ లైఫ్, భారత్ ఎలక్ట్రానిక్స్, సన్ ఫార్మా, జెఎస్‌డబ్ల్యు స్టీల్ నిఫ్టీలో అత్యధికంగా లాభపడ్డాయి. శ్రీరామ్ ఫైనాన్స్, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, ఎటర్నల్, అల్ట్రాటెక్ సిమెంట్, హెచ్‌యుఎల్ నష్టపోయాయి. భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల మధ్య(ఇండియా – పాక్ వార్) రక్షణ సంబంధిత షేర్లను మదుపర్లు గణనీయంగా కొనుగోలు చేశారు. దీంతో మార్కెట్లో ఫుల్ జోష్ కనిపించింది. హెచ్ఎఎల్, బిఇఎల్ వరుసగా 5 శాతం, 3 శాతం పెరిగాయి. మెటల్, రియాల్టీ, చమురు %d% గ్యాస్, ఫార్మా, పిఎస్‌యు బ్యాంక్ 1–3 శాతం పెరిగాయి. భారీ లాభాలతో దూసుకెళుతున్నాయి. ఓ వైపు టారిఫ్‌లకు సంబంధించిన అనిశ్చితి, మరోవైపు భారత్, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తత, క్యూ4 ఫలితాల పరిస్థితులు ఉన్నా కూడా మార్కెట్ పైపైకి వెళ్తుండటం విశేషం. ఈ క్రమంలో ఉదయం 10 గంటలకు, %దీూజు% సెన్సెక్స్ 786.85 పాయింట్లు పెరిగి 79,914.38 స్థాయిలో ఉండగా, నిఫ్టీ మాత్రం 192.25 పాయింట్లు ఎగబాకి 24,231.60 స్థాయిలో ఉంది. మరోవైపు బ్యాంక్ నిఫ్టీ 617 పాయింట్లు లాభపడగా, నిఫ్టీ మిడ్ క్యాప్ 100 సూచీ 422 పాయింట్లు పుంజుకుంది. దీంతో మదుపర్లు కొన్ని నిమిషాల వ్యవధిలోనే లక్షల కోట్ల రూపాయలను దక్కించుకున్నారు. ఈ క్రమంలో ప్రస్తుతం రిలయన్స్, భారత్ ఎలక్ట్రిక్, సన్ ఫార్మా, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్, జేఎస్‌డబ్ల్యు స్టీల్ వంటి కంపెనీల స్టాక్స్ టాప్ 5 లాభాల్లో ఉండగా, శ్రీరామ్ ఫైనాన్స్, టెక్, ఎటర్నల్, బజాజ్ ఫైనాన్స్, టెక్ మహీంద్రా సంస్థల స్టాక్స్ టాప్ 5 నష్టాల్లో ఉన్నాయి. ఈ రికార్డు పెరుగుదల అనేక ఆర్థిక సూచికలు, షేర్ బాజార్లలో ప్రగతిని సూచిస్తూ, ప్రముఖ రంగాలలో వృద్ధిని చూపిస్తోంది. నికర లాభాలు, పలు కీలక రంగాలలో పాజిటివ్ పనితీరుతో, మ్యూచువల్ ఫండ్స్, ఇన్వెస్టర్ల మధ్య నమ్మకం కూడా పెరిగింది.




# అతిగా వాకింగ్ చేస్తున్నారా? చిక్కుల్లో పడ్డట్టే..



పూర్తి ఆరోగ్యం కోసం వాకింగ్ ఒక్కటే సరిపోదని చెబుతున్నారు. అతిగా వాకింగ్ చేస్తే అనారోగ్యాల బారిన పడాల్సి వస్తుందని కూడా హెచ్చరిస్తున్నారు. మరి వాకింగ్ విషయంలో నిపుణులు చెబుతున్న సూచనలు ఏంటో ఈ కథనంలో తెలుసుకుందాం. వాకింగ్ ప్రయోజనాల గురించి అందరికీ తెలిసిందే. అయితే, పూర్తి ఆరోగ్య ప్రయోజనాలు కలిగేందుకు వాకింగ్ ఒక్కటే సరిపోదని నిపుణులు చెబుతున్నారు. ఈ విషయం తెలియిక అతిగా వాకింగ్ చేసే వారు చివరకు చిక్కుల్లో పడతారని కూడా హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా వయసు మళ్లిన వారు ఈ విషయంలో అప్రమత్తంగా ఉండాలట. 2023లో బ్రిటీష్ జర్నల్ ఆఫ్ స్పోర్ట్స్‌లో ప్రచురితమైన ఓ అధ్యయనం ప్రకారం రోజూ 11 నిమిషాలు బ్రిస్క్ వాకింగ్ చేసే వారికి గుండె జబ్బులు, స్ట్రోక్, క్యాన్సర్ల ముప్పు గణనీయంగా తగ్గుతుంది. అయితే, వాకింగ్‌తో పాదు కండరాల బలం, ఫ్లెక్సిబులిటీ పెంచేందుకు ఇతర రకాల కసరత్తులు కూడా చేయాల్సి ఉంటుంది.

వాకింగ్ ఎంత మంచిదైనా దానికి కొన్ని పరిమితులు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. యువత, కొత్తగా కసరత్తులు మొదలెట్టేవారికి వాకింగ్‌తో కచ్చితంగా మెరుగైన ఫలితాలు వస్తాయి. రక్తప్రసరణ పెరిగి శారీరక, మానసిక ఆరోగ్యాలు ఇనుమడిస్తాయి. వాకింగ్‌తో ఊపిరితిత్తుల ఆరోగ్యం కూడా పెరుగుతుంది. అయితే, వయసు పెరిగే కొద్దీ కండరాల పుష్టి తగ్గుతుంది. ఎముకలు కూడా బోలుగా మారతాయి. వీటిని అడ్డుకునేందుకు స్ట్రెంత్ ట్రెయినింగ్ ముఖ్యం. కానీ వాకింగ్‌తో ఈ రకమైన ప్రయోజనాలు అంతగా లభించవు. కాబట్టి, ఇతర రకాల కసరత్తులు కూడా తప్పనిసరిగా చేయాలి. చాలా మందికి ఈ విషయాలపై అవగాహన లేక ఎంతగా నడిస్తే అన్ని ప్రయోజనాలు కలుగుతాయని అనుకుంటూ ఉంటారు. కొందరు సరైన బూట్లు ధరించకుండానే వాకింగ్ చేస్తుంటారు. ఈ తీరు వృద్ధుల్లో మరిన్ని సమస్యలకు దారి తీస్తుందని నిపుణులు చెబుతున్నారు. మోకాళ్లు, తుంటెపై అనవసర ఒత్తిడి పెరుగుతుందని హెచ్చరిస్తున్నారు. వెన్నెముక దిగువ భాగంలో నొప్పి మొదలవుతుందని అంటున్నారు. కాబట్టి, ఇబ్బంది మొదలవుతున్నట్టు అనుమానం రాగానే వాకింగ్ నుంచి విరామాం తీసుకోవాలి. పూర్తిగా కోలుకున్నాకే మళ్లీ నడక ప్రారంభించాలి. అవసరమైతే వైద్యులను కూడా సంప్రదించాలి. మంచి షూస్ లేకుండా అస్సలు వాకింగ్ చేయకూడదు. 40 ఏళ్లు దాటిన వారు వాకింగ్‌తో పాటు స్క్వాట్స్, లంజెస్, ప్లాంక్స, బ్యాండ్స్‌తో చేసే ఎక్సర్‌సైజులు చేస్తే శరీరానికి తగినంత రెస్టిస్టెన్స్ ట్రెయినింగ్ లభించి కండరాలు, ఎముకలు బలోపేతం అవుతాయి.?.

## బ్రౌన్ రైస్ లేదా వైట్ రైస్.. ఆరోగ్యానికి ఏది మంచిదో తెలుసా..



బ్రౌన్ రైస్, వైట్ రైస్ రెండూ కూడా ఆరోగ్యానికి మంచివే. కానీ, ఈ రెండింటిలో ఆరోగ్యానికి ఏది ఎక్కువ మేలు చేస్తుంది? బ్రౌన్ రైస్ లేదా వైట్ రైస్ ఏ బియ్యంలో ఎక్కువ పోషకాలు ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందాం..

ఆహారంలో బియ్యం ఒక ముఖ్యమైన భాగం. బియ్యంలో పలు రకాలు ఉంటాయి అని అందరికి తెలిసిందే. అందులో వైట్ రైస్, బ్రౌన్ రౌస్ కూడా ఉంటాయి. ఈ రెండూ కూడా ఆరోగ్యానికి మంచివే. కానీ, ఈ రెండింటిలో ఆరోగ్యానికి ఏది ఎక్కువ మేలు చేస్తుంది? బ్రౌన్ రైస్ లేదా వైట్ రైస్ ఏ బియ్యంలో ఎక్కువ పోషకాలు ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందాం..

బ్రౌన్ రైస్ – వైట్ రైస్ మధ్య తేడా.. బ్రౌన్ రైస్ ఒక తృణధాన్యం. ఇది మూడు భాగాలుగా ఉంటుంది. బయటి పొర అయిన ఊకలో ఫైబర్, విటమిన్లు, ఖనిజాలు ఉంటాయి. మధ్య భాగంలో కార్బోహైడ్రేట్లు ఉంటాయి. విటమిన్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు, ఖనిజాలు లోపలి భాగంలో కనిపిస్తాయి. అయితే, తెల్ల బియ్యంలో స్టార్చ్ మాత్రమే మిగిలి ఉంటుంది. తెల్ల బియ్యం త్వరగా ఉడుకుతుంది కానీ బ్రౌన్ రైస్ కంటే తక్కువ పోషకాలను కలిగి ఉంటుంది.

పోషకాలు.. తెల్ల బియ్యం కంటే బ్రౌన్ రైస్‌లో ఎక్కువ ఫైబర్, విటమిన్లు ఉంటాయి. బ్రౌన్ రైస్‌లో ఉండే ఫైబర్ జీర్ణవ్యవస్థను బలోపేతం చేయడంలో సహాయపడుతుంది. బ్రౌన్ రైస్‌లో మెగ్నీషియం లభిస్తుంది, ఇది కండరాలను బలోపేతం చేయడానికి సహాయపడుతుంది. బ్రౌన్ రైస్ కంటే వైట్ రైస్‌లో తక్కువ పోషకాలు ఉంటాయి.

# పండ్లను కలిపి తింటున్నారా.. మీరు హెల్త్ డేంజర్ జోన్‌లో ఉన్నట్టే..



ఈ మధ్య మిక్స్‌డ్ ఫ్రూట్ ట్రెండ్ పెరిగిపోతోంది. ఒకే రకమైన పండు తినే కంటే వేర్వేరు పండ్లను ఒకేసారి కలిపి తింటే ఆరోగ్యానికి మంచిది కదా అనుకుంటున్నారు. కానీ, ఈ అభిప్రాయం తప్పు. నిజానికి రుచికరంగా, ఆరోగ్యకరంగా ఉండే పండ్లను వేరే రకాలతో కలిపి తీసుకుంటే జీర్ణక్రియ దెబ్బతిని అల్సర్లు, గ్యాస్ ఇతర అనేక సమస్యలు తలెత్తే ప్రమాదముంది. పండ్లలో ఉండే ఖనిజాలు, విటమిన్లు శరీరానికి సక్రమంగా అంది ఆరోగ్యంగా ఉండాలంటే ఏఏ పండ్లను వేటితో కలిపి తినకూడదో తెలుసుకోండి.

ఆరోగ్యంగా ఉండడానికి పండ్లు తినడం చాలా ముఖ్యం. ఇవి శరీరానికి అవసరమయ్యే అన్ని రకాల పోషకాలను అందించి ఆరోగ్యాన్ని సంరక్షిస్తాయి. కొన్ని పండ్లలో అధిక మొత్తంలో ఫైబర్ ఉంటుంది. ఇది ఆరోగ్యకరమైన జీవక్రియను నిర్వహించడానికి సహాయపడతాయి. కొన్నింటిలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇవి రోగనిరోధకశక్తిని పెంచుతాయి. కానీ, చాలామంది అవగాహన లేక మిక్స్‌డ్ ఫ్రూట్స్ పేరుతో రకరకాల పండ్లను ఒకేసారి తినేస్తున్నారు. దీని వల్ల ఎన్ని అనర్థాలు కలుగుతాయో తెలిస్తే ఆశ్చర్యపోతారు.

1) పుచ్చకాయ.. పుచ్చకాయను ఎప్పుడూ వేరే పండ్లతో కలిపి తినకూడదు. ఎందుకంటే ఈ పండ్లు ఇతర పండ్ల కంటే వేగంగా జీర్ణమవుతాయి. వీటిలో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. కాబట్టి ఇతర పండ్లతో కలిపినప్పుడు అవి సరిగా జీర్ణం కావు. కడుపులో అసౌకర్యం ఏర్పడి ఉబ్బరం, అజీర్ణ సమస్యలు రావచ్చు. పుచ్చకాయలాగే చెర్రీస్, మామిడి పండ్లను కూడా ఏ ఇతర పండ్లతో మిక్స్ చేసి తీసుకోకూడదు.

2) తీపి పండ్లతో సిట్రస్ పండ్లు.. ద్రాక్ష, స్ట్రాబెర్రీ, ఆపిల్, దానిమ్మ, పీచెస్ వంటి పండ్లలో సి విటమిన్ అధికంగా ఉంటుంది. అందుకే సిట్రస్ పండ్లు అంటారు. వీటి తర్వాత అరటిపండ్లు, ఎండుద్రాక్షల్లోనే అధికంగా సి విటమిన్ ఉంటుంది. అయితే తియ్యగా ఉండే పండ్లతో పుల్లటి పండ్లను ఎప్పుడూ తినకూడదు. ఇది అతి చెత్త పండ్ల కలయిక. దీనివల్ల జీర్ణ సమస్యలు, అసిడోసిస్, తలనొప్పి వస్తాయి.

3) బొప్పాయి, నిమ్మకాయ/.బొప్పాయి, నిమ్మకాయ కాంబినేషన్ అత్యంత చెత్త పండ్ల కలయికలలో ఒకటి. ఈ రెండు ఆహారాలను కలిపి తీసుకుంటే రక్తహీనత లేదా హిమోగ్లోబిన్ అసమతుల్యత ఏర్పడుతుంది. అందువల్ల, ఈ రెండు పండ్లను వీలైనంత వరకు కలిపి తినడం మానుకోండి

4) పండ్లు, కూరగాయలు.. పండ్లు, కూరగాయలు పూర్తిగా ఒకదానికొకటి భిన్నమైన ఆహారాలు. పండ్లలో అధిక మొత్తంలో చక్కెర ఉంటుంది. ఇది కూరగాయల జీర్ణ ప్రక్రియకు ఆటంకం కలిగిస్తుంది. అందువల్ల, నారింజ పండ్లను క్యారెట్లతో కలపకూడదు. అది కడుపు నొప్పికి కారణమవుతుంది.